# أشراط الساعة (بلغة التلغو)

## في ضوء الكتاب والسنة الصحيحة

# అదిగో! ప్రళయం దగ్గరకు వచ్చేస్తోంది.

కూర్పు:

జఫరుల్లాహ్ ఖాన్ నద్వీ

# أشراط الساعة

## في ضوء الكتاب والسنة الصحيحة

تأليف

ظفر الله خان ندوي

داعية /بجمعية إحياء التراث الإسلامي

فرع الجهراء – الكويت

جمعية إحياء التراث الإسلامي

مركز الهداية لتوعية الجاليات– فرع الجهراء - الكويت

# Book of Ashratu – al-Sa’a

Composition By :Zafarullah khan Nadvi

All Rights Reserved

Second Edition :2010

Price :

Copies :5000

Published by:

**Hidaya Guidance Center**
Poat Box No: 1513
Jahra 01017- Kuwait
**Tel:**24550481-24552655- 24553655
**Fax:**24558953- 24552611

Design&Typeset By :Zafarullah khan Nadvi

بسم الله الرحمن الرحيم

﴿ فَهَلْ يَنظُرُونَ إِلَّا ٱلسَّاعَةَ أَن تَأْتِيَهُم بَغْتَةً ۖ فَقَدْ جَآءَ أَشْرَاطُهَا ۚ فَأَنَّىٰ لَهُمْ إِذَا جَآءَتْهُمْ ذِكْرَىٰهُمْ ﴿١٨﴾ ﴾

محمد: ١٨

***‘‘ఏమిటి వీరు ప్రళయం కొరకే నిరీక్షిస్తున్నారా? అది అకస్మాత్తుగా వారి మీదకు విరుచుకుపడాలని. దాని సూచనలైతే ఇప్పటికే బహిర్గత మయ్యాయి, అది వచ్చిన తరువాత వారికి హితోపదేశం స్వీకరించే అవకాశం ఎక్కడుంటుందనీ’’***

(సూరతు ముహమ్మద్: 18).

بسم الله الرحمن الرحيم

# తొలి పలుకు

అల్లాహ్‌కు మాత్రమే సర్వ స్తోత్రములు చెందును. ఆయనే సర్వలోకాలకు ప్రభువు, ప్రతిఫల దినానికి చక్రవర్తి, ఆయన ఎంతో పరిశుద్ధుడు సంరక్షకుడు. అల్లాహ్ శాంతి మరియు కరుణా కటాక్షాలు ప్రవక్త ముహమ్మద్ﷺపై, ఆయన కుటుంబీకులపై మరియు ఆయన అనుచరులపై, పుణ్యాత్ములైన సత్య మూర్తులపై కురియుగాక!.

ప్రళయ సూచనల గురించి ప్రవక్త ముహమ్మద్ﷺ ఉల్లేఖించిన అనేక హదీసులు తవాతుర్ (నిరంతరాయంగా నిరూపితమైన) విధంగా ముహద్దిసీన్‌ల ద్వారా గ్రంథస్తం చేయబడి ఉన్నాయి. వాటిలో ప్రామాణికమైన హదీసులను సేకరించి ''యూసుఫ్ బిన్ అబ్దుల్లాహ్ అల్ వాబిల్'' గారు ''అష్‌రాతుస్ సాఆ'' పేరున ఒక పుస్తకం రూపొందించారు. ఆ పుస్తకాన్ని నేను చదివిన తరువాత అల్లాహ్‌పై మరియు ప్రవక్త ముహమ్మద్ﷺపై ఉన్న విశ్వాసం మరింత పెరిగింది. ఎందుకంటే ప్రవక్త ముహమ్మద్ﷺగారు ఒక అక్షరము కూడా చదవటం వ్రాయటం రానివారు, మక్కా మదీనాల చుట్టుప్రక్కల తప్ప, ఇతర దేశాలకు ప్రయాణం చేయని ఒక పల్లెవాసి ప్రళయం వరకు జరిగే సూచనలను గురించి ఇంత స్పష్టంగా, అద్భుతంగా, వివరించారంటే ఎంతగానో ఆలోచించవలసిన విషయం. అంతే కాదు, ఆయన చెప్పిన అనేక విషయాలు చెప్పినట్టుగానే జరిగాయి. ఉదాహరణకు జరిగిన అనేక విషయాల నుండి రెండు విషయాలను ఇక్కడ వివరిస్తాము. ఏ ఒక్కరూ ఈ వాస్తవాన్ని తిరస్కరించలేరు.

ప్రవక్త ముహమ్మద్ﷺ బైతుల్ ముఖద్దస్‌పై ముస్లింలకు భవిష్యత్‌లో విజయం ప్రాప్తమౌతుందని అన్నారు. హజ్రత్ ఉమర్رضي الله عنه పరిపాలనలో బైతుల్ ముఖద్దస్‌ను విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు. (బుఖారీ)

ప్రవక్త ముహమ్మద్ﷺతో అబూబకర్؄, ఉమర్؄ మరియు ఉస్మాన్؄ ఉహద్ కొండపైకి ఎక్కినారు. అప్పుడు ఆ కొండ కదిలింది. ముహమ్మద్ﷺ: తమ కాలితో దాన్ని నొక్కి ఇలా అన్నారు: ''శాంతించు! నీపై నిలబడింది ఒక ప్రవక్త, ఒక సత్య స్వరూపి (అబూబకర్؄) మరియు ఇద్దరు (ఉమర్؄, ఉస్మాన్؄) షహీద్‌లు (అమరులు)'' అని అన్నారు. (బుఖారీ)

హజ్రత్ ఉమర్؄ను ఒక అవిశ్వాసి కత్తితో పొడిచి చంపాడు. మరియు హజ్రత్ ఉస్మాన్؄ను ఖుర్ఆన్ చదువుతుండగా ఉగ్రవాదులు చుట్టుముట్టి చంపారు. అలా వారిద్దరూ ముహమ్మద్ﷺ భవిష్యవాణి ప్రకారం షహీద్ చేయబడ్డారు. (అమరగతి పొందారు).

ఆయన చెప్పినట్టుగానే ప్రస్తుతం అనేక విషయాలు జరుగు తున్నాయి. ఇంకా భవిష్యత్తులో జరగవలసిన సంఘటనలు నిశ్చయంగా జరిగి తీరుతాయని నేను పూర్తిగా విశ్వసిస్తున్నాను. అలాగే ఈ పుస్తకాన్ని మీరు సత్యాన్వేషణతో చదివినట్లయితే మీ విశ్వాసం నిశ్చయంగా బలపడుతుంది. ఆ పుస్తకాన్ని మూల ఆధారంగా తీసుకొని మరికొన్ని విషయాలను ఇతర హదీసు పుస్తకాల నుండి సేకరించి తెలుగుభాషలో అనువాదం చేయటం జరిగింది. అలాగే హదీసుల అర్థాన్ని బట్టి క్లుప్తమయిన వివరణలు కూడా ఇవ్వబడ్డాయి.తెలుగు అభిమానులు మరియు అరబీభాష రాని ముస్లిములు దీని ద్వారా ముహమ్మద్ﷺ గారు అందించిన ప్రళయ సూచనలను తెలుసుకొని అల్లాహ్‌పై వారికున్న విశ్వాసం మరింత బలపడుతుందని మా నమ్మకం. అలాగే ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రళయం గురించి అందజేసిన విషయాలను తెలుసుకొని వాటిని విశ్వసించడం ధర్మపరంగా మన బాధ్యత కూడా.

**ఎందుకంటే? ఎంతో మంది ముస్లిములు ఇస్లాం ధర్మం తెలియక ప్రాపంచిక తళుకు బెళుకులకు ప్రభావితులై వాస్తవాలను అవాస్తవాలుగా, సత్యాలను**

**అసత్యాలుగా, ఇస్లామీయ పవిత్రమైన గుణాలను అపవిత్రమైన గుణాలుగా ఆలోచించే స్థాయికి దిగజారిపోయారు. ప్రళయం నిశ్చయంగా నెరవేరు తుందనే విశ్వాసం రానురాను ప్రజల్లో తగ్గుతున్నది. అలాగే ముహమ్మద్ﷺ తెలిపిన ప్రళయ సూచనల గురించి కొందరు పలు అనుమానాలకు గురి అవుతున్నారు.**

ప్రళయం గురించి, ప్రళయ సూచనల గురించి, ముహమ్మద్ﷺ ద్వారా మనకు అందిన అన్ని విషయాలను, ఎలాంటి అనుమానం లేకుండా విశ్వసించాలన్నదే ''అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్'' పండితుల ఏకగ్రీవమైన తీర్మానం.

కొందరు ముస్లిములు మరియు ధర్మపండితులు తమ తెలివితేటలను నిజమైన హదీసులకంటే గొప్పగా భావించి ప్రవక్త ముహమ్మద్ﷺ తెలిపిన కొన్ని ప్రళయ సూచనలను మరియు జరిగిన కొన్ని సంఘటనలను తిరస్కరించారు. అది ''అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్''కు చెందిన విశ్వాసానికి విరుద్ధమైనది.

﴿ وَمَآ ءَاتَىٰكُمُ ٱلرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَىٰكُمْ عَنْهُ فَٱنتَهُوا۟ ۚ وَٱتَّقُوا۟ ٱللَّهَ ۖ إِنَّ ٱللَّهَ شَدِيدُ ٱلْعِقَابِ ﴿٧﴾ ﴾ الحشر: ٧

అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథంలో ఇలా సెలవిచ్చాడు: ''దైవ ప్రవక్త మీకు ఇచ్చిన దాన్ని తీసుకోండి, మరియు ఆయన మిమ్మల్ని దేన్నుండి నిరోధిస్తాడో దాని జోలికి పోకండి. అల్లాహ్‌కు భయపడండి, అల్లాహ్ కఠినంగా శిక్షించేవాడు''

(అల్ హష్ర్:7)

﴿ وَمَا كَانَ لِمُؤْمِنٍ وَلَا مُؤْمِنَةٍ إِذَا قَضَى ٱللَّهُ وَرَسُولُهُۥٓ أَمْرًا أَن يَكُونَ لَهُمُ ٱلْخِيَرَةُ مِنْ أَمْرِهِمْ ۗ وَمَن يَعْصِ ٱللَّهَ وَرَسُولَهُۥ فَقَدْ ضَلَّ ضَلَٰلًا مُّبِينًا ﴿٣٦﴾ ﴾ الأحزاب: ٣٦

మరోక చోట అల్లాహ్ ఇలా తెలిపాడు: ''అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త, ఏ వ్యవహారంలోనైనా ఒక తీర్పు ఇచ్చిన తరువాత దాని గురించి విశ్వాసులుగా ఉన్న ఏ స్త్రీ పురుషునికి ఆ తీర్పులో స్వయంగా వేరే నిర్ణయాలు తీసుకునే అధికారం

లేదు. ఎవరైనా అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు అవిధేయతను పాటిస్తే వారు స్పష్టమైన మార్గ భ్రష్టత్వంలో పడిపోతారు'' (అల్ అహ్‌జాబ్:36).

జమ్ఇయతూ ఎహ్‌యా ఉత్తురాస్ అల్ ఇస్లామీ-మర్కజుల్ హిదాయ లితౌయితిల్ జాలియాత్ (ఇస్లాం పరిచయ సమితి) కువైట్. ఈ సంస్థ ఖుర్ఆన్ మరియు సహీహ్ హదీసుల వెలుగులో, అనేక భాషలలో ఇస్లాం పరిచయాన్ని చేపట్టింది. మన తెలుగుభాషలో కూడా ఈ సంస్థ ద్వారా అనేక పుస్తాకాలు మరియు కరపత్రాలు ప్రచురించబడ్డాయి. వారి సేవలను అల్లాహ్ స్వీకరించుగాక.

అనేక మంది సోదరులు అనువాద దోషాలను సరిదిద్ది నాకు సహాయం చేసారు. అల్లాహ్ వారందరికీ మంచి ప్రతి ఫలాన్ని ప్రసాదించుగాక. మనందరినీ అల్లాహ్ ఇహపరాల కీడు నుండి రక్షించి, తన కరుణ కటాక్షాలతో క్షమించి, స్వర్గాన్ని ప్రసాదించుగాక, ఆమీన్.

జఫరుల్లాహ్ ఖాన్ నద్వీ

15/10/2008

# విషయ సూచిక

1. ముఖ్య గమనిక 12
2. ప్రళయం అనేక పేర్లు. 14
3. అస్సాఆ. 15
4. ప్రళయం సమీపమున సంభవించే చిన్న చిన్న సూచనలు. 17
5. ప్రళయం సమీపించినప్పుడు ప్రజలు ఇస్లాం ధర్మం నుండి వైదొలుగుతారు. 17
6. ముస్లిం సమాజంలో బహుదైవారాధన అధికమైపోతుంది. 19
7. ప్రవక్తలమని చెప్పుకునేవారు వస్తారు. 20
8. ప్రజలు బిద్అతీల ద్వారా ధర్మజ్ఞానం గ్రహిస్తారు. 22
9. ప్రవక్త ముహమ్మద్ﷺ సున్నతులకు (విధేయతకు) దూరమైపోతారు. 23
10. హలాల్, హరామ్ అనే భేదాలను లెక్కచెయ్యరు. 25
11. అబద్ధాలను, నిరాధారమైన విషయాలను ప్రచురిస్తారు. 26
12. పెద్దపెద్ద భవనాలు కట్టబడును. 27
13. గత మతస్థుల జీవన విధానాలకు అనుగుణంగా వ్యవహరిస్తారు. 27
14. స్త్రీలు శరీరం కనపడే దుస్తులు ధరిస్తారు, వారి చేష్టలు మారిపోతాయి. 29
15. అశ్లీలము, వ్యభిచారం సర్వత్రా వ్యాపిస్తుంది. 30
16. సంగీతం అధికమైపోతుంది. 33
17. రక్త సంబంధీకులతో తెగతెంపులు చేసుకుంటారు. 34
18. దుష్టులు ఉత్తములుగా చలామణి అవుతారు. 35
19. కల్లోలాలను భరించలేక చావును కోరుకుంటారు. 36
20. ఇస్లామీయ ధర్మ అనుసరణ అతికష్టమైపోతుంది. 36

# విషయ సూచిక

21. వర్షం అధికమైపోతుంది కాని పంటలు పండవు. 39
22. భూకంపాలు ఎక్కువైపోతాయి. 39
23. జంతువులు, వస్తువులు మాట్లాడుతాయి. 39
24. మక్కా మదీనాల పరిస్థితి. 40
25. చల్లటి గాలుల ఆధారంగా విశ్వాసులకు మరణం
ప్రసాదించబడుతుంది. 42
26. ప్రళయం సమీపమున సంభవించే పెద్ద సూచనలు. 44
27. మహ్‌దీ عليه السلام. 45
28. మసీహుద్ దజ్జాల్. 46
29. దజ్జాల్ బయల్పడే ప్రదేశం. 46
30. దజ్జాల్ మక్కా మదీనాలో ప్రవేశించలేడు. 47
31. దజ్జాల్ రూపు రేఖలు. 47
32. దజ్జాల్ మంత్రజాలం. 49
33. దజ్జాల్ కీడు నుండి అల్లాహ్ శరణు కోరడం. 53
34. ఈసా عليه السلام చేతిలో దజ్జాల్ చావు. 53
35. మర్యమ్ عليه السلام కుమారుడగు ప్రవక్త ఈసా లైహిస్సలామ్. 54
36. ఈసా عليه السلام రూపము. 56
37. ఈసా عليه السلام మరణించలేదు, ఆకాశముపైకి లేపుకోబడ్డారు. 56
38. ఈసా عليه السلام తిరిగి భూలోకానికి వస్తారు. 57
39. ఈసా عليه السلام ఖుర్ఆన్ హదీస్‌లకు అనుగుణంగా పరిపాలన చేస్తారు.59

# విషయ సూచిక


40. ఈసా عليه السلام కాలంలో సర్వత్రా శాంతి సుఖాలు మరియు అనుగ్రహాలతో నిండిపోతాయి. 62

41. ఈసా عليه السلام యూదులతో మరియు క్రైస్తవులతో యుద్ధం చేస్తారు. 64

42. ప్రవక్త ఈసా عليه السلام మరణము. 64

43. యాజూజ్ మాజూజ్. 65

44. యాజూజ్ మాజూజ్‌ల రూపము. 67

45. యాజూజ్ మాజూజ్‌ల బీభత్సం. 67

46. నరకంలో యాజూజ్ మాజూజ్ 69

47. మూడుసార్లు అణగద్రొక్కబడతారు. 71

48. దుఖాన్ (పొగ). 71

49. పడమటి నుండి సూర్యుడు ఉదయిస్తాడు. 72

50. పడమటి దిక్కు నుండి సూర్యుడు ఉదయించిన తరువాత క్షమాపణలు స్వీకరించబడవు. 74

51. దాబ్బ (జంతువు). 75

52. అగ్ని. 77

53. అశుద్ధుల ఆధిక్యత గొప్పేమీ కాదు. 81

# ముఖ్య గమనిక

1) **''అగోచర జ్ఞానం''** పట్ల విశ్వాసం: ''ఇస్లాం యొక్క మౌలిక సిద్ధాంతానికి మరియు మూల విశ్వాసానికి చెందిన ఒక భాగము'' ప్రళయ సూచనలను విశ్వసిం చడం అనేది కూడా ఆ భాగానికి చెందిన ఒక విశ్వాసమే అవుతుంది.
2) ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రళయం గురించి సూచించిన అనేక విషయాలు చెప్పింది చెప్పినట్లుగానే జరిగాయి. వాటిలో ఇప్పుడు కొన్ని మాత్రమే ఉన్నాయి, ముఖ్యంగా పెద్ద సూచనలు.
3) ప్రళయం సమీపమున సంభవించే పెద్ద సూచనలలో ఏ ఒక్కటీ ఇంత వరకు బయల్పడలేదు. వాటిలో ఏ ఒక్కటి బయల్పడినా పూసల దండ తెగిపోతే పూసలు ఎంత తొందరగా జారిపడి పోతాయో, అలాగే వెంట వెంటనే మిగతా సూచనలు కూడా బహిర్గతమౌతాయి.
4) ప్రళయ సూచనలంటే పాపాలకు సంబంధించిన చెడు సంఘటనలు మాత్రమే జరుగుతాయని కాదు. మంచి చెడు అన్ని విధాల సంఘటనలు ప్రళయ సూచనలోకి వస్తాయి.
5) ప్రళయం ఖచ్చితంగా నెరవేరుతుంది. కాని అది నెరవేరే ప్రత్యేకమైన రోజు అల్లాహ్‌కు మాత్రమే తెలుసు.
6) ప్రళయ సూచనల జ్ఞానము ప్రవక్త ముహమ్మద్ﷺకి అనుగ్రహింప బడిన గొప్ప మహిమలు (మూజిజాత్). మరియు అల్లాహ్ దైవ ప్రవక్తలకు ప్రసాదించే మహిమలన్నీ ఒక చిహ్నం. కనుక ఆయన చెప్పినట్టుగానే జరుగుతున్న ఎన్నో విషయాలను మనం చూస్తున్నాం.

7) ఒక మనిషి జీవితంలో అనేక పాపాలకి పాల్పడిన తరువాత పశ్చాత్తాపంచెంది పుణ్యాత్ముడుగా మారాలను కుంటే, అతను అల్లాహ్  కారుణ్యం పట్ల నిరాశ చెందవలసిన అవసరం లేదు. ఎందుకంటే సంకల్పశుద్ధితో పశ్చాత్తాపంపడి తన జీవితాన్ని పునీతం చేయమని అల్లాహ్‌ను కోరుకున్నట్లయితే, అల్లాహ్ వైపు నుండి అతనికై క్షమాబిక్ష తలుపులు ప్రళయం వరకు తెరిచే ఉంటాయి.

8) సమాజం పూర్తిగా చెడులో మునిగి ఉన్నప్పుడు ప్రళయం సంభవిస్తుంది. అప్పుడు ఒక్కడు కూడా అల్లాహ్ అని చెప్పేవాడు ఉండడు.

9) ప్రళయ చివరి సూచన, **హజ్రు మౌత్** నుండి ఒక అగ్ని బయల్పడు తుంది. అది ప్రజలందరినీ షామ్ (సిరియా దేశం)లో సమీకరింప జేస్తుంది, ప్రపంచంలో ఇదే ఆఖరి సమీకరణ, తరువాత ప్రళయం సంభవిస్తుంది.

<u>NOTE</u>: మహనీయుల పేర్ల తరువాత అరబీ భాషలో క్లుప్తమైన వివిధ వాక్యాలు  ఇచ్చాము.అవి –

ﷺ '' సల్లల్లాహు అలైహి వ సల్లం '' అని చదవాలి.

عليه السلام '' అలైహిస్ సలామ్ ''  అని చదవాలి.

رضي الله عنه '' రజియల్లాహు అన్‌హు ''  అని చదవాలి.

رحمة الله عليه ''రహ్మతుల్లాహి  అలైహి'' అని చదవాలి.

బిస్మిల్లాహ్ హిర్రహ్ హమా నిర్రహీమ్

# ప్రళయం అనేక పేర్లు.

ఖుర్ఆన్ గ్రంథంలో మొత్తం డెబ్బై చోట్ల ప్రళయ గడియ ప్రస్తావన వచ్చింది. ప్రళయం రోజు గురించి ఖుర్ఆన్ గ్రంథంలో అనేక పేర్లతో పేర్కొనబడినది. ప్రళయం పేర్లను కనీసం 22 వరకు ఖుర్ఆన్ గ్రంథం ద్వారానే మీరు తెలుసుకోవచ్చు.

1-అస్సాఆ (గడియ) 2-యౌముల్ ఖియామహ్ (ప్రళయ దినం)
3-యౌముల్ ఆఖిర్(అంతిమదినం)4-యౌముల్ బఅస్(లేపబడే దినం)
5-యౌముద్ దీన్ (ప్రతిఫలం పొందే రోజు) 6-అల్ ఖారిఅ (కలకలం రేపే రోజు) 7-యౌముల్ ఫస్ల్ (తీర్పు దినం) 8-యౌముల్ ఖురూజ్ (బయటకు తీయబడే రోజు) 9-అస్ సాఖ్ఖా (భయంకరమైన ధ్వని)
10-అత్తామ్మతుల్ కుబ్రా (పెద్ద అల్లకల్లోలం చెలరేగే రోజు)
11-యౌముల్ హస్రా (పశ్చత్తాపం చెందేరోజు) 12-అల్ గాషియ (ముంచుకు వచ్చే ముప్పు) 13-యౌముల్ ఖులూద్ (శాశ్వతమైన రోజు) 14-యౌముల్ హిసాబ్ (లెక్క తీసుకొనే రోజు) 15-అల్ వాఖియా (సంభవించే రోజు) 16-యౌముల్ వయీద్(వాగ్దానం చేయబడిన రోజు) 17-యౌముల్ ఆజిఫా (మిక్కిలి వేగంగా వచ్చేరోజు) 18-యౌముల్ జమ్అ (సమీకరణ జరిగే రోజు) 19-అల్ హాఖ్ఖా (అనివార్యమైన సంఘటన)
20-యౌముత్ తలాఖ్ (కలుసుకొనే రోజు)
21-యౌముత్ తనాద్ (ఒకరినొకరు పిలుచుకొనే రోజు)
22-యౌముత్ తగాబున్ (జయాపజయాల రోజు).

1) **అస్సాఅ:** అంటే సమయం, ప్రళయం, నిద్రించినవారిని మేలుకోవాలని హెచ్చరించడం.

2) ప్రళయం సమీపమున సంభవించే చిన్న సూచనలు.

3) ప్రళయం సమీపమున సంభవించే పెద్ద సూచనలు.

# 1 -అస్సాఅ.

﴿ فَهَلْ يَنظُرُونَ إِلَّا ٱلسَّاعَةَ أَن تَأْتِيَهُم بَغْتَةً فَقَدْ جَآءَ أَشْرَاطُهَا فَأَنَّىٰ لَهُمْ إِذَا جَآءَتْهُمْ ذِكْرَىٰهُمْ ﴿١٨﴾ ﴾ محمد:18

ఖుర్ఆన్‌లో ప్రళయం గురించి అల్లాహ్ ఇలా విజ్ఞప్తి: ''ఏమిటి వీరు ప్రళయం కొరకే నిరీక్షిస్తున్నారా? అది అకస్మాత్తుగా వారి మీదకు విరుచుకుపడాలని. దాని సూచనలైతే ఇప్పటికే బహిర్గతమయ్యాయి, అది వచ్చిన తరువాత వారికి హితోపదేశం స్వీకరించే అవకాశం ఎక్కడుంటుందనీ'' (సూరతు ముహమ్మద్: 18).

﴿ يَسْـَٔلُونَكَ عَنِ ٱلسَّاعَةِ أَيَّانَ مُرْسَىٰهَا قُلْ إِنَّمَا عِلْمُهَا عِندَ رَبِّى لَا يُجَلِّيهَا لِوَقْتِهَآ إِلَّا هُوَ ثَقُلَتْ فِى ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ لَا تَأْتِيكُمْ إِلَّا بَغْتَةً يَسْـَٔلُونَكَ كَأَنَّكَ حَفِىٌّ عَنْهَا قُلْ إِنَّمَا عِلْمُهَا عِندَ ٱللَّهِ وَلَٰكِنَّ أَكْثَرَ ٱلنَّاسِ لَا يَعْلَمُونَ ﴿١٨٧﴾ ﴾ الأعراف: ١٨٧

''వారు నిన్ను ప్రళయం ఎప్పుడు సంభవిస్తుంది? అని ప్రశ్నిస్తు న్నారు. వారికిలా చెప్పు: 'దాని గురించి నాప్రభువుకు మాత్రమే తెలుసు. దానిని, దాని నిర్ణీత సమయానికి ఆయనే ప్రత్యక్షపరుస్తాడు, అది యావత్తు భూమ్యాకాశాల్లో గడ్డుగా ఉంటుంది. అది మీపై అకస్మాత్తుగా విరుచుకు పడుతుంది' ఎల్లప్పుడు నీవు దాని అన్వేషణలోనే వున్నట్లుగా వారు భావించి అడుగుతున్నారు. దాని గురించి అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. ఈ యదార్థం చాలా మందికి తెలియదు'' (సూరతుల్ ఆరాఫ్:187) .

ఆ ప్రళయ గడియ దగ్గరకు చేరిందనే సూచనలను ఖుర్ఆన్ మరియు హదీసు గ్రంథాలలో ఇలా తెలుపడం జరిగింది:

﴿ ٱقْتَرَبَتِ ٱلسَّاعَةُ وَٱنشَقَّ ٱلْقَمَرُ ۝١ ﴾ ''ప్రళయ గడియ సమీపించింది, చంద్రుడు చీలిపోయాడు'' (సూరతుల్ ఖమర్: 1).

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِي اللَّه عَنْه أَنَّهُ حَدَّثَهُمْ أَنَّ أَهْلَ مَكَّةَ سَأَلُوا رَسُولَ اللَّهِ صَلَّى اللَّـه عَلَيْـهِ وَسَلَّمَ أَنْ يُرِيَهُمْ آيَةً فَأَرَاهُمُ انْشِقَاقَ الْقَمَرِ (رواه البخاري، والترمذي، أحمد).

హ్రజత్ అనస్ బిన్ మాలిక్ؓ కథనం; మక్కా వాసులు మహిమ చూపమని కోరినప్పుడు, ప్రవక్త ముహమ్మద్ﷺ చంద్రుణ్ణి రెండు ముక్కలుగా చేసి వారికి చూపించారు.[1] (బుఖారీ, తిర్మిజీ, అహ్మద్)

---

[1] ప్రవక్త ముహమ్మద్ﷺ సైగవల్ల ఈ విశేషం జరిగిందనీ, మక్కా అవిశ్వాసులు మహిమలు చూపమని కోరినప్పుడు, ఈ మహిమ చూపబడిందనీ, **కొందరు ధర్మబోధకులు చెప్పే విషయంలో యథార్థం లేదనీ** మహా ప్రవక్త ముహమ్మద్ﷺ సూక్తుల ద్వారా తెలుస్తోందనీ మౌలానా అబుల్ ఆలా మౌదూది **(رحمة الله عليه)** గారు అభిప్రాయపడ్డారు. (దివ్య ఖుర్ఆన్,పేజి:713, ముఖ్తసర్ తఫ్హీముల్ ఖుర్ఆన్ ఉర్దు, పేజి:557, 559, హాషియా:1).

- ప్రవక్త ముహమ్మద్ﷺ సైగవల్ల ఈ మహిమ జరిగిందనీ 'అహ్లుస్ సున్నత్ వల్ జమాఅత్' మరియు ముఫస్సిరీన్‌లు ఏకగ్రీవంగా అంగీకరించారనీ ఖాజీ ఇయాజ్ **(رحمة الله عليه)** అభిప్రాయపడ్డారు.
- హాఫిజ్ ఇబ్నె కసీర్ **(رحمة الله عليه)** ఈ మహిమ గురించి వచ్చిన హదీసులన్నీ నిరంతరాయంగా నిరూపితమైనవనీ ధృవీకరించారు.
- 'మొతజిలా' (మార్గం తప్పిన ఒక) వర్గానికి చెందినవారు ఎలాంటి ఆధారం లేకుండా ఈ మహిమను తిరస్కరించారనీ ఇబ్నె ఖుతైబా **(رحمة الله عليه)** తెలియజేసారు. (తైసీరుర్ రహ్మాన్ లిబయానిల్ ఖుర్ఆన్ ఉర్దూ. పేజి: 1499)

ప్రవక్త ముహమ్మద్ﷺ తమ చూపుడు వ్రేలును మధ్య వ్రేలుతో కలిపి చూపిస్తూ ''నన్ను, ప్రళయదినాన్ని ఈ విధంగా ప్రక్కప్రక్కన కలిపి పంపడం జరిగింది'' అని అన్నారు. (బుఖారీ, ముస్లిం)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయం సమీపించినపుడు కాలము త్వరితముగా గడిచిపోవును. ఒక ఏడాది ఒక నెలగా, ఒక నెల ఒక వారముగా, ఒక వారము ఒక దినముగా, ఒక దినము ఒక గంటగా గడిచిపోతుంది. మరియు ఒక గంట కాలము అగ్గిపుల్లను గీసి నిప్పు అంటించు వరకే ఉంటుంది'' (సహీహుల్‌జామే, 7422, తిర్మిజీ, అహ్మద్).

## 2. ప్రళయం సమీపమున సంభవించే చిన్న చిన్న సూచనలు.

ప్రవక్త ముహమ్మద్ﷺ భవిష్యత్ విషయాలను గురించి, అనేక సమయాల యందు జరిగే సంఘటనలను గురించి పలు విధాలుగా తెలియజేసారు.

## ప్రళయం సమీపించినప్పుడు ప్రజలు ఇస్లాం ధర్మం నుండి వైదొలుగుతారు.

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయం సమీపించినపుడు కల్లోలాలు రాత్రి చీకటి తునకలుగా వచ్చిపడుతాయి. అప్పుడు మనిషి తెల్లవారురఝామున విశ్వాసునిగా లేస్తాడు, రాత్రికి అతను అవిశ్వాసుడై పోతాడు. మరియు రాత్రికి విశ్వాసిగా ఉంటాడు, తెల్లవారిన తరువాత అవిశ్వాసుడై పోతాడు. అప్పుడు ప్రజలు కొద్దిపాటి ప్రాపంచిక సామగ్రికి బదులు తమ ధర్మాన్ని అమ్మేస్తారు'' (తిర్మిజీ, సహీహుల్‌జామే, 2814)

أَنَّ أَبَا هُرَيْرَةَ قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَتَقَارَبُ الزَّمَانُ وَيُقْبَضُ الْعِلْمُ وَتَظْهَرُ الْفِتَنُ وَيُلْقَى الشُّحُّ وَيَكْثُرُ الْهَرْجُ (رواه مسلم)

హజ్రత్ అబూ హురైరా ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయం సమీపించినపుడు కాలము త్వరితముగా గడిచిపోవును,(ధర్మ)జ్ఞానము తీసుకోబడును,[2] కల్లోలాలు చెలరేగుతాయి, మనుషులలో పిసినారితనం ఎక్కువైపోతుంది. హర్జ్ (రక్త పాతాలు) అధికమైపోతాయి.'' (ముస్లిం)

హజ్రత్ అమ్ర్ బిన్ ఆస్ ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''నిశ్చయంగా అల్లాహ్ మనుషుల హృదయాల నుండి జ్ఞానాన్ని తీయడు, కాని జ్ఞానులు (విద్వాంసులు) అంతరించిన కారణంగా జ్ఞానాన్ని తీసుకుంటాడు. ఈ విధంగా ఒక్క జ్ఞానవంతుడు కూడా మిగలడు. అప్పుడు ప్రజలు మూర్ఖుల్ని నాయకులుగా చేసుకుంటారు. వారితో ధార్మిక తీర్పులు కోరుతారు. వారు తమకు ధర్మజ్ఞానం లేకపోయినా ఫత్వాలు(తీర్పులు) ఇస్తారు. అలా వారు మార్గభ్రష్టత్వానికి గురి అవుతారు, ఇతరులను కూడా మార్గభ్రష్టత్వానికి గురిచేస్తారు.''[3] (బుఖారీ, ముస్లిం)

---

[2] ఇక్కడ జ్ఞానం అంటే ఖుర్ఆన్ మరియు హదీసుల జ్ఞానం. ఈ జ్ఞానమే సత్యమైనది. ఇదే ప్రవక్తల పరంపర ద్వారా ధార్మిక పండితులకు అందిన మహాజ్ఞానం. రానురాను ఖుర్ఆన్, హదీస్‌లను బోధించే (ధర్మ పండితులు) ఉలమాలు తక్కువైపోతారు. దాని వల్ల ధర్మజ్ఞానం అంతరించిపోతున్న విషయాన్ని ఇక్కడ తెలుపడం జరిగినది.

[3] అప్పుడు మార్గభ్రష్టులు, అజ్ఞానులు ధర్మాన్ని తమదైన శైలిలో ఖుర్ఆన్,హదీసులను లెక్క చెయ్యకుండా ధార్మిక ఫత్వాలను తమ వర్గీయులకు అనుగుణంగా ఇస్తారు. లేక

# ముస్లిం సమాజంలో బహుదైవారాధన అధికమైపోతుంది

عَنْ ثَوْبَانَ قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ: .... إِذَا وُضِعَ السَّيْفُ فِي أُمَّتِي لَمْ يُرْفَعْ عَنْهَا إِلَى يَوْمِ الْقِيَامَةِ وَلَا تَقُومُ السَّاعَةُ حَتَّى تَلْحَقَ قَبَائِلُ مِنْ أُمَّتِي بِالْمُشْرِكِينَ وَحَتَّى تَعْبُدَ قَبَائِلُ مِنْ أُمَّتِي الْأَوْثَانَ.(رواه أبو داود، ترمذي، صحيح الجامع الصغير-7295).

హజ్రత్ సౌబాన్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: .... ''నా జాతి ప్రజలు ఒకసారి ఖడ్గాన్ని (ఒకరికొకరు చంపుకోవుటకై) ఎత్తినారంటే ప్రళయం సంభవించే వరకూ దాన్ని దించరు, అలాగే నా **ఉమ్మత్**కు చెందిన కొన్ని తెగలు బహుదైవారాధకులతో కలిసిపోనంత వరకూ ప్రళయం నెరవేరదు. మరియు నా ఉమ్మత్‌కు చెందిన కొన్ని తెగలైతే విగ్రహాల పూజలు చేస్తాయి.'' (తిర్మిజీ, అబూదావూద్, సహీహ్ అల్‌జామీసగీర్: 7295)

హజ్రత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''దౌస్ తెగ స్త్రీలు **''జుల్ఖస్త''** విగ్రహం (అనే చెట్టు) చుట్టూ ప్రదక్షిణ చేయనంతవరకూ ప్రళయం సంభవించదు.''[4] (జుల్ఖస్త అనేది దౌస్ తెగ ప్రజలు అజ్ఞాన కాలంలో పూజించే విగ్రహం) (బుఖారీ,ముస్లిం).

---

అజ్ఞానం వల్ల తప్పుడు సలహాలు ఇస్తారు. అలాంటివారు సమాజంలో పెద్దలుగా చలామణి అవుతుంటారు.

[4] ఒక్కొక్క కాలంలో ఒక్కొక్క విధంగా, మరియు అనేక దేశాలలో అనేక విధాలుగా ముస్లిములు బహుదైవారాధనలో పడ్డారు. అనేక మంది ముస్లిములు అనేక అపోహలకు గురికాబడి నిజమైన ఇస్లాం ధర్మాన్ని తెలుసుకోలేక పోయారు. మోసగాళ్ల వలలో చిక్కుకొని అవిశ్వాసాన్ని, అధర్మాన్ని ధర్మంగా భావించారు. చిత్తశుద్ధితో, భయభక్తితో ధర్మాన్నే తమ జీవిత లక్ష్యంగా చేసుకొని జీవించిన పుణ్యాత్ములను అల్లాహ్‌కు సమానంగా నిలబెట్టారు. కొంత మంది ముస్లిములు అల్లాహ్ వ్యక్తిత్వంతో

# ప్రవక్తలమని చెప్పుకునే వారు వస్తారు

عَنْ ثَوْبَانَ قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ لَا تَقُومُ السَّاعَةُ حَتَّى تَلْحَقَ قَبَائِلُ مِنْ أُمَّتِي بِالْمُشْرِكِينَ وَحَتَّى يَعْبُدُوا الْأَوْثَانَ وَإِنَّهُ سَيَكُونُ فِي أُمَّتِي ثَلَاثُونَ كَذَّابُونَ كُلُّهُمْ يَزْعُمُ أَنَّهُ نَبِيٌّ وَأَنَا خَاتَمُ النَّبِيِّينَ لَا نَبِيَّ بَعْدِي. (رواه مسلم، أبوداود، ابن ماجة).

హజ్రత్ సౌబాన్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నా ప్రజలు బహుదైవారాధకులతో కలిసిపోయి విగ్రహాలను

---

సమానంగా పోల్చకపోయినా ఆయన గుణగణాలను పుణ్యాత్ములకు సమానంగా పోల్చుతున్నారు. సర్వసృష్టికర్త అయిన అల్లాహ్ కోసం చేయవలసిన ఆరాధనలు ఆ పుణ్య పురుషులకై చేస్తున్నారు. అంటే దుఆ చేయుటకై అల్లాహ్‌నే మొరపెట్టుకోవాలి, కాని కొంత మంది ప్రజలు **''యా గౌసుల్ ఆజమ్ మదద్, యాఅలీ మదద్, యా ఖాజ గరీబున్ నవాజ్''** లాంటి పదాలతో మొరపెట్టుకుంటూ అనేక సమాధుల వద్ద ఆరాధనలు చేస్తున్నారు. వారి సమాధుల చుట్టు ప్రదక్షిణాలు చేస్తున్నారు. వారిపేరు మీద జంతువులను **జిబహ్** (ఖుర్బాని) చేస్తున్నారు. సమాధుల వద్ద సజ్దాలు చేస్తున్నారు. సంతానం ఒసగమని, కష్టాలను తొలగించమనీ ఆ మృతులను మొర పెట్టుకుంటున్నారు. మనలో అనేక ముస్లిం సోదరులు అలాంటి కార్యాలు చేస్తూ ఇస్లాం నిజస్వరూపాన్నుండి దూరంమైపోతే, మరోక వైపు వంశ పరంగా, తమ పేర్ల పరంగా ముస్లిములనీ పేర్కొనబడుతున్న అనేక మంది ప్రజలు ఉన్నారు. మరి వారి జీవితాలను, ఆచారాలను చూస్తే ఎంత మాత్రం ముస్లిములు కారనీ స్పష్టమవుతుంది. ఎందుకంటే? వారిలో కొందరు విగ్రహాలను పూజిస్తున్నారు, కొందరు నాస్తికులుగా మారిపోయారు. మరి కొందరు ఇస్లామీయ సంస్కృతిని కించపరిస్తూ వంచకులుగా మారిపోయారు, అలాంటి వారే ఈ రోజుల్లో మత పెద్దలుగా చలామణి అవుతూ ఇస్లామీయ సలహాదారులుగా అనేక మసీదుల ద్వారా, వివిధ వార్తల ద్వారా, ప్రింట్ మీడియాల ద్వారా, ఎలక్ట్రానిక్ మీడియాల ద్వారా, తమ మనోవాంఛల ప్రకారం, తమదైన శైలిలో ఇస్లాం ధర్మాన్ని భ్రష్టు పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు.

పూజించనంతవరకు ప్రళయం నెరవేరదు. అలాగే ముప్పై మంది వ్యక్తులు అసత్యపు దావా చేస్తారు. వారందరూ దైవ ప్రవక్తలమనీ చెప్పుకుంటారు. కాని నేనే (ముహమ్మద్ﷺ) చిట్ట చివరి దైవ ప్రవక్తను, నా తరువాత ఏ ప్రవక్తా రాడు.'' (ముస్లిం)

ఇలా ఎంతో మంది దైవ ప్రవక్తలనీ చెప్పుకున్నవారు వచ్చారు. ఇక మీదట కూడా వస్తూనే ఉంటారు. గతంలో దైవ ప్రవక్తలమనీ చెప్పుకున్నవారిలో,

1) **ముసైలిమ బిన్ కజ్జాబ్–** ఇతను హజ్రత్ అబూబకర్ؓ కాలంలో యమామ అనే యుద్ధంలో చంపబడ్డాడు.

2) **అస్వదల్ అనసి–** అతను ప్రవక్త ముహమ్మద్ﷺ కాలంలోనే చంపబడ్డాడు.

3) **సజాహ్** అనే స్త్రీ ప్రవక్తననీ చెప్పుకొనే ముసైలిమ బిన్ కజ్జాబ్‌తో వివాహం చేసుకుంది. ముసైలిమ బిన్ కజ్జాబ్‌ను చంపిన తరువాత మరలా ఇస్లాం ధర్మాన్ని స్వీకరించింది.

4) **తులైహా బిన్ ఖువైలిద్ అల్‌అసది–** అతను కొన్ని రోజుల తరువాత తన తప్పు తెలుసుకొని పశ్చాతాపంచెంది ఇస్లాం స్వీకరించాడు.

5) **ముక్తార్ బిన్ అబీ ఉబైద్ అస్ సఖఫి–** ప్రవక్తనని చెప్పుకొని చనిపోయాడు.

6) **హారిస్–** అనే వ్యక్తి ప్రవక్త అని చెప్పుకొనేవాడు, అతను అబ్దుల్ మలిక్ బిన్ మర్వాన్ రాజ్య పరిపాలనలో చంప బడ్డాడు. అలాగే కొందరు బనిల్ అబ్బాస్ రాజ్య పరిపాలనలో ప్రవక్తలమనీ చెప్పుకున్నవారు ఉండేవారు. (అష్‌రాతుస్ సాఅ, 114-116)

7) **మిర్జా గులామ్ అహ్మద్ అల్ ఖాదియానీ–** ఇతను భారతీయుడు. మునాజరే ఇస్లాం హజ్రత్ అల్లామా సనావుల్లాహ్ అమృతసరీ (رحمة الله عليه)తో 15/4/1908 వ సంవత్సరంలో ముబాహల చేసి తానే విధించుకున్న షరతుల లో చిక్కుకొని ఒక నెల గడవక ముందే అంటే: 25/5/1908 వ తేదిన వాంతులు, విరోచనాల వాతన పడి చనిపోయాడు.

అలా దైవ ప్రవక్తలమని చెప్పుకునేవారు ప్రళయం వరకు రానున్నారు, వారిలో చిట్టచివరిగా వచ్చేవాడు ''ఒంటికన్ను గలవాడై ఉంటాడు'' (అహ్మద్)

# ప్రజలు బిద్అతీల ద్వారా అధర్మ జ్ఞానాన్ని ధర్మంగా గ్రహిస్తారు

عَنْ أبي الجمحي رضي الله عنه أن رَسُولُ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ قَالَ: إِنَّ مِنْ أَشْرَاطِ السَّاعَةِ ثَلاَثًا: إِحْدَاهُنَّ: أَنْ يُّلْتَمِسَ الْعِلْمُ **عِنْدَ الْاَصَاغِرِ**...

(صحيح الجامع الصغير-2203).- **عند الاصاغر يعني: أهل البدع،** حاشية كتاب الزهد (ص 31)تحقيق وتعليق حبيب الرحمن الأعظمي. (أشراط الساعة ص184)

హజ్రత్ అబూ ఉమయ్యత అల్ జుమహియ్యు(رضي الله عنه) కథనం; ప్రవక్త ముహమ్మద్(ﷺ) ఇలా ప్రవచించారు: ''ప్రళయం సంభవించే మూడు షరతులలో ఒకటి, ప్రజలు బిద్అతీల నుండి (అధర్మ) జ్ఞానాన్ని గ్రహిస్తారు''[5] (సహీహ్ అల్ జామే సగీర్: 2203).

---

[5] ముఖ్యంగా ఆసియా దేశాలలో అనేక సమాధుల వద్ద, ఖాన్ఖాల (సాధువులుగా, యోగులుగా అల్లాహ్ పేరు జపించుటకై ఆశ్రమాలను నియమించుకున్న భవనాలు) వద్ద, కరామత్ల (మంత్రాలు) పేరున, అబద్ధపు కట్టుకథలు సృష్టించారు. తరువాత తమవంటి వ్యక్తుల ద్వారానే మీరు ధర్మ జ్ఞానాన్ని విని గ్రహించాలి. మీరు ఖుర్ఆన్,

# ప్రవక్త ముహమ్మద్ ﷺ సున్నతులకు (విధేయతకు) దూరమైపోతారు

سَمِعْتُ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ وَهُوَ يَقُوْلُ: إِنَّ مِنْ أَشْرَاطِ السَّاعَةِ أَنْ يَمُرَّ الرَّجُلُ بِالْمَسْجِدِ، لاَ يُصَلِّي فِيْهِ رَكْعَتَيْنِ (صحيح ابن خزيمة، سلسلة الأحاديث الصحيحة-649).

హ్రజత్ అబూ హురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయం సంభవించే సూచనలో ఒకటి: ఒక వ్యక్తి మసీదులోనికి వచ్చి పోతాడు, కాని (తహ్‌యతుల్ మస్‌జిద్ సున్నతే ముఅక్కదా) రెండు రకాతుల నమాజు చదవడు.''[6] (సహీహ్ ఇబ్ను ఖుజైమ, సిల్‌సిలతుస్ సహీహ: 649)

---

హదీసులు చదవలేరు. ఒక వేళ మీరు వాటిని చదివినా అవి అర్థం కానేకాదనీ సత్యమైన ఖుర్‌ఆన్, హదీసుల జ్ఞానాన్ని గ్రహించనివ్వకుండా నిరోధిస్తున్నారు.
తరువాత వారికి తోచినట్లుగా బిద్‌అత్ కార్యాలను ప్రచురించి, పుణ్యాత్ముల యొక్క జీవితాల కట్టుకథలు వినిపించి, దాన్నే అసలైన ఇస్లాం ధర్మమని ప్రచారం చేస్తున్నారు. అలా అమాయక ప్రజలను లొంగతీసుకొని, తమ మురీద్‌లుగా చేసుకొని, వారిని బిద్‌అతీలుగా, మూఢ విశ్వాసులుగా, బహుదైవారాధకులుగా చేస్తున్నారు.

6 సామాన్య ప్రజలు ప్రవక్త ముహమ్మద్ ﷺ సున్నతులను (అనుసరణను) తెలిసో తెలియక ఆచరించడం లేదంటే అది వారి అమాయకత్వం అనుకోవచ్చు. కాని కొంతమంది ఇస్లామీయ మేధావులు, పూర్తి సమాజాన్ని ముస్లిం సమాజంగా మార్చి చూడాలని కృషి చేస్తున్నారు. మరో వైపు అలాంటివారే ప్రవక్త ముహమ్మద్ ﷺ విధేయతకు దూరమవ్వటమే కాకుండా, వారు అనుసరించవలసిన సున్నతులను ఆచరించకుండా కించపరుస్తూ వాటిని చిన్నచిన్న విషయాలుగా భావిస్తున్నారు. వాటిలో కొన్ని ఉదాహరణంగా మీ ముందు ఉంచుతున్నాను. ప్రవక్త ముహమ్మద్ ﷺ చీలమండలం క్రిందకు దుస్తులను తొడగటాన్ని నిషేధించారు. గడ్డాన్ని గౌరగించడాన్ని

నిషేధించారు. తల యొక్క తెల్లటి వెంట్రుకలను నల్లగా మార్చటాన్ని నిషేధించారు. నిషేదించబడిన హలాలా పెళ్ళి వ్యవస్థను ధర్మమేననీ కొనసాగిస్తున్నారు. తలాఖే బిద్అత్ అనుమతి లేదు, అయినా దానిని సమాజంలో ధర్మసమ్మతముగానే భావిస్తున్నారు. ముఖ్యంగా నాలుగు ఇమాముల పేర్లు చెప్పుకొని ప్రవక్త ముహమ్మద్ﷺ విధేయతకంటే ఇమాముల విధేయతను పాటించడమే అతి ముఖ్యమైనదని వాదిస్తున్నారు. ఇదంతా తప్పేనని తెలిసి కూడా ఆ మేధావులు తప్పులను తప్పుగా ఎత్తిచూపటమూ లేదు, తప్పుగా భావించడమూ లేదు.

★ ఫిబ్రవరి 2002లో మేము హజ్ విధిని పాటించుటకై మక్కాకు చేరుకున్నాము. అక్కడ రాయచోటి (కడప)కి చెందిన ఇరువై మందికి పైగా హాజీలు ఒక హోటల్లో బసచేసారు, వారిలో కొంత మంది మా బంధువులు కూడా ఉన్నారు. ఒక రోజు అదే హోటల్లో ఒక గదిలో హజ్ నియమాల పట్ల ప్రసంగం జరగబోతుందని అందరూ కూర్చున్నారు. నేను కూడా వారితోనే కూర్చున్నాను. తరువాత వారి పట్టణానికి చెందిన ఓ ఉపాధ్యాయుడు (యూపి రాష్ట్రానికి చెందిన ఒక మౌల్వి) ఆయన్ని ముఫ్తీ అని కూడా అంటారు. ఆయన అక్కడ ప్రసంగించుటకై వచ్చారు. ప్రసంగ సమయంలో ఒక వ్యక్తి; ''మగ్‌రిబ్ అజాన్ తరువాత ఫజ్ర్ నమాజుకు ముందు హరమ్ షరీఫ్‌లో రెండు రకాతులు సున్నతు ప్రజలందరూ చేస్తుంటారు. అలా మనం కూడా చేయవచ్చునా?'' అని ప్రశ్నించాడు. అప్పుడు ఆ గురువుగారు: ''మనం 'ఇమామ్ అబూ హనీఫా' (رحمة الله عليه) వర్గీయులము, మనం చదవడము సమంజసము కాదు'' అని బదులిచ్చారు. తరువాత నేను ఆ సున్నతు నమాజు చేయవచ్చుననీ ఆధారపూర్వకమైన హదీసులు బుఖారీ, ముస్లిం షరీఫ్‌లలో ఉన్నవి కదా? అని ప్రశ్నించాను. తరువాత ఆయన ఏమో నాకు తెలీదంటూ తమ ప్రసంగాన్ని పూర్తి చేసారు.

ఆ హదీసు ఇలా ఉంది హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ముగప్ఫల్ ముజనీ‌رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''మగ్రిబ్ ముందు నమాజు చేయండి, మగ్రిబ్ ముందు నమాజు చేయండి'' మూడవసారి ''చేయాలనుకున్నవారు చేయండి'' అని

# హలాల్, హరామ్ అనే భేదాలను లెక్కచెయ్యరు

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِي اللَّه عَنْه عَنِ النَّبِيِّ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ قَالَ يَأْتِي عَلَى النَّاسِ زَمَانٌ لَا يُبَـالِي الْمَرْءُ مَا أَخَذَ مِنْهُ أَمِنَ الْحَلَالِ أَمْ مِنَ الْحَرَامِ (رواه البخاري).

హజ్రత్ అబూ హురైరా ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: "ప్రజలపై ఒక కాలము వస్తుంది. అప్పుడు వారు సంపాదించే ధనం హలాలైందా లేక హరామైందా అనే విషయాన్ని లెక్క చెయ్యరు" [7] (బుఖారీ).

ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: "నా ఉమ్మత్‌కు చెందిన కొంత మంది ప్రజలు మద్యంను ఇతర పేర్లతో పేర్కొని దాన్ని సేవిస్తారు"

(నసాయి, అహ్మద్, సహీహుల్‌జామే, 5453)

హజ్రత్ అబూ హురైరా ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: "ప్రళయం సమీపమందుండగా వడ్డీ సర్వత్రా వ్యాపించును"

(తబ్రాని, సిల్‌సిలతుస్ సహీహ: 3415).

---

అన్నారు. ప్రజలు దీన్ని సున్నతే ముఅక్కదగా చేసుకుంటారేమోనన్న సంశయంతో ఆయన (మూడవసారి) ఆ విధంగా అన్నారు. (బుఖారీ)

ఇలా ఎన్నో సున్నతుగా ఉన్న విషయాలను వారి ఇమాముల విధేయతకు లోబడి ఉండాలనే పట్టుదలకై ప్రవక్త ముహమ్మద్ ﷺ విధేయతను తిరస్కరించే అనేక సంఘటనలు ఉన్నాయి.

[7] వడ్డీలు తీసుకోవడము పుచ్చుకోవడము లేక చీటీలు కట్టడము, అధర్మంగా వ్యాపారం చెయ్యడము లేక నిషేధించబడిన విషయాల వ్యాపారం చెయ్యడము, లైఫ్ ఇన్‌సూరెన్స్ కట్టడము లేక వాటి దళారీలుగా ఉద్యోగాలు చెయ్యడము, లంచాలు ఇచ్చుకోవడము లేక పుచ్చుకోవడము వంటి విషయాలను ధర్మమా అధర్మమా అని లెక్కచెయ్యని సమాజంగా ముస్లిం ప్రజలు మారుతున్నారు.

عَنْ عَبْدِ اللَّهِ بْنِ عَمْرٍو قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ لَا تَقُومُ السَّاعَةُ حَتَّى يَأْخُذَ اللَّهُ شَرِيطَتَهُ مِنْ أَهْلِ الْأَرْضِ فَيَبْقَى فِيهَا عَجَاجَةٌ لَا يَعْرِفُونَ مَعْرُوفًا وَلَا يُنْكِرُونَ مُنْكَرًا .

(رواه أحمد مرفوعا وموقوفا ورجالهما رجال الصحيح، تحقيق شعيب الأرنؤوط).

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అమర్ؓ కథనం; ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఈ భూమి నుండి అల్లాహ్ పుణ్యాత్ములను తీసుకోనంత (చనిపోయే) వరకు ప్రళయం నెరవేరదు. తరువాత దుర్మార్గులు మిగిలిపోతారు. వారికి మంచి కార్యాల గురించి తెలియదు, చెడు కార్యాల నుండి వారించరు'' (అహ్మద్,ఈ హదీస్ మౌఖూఫన్ సహీహ్).

## అబద్ధాలను, నిరాధారమైన విషయాలను ప్రచురిస్తారు

عَنْ أَبِي هُرَيْرَةَ عَنْ رَسُولِ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ أَنَّهُ قَالَ سَيَكُونُ فِي آخِرِ أُمَّتِي أُنَاسٌ يُحَدِّثُونَكُمْ مَا لَمْ تَسْمَعُوا أَنْتُمْ وَلَا آبَاؤُكُمْ فَإِيَّاكُمْ وَإِيَّاهُمْ (رواه مسلم).

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:''ప్రళయం సమీపముండగా నా ఉమ్మత్‌కు చెందిన కొంత మంది మీరు వినని, మీ తాత ముత్తాతలు వినని విషయాలను ప్రచారం చేస్తారు. కనుక మీరు వారి పట్ల (వారి మాటల నుండి, వారి బోధనల నుండి) జాగ్రత్తగా ఉండండి''[8] (ముస్లిం).

---

[8] అంటే ఇస్లాం ధర్మంలో లేని విషయాలను ధర్మంలో ఉన్నట్లుగా ప్రచారం చేస్తారు. ముఖ్యంగా ముహర్రం నెలలో హజ్రత్ హసన్, హుసైన్ؓ షహీద్ అయిన సంఘటనను గూర్చి, రబీవుల్ అవ్వల్ నెలలో ప్రవక్త ముహమ్మద్ﷺ పేరున మీలాదున్ నబీ (జన్మదిన వేడుకలు)గూర్చి, రజబ్‌కే కుండే పేరుతో రజబ్ నెలలో ఇమామ్ జాఫర్ؓ పట్ల కట్టు కథలు మరియు అనేక పుణ్యాత్ముల ఉరుసుల పేరున (జన్మదిన వేడుకలు)చేసే కార్యాలు మరియు వారి గురించి చెప్పుకునే కట్టుకథలు, అలా ఎనెన్నో

## పెద్ద పెద్ద భవనాలు కట్టబడును

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రజలు పెద్దపెద్ద భవంతులు కట్టడంలో పోటీ పడనంత వరకు ప్రళయం నెరవేరదు.'' (బుఖారీ)

قَالَ أَنْ تَلِدَ الْأَمَةُ رَبَّتَهَا وَأَنْ تَرَى الْحُفَاةَ الْعُرَاةَ الْعَالَةَ رِعَاءَ الشَّاءِ يَتَطَاوَلُونَ فِي الْبُنْيَانِ .
(رواه مسلم)

సహీహ్ ముస్లిం ఉల్లేఖనం ప్రకారము, ''దాసి తన యజమానిని కంటుంది. కాళ్ళకు చెప్పులు లేనివారు, బట్టలు లేని అనాగరికులు, పశువుల కాపర్లు భవంతుల నిర్మాణంలో ఒండొకరిని మించి పోవటాన్ని గాంచితివో ప్రళయం సమీపముందనీ గుర్తించు'' అని తెలియజేసారు. (ముస్లిం)

## గత మతస్థుల జీవన విధానాలకు అనుగుణంగా వ్యవహరిస్తారు

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అబ్బాస్ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''మీరు పూర్వీకుల జీవన విధానాలను అనుగుణంగా జేనెడుకు జేనెడు, మూరకు మూర, బారెడుకు బారెడు (సరిసమానంగా)

---

కథలు ప్రింట్ మీడియాలో, ఎలక్ట్రానిక్ మీడియాలో వాటి ప్రచారం అధికమైపోయింది. అలాంటి ప్రచారాలకు అహ్మది పేరున **(Mtv)** ఒక ఛానలు, క్యూ టివి **(Qtv)** పేరున మరోక ఛానలు, అలాగే ఈ టీవి ఉర్దూలో కూడా ప్రత్యేకమైన సందర్భాలలో వాటిని ప్రచారం చేస్తుంటారు. మరియు అనేక ఛానల్లలో ఎన్నో విధాలుగా తప్పుడు విషయాలను, తప్పుడు ఆచారాలను, అధర్మాన్ని ఇస్లాం ధర్మంగా ప్రచారం చేస్తున్నారు. కనుక మనం అలాంటి ఆచారాల నుండి చాలా దూరంగా ఉంటూ, నిజమైన ఇస్లాం ధర్మాన్ని ఖుర్ఆన్ మరియు ప్రామాణికమైన హదీసుల వెలుగులో తెలుసుకొని, వాటిని ఆచరించుటకై కృషి చేయాలి.

అనుసరిస్తారు. చివరికి వారు ఉడుం కన్నంలోకి దూరితే మీరు కూడా అలాగే అందులోకి దూరుతారు. మరియు వారిలో ఎవరైనా తన తల్లితో రోడ్డుపై వ్యభిచరించిఉంటే మీరు కూడా అలాగే చేస్తారు''

(సిల్సిలతుస్ సహీహ్: 1348).

హ్రజత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''గతించిన జాతులు చేసిన కార్యాలను నా (ఉమ్మత్) జాతి ప్రజలు జేనెడుకు జేనెడు, మూరకు మూర (ప్రతి విషయంలో సరిసమానంగా) అనుసరించే వరకూ ప్రళయం సంభవించదు'' అని అన్నారు. మేమీ మాట విని ''దైవ ప్రవక్తా! ఏమిటి మేము రోమ్ మరియు ఫారసీక (ఈరాన్ ప్రజలను) అనుసరిస్తామా?!'' అని అడిగాము. దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ ''వారు గాసే మరెవర్ని అనుకుంటున్నారు?'' అన్నారు.[9] (బుఖారీ).

---

[9] ముస్లింలు ప్రవక్త ముహమ్మద్ﷺ విధానాలకు మాత్రమే విధేయత చూపాలి. కాని ప్రళయం సమీపించినప్పుడు అనేక మంది ముస్లిం ప్రజలు, యూదుల, క్రైస్తావుల మరియు బహుదైవారాధకుల విధానాలను అనుసరిస్తారు. వారి అడుగుజాడల్లో నడుస్తారు. వారి గుణాలను తమ జీవన శైలిగా చేసుకుంటారు. నేడు ప్రపంచంలో అనేక మంది ముస్లింలను, వారి నడవడికను చూస్తే ముస్లిములెవరో, ముస్లిమేతరులెవరో అర్థంకాని పరిస్థితి ఉంది.

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రకటించారు: ''ఎవడైతే ఏ జాతి వేషధారణను (విధానాన్ని) అవలంభిస్తాడో, అతను వారిలో ఒకడుగా పరిగణించబడతాడు''

(అబూదావూద్, సహీహుల్‌జామే : 2831).

# స్త్రీలు శరీరం కనపడే దుస్తులు ధరిస్తారు వారి చేష్టలు మారిపోతాయి

عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ صِنْفَانِ مِنْ أَهْلِ النَّارِ لَمْ أَرَهُمَا قَوْمٌ مَعَهُمْ سِيَاطٌ كَأَذْنَابِ الْبَقَرِ يَضْرِبُونَ بِهَا النَّاسَ وَنِسَاءٌ كَاسِيَاتٌ عَارِيَاتٌ مُمِيلَاتٌ مَائِلَاتٌ رُءُوسُهُنَّ كَأَسْنِمَةِ الْبُخْتِ الْمَائِلَةِ لَا يَدْخُلْنَ الْجَنَّةَ وَلَا يَجِدْنَ رِيحَهَا وَإِنَّ رِيحَهَا لَيُوجَدُ مِنْ مَسِيرَةِ كَذَا وَكَذَا(رواه مسلم).

హజ్రత్ అబూ హురైరా؄ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నరకానికి పోయే రెండు విధాల వ్యక్తులను నేను ఇంతవరకు చూడలేదు. ''కొంతమంది వద్ద ఆవుతోకల వంటి కొరడాలు ఉంటాయి' వాటితో ప్రజలను(పోలీసులు) కొడతారు. మరియు కొందరు స్త్రీలు, దుస్తులు ధరించినా కూడా నగ్నంగా ఉంటారు. (పల్చటి, బిగువైన పొట్టి దుస్తులు ధరించడము వలన శరీర భాగాలన్ని కనపడుతుంటాయి).

---

ప్రవక్త ముహమ్మద్ﷺ అనేక చోట్ల యూదుల, క్రైస్తావుల విధానాలను వ్యతిరేకించాలని ఆజ్ఞాపించారు.: ''మీ వేషధారణ బహుదైవారాధకులకు భిన్నంగా ఉండాలి. గడ్డం పెంచండి, మీసాలు కత్తిరించండి.'' (బుఖారీ)

''యూదులు, క్రైస్తవులు జుట్టుకు రంగు వేసుకోరు. మీరు వారికి భిన్నంగా మీ జుట్టుకు రంగు వేసుకోండి''. (బుఖారీ).

(ప్రజలు నల్ల రంగు మినహ ఏ రంగునైనా వేసుకోవచ్చు, కాని సైనికులు మాత్రం నల్ల రంగు వేసుకోవడం ఉత్తమం).

''యూదులకు భిన్నంగా (చెప్పులు, బూట్లు ధరించి (నమాజు) ప్రార్థన) చేయండి. ఎందుకంటే వారు పాదరక్షలు (చెప్పులు, బూట్లు) లేక మేజోళ్ళు ధరించి ప్రార్థన చేయరు.'' (సహీహ్ అబూదావూద్: 607)

తమ చేష్టలతో వారి వైపుకు మరల్చుకునే విధంగా ఉంటారు. వారి తలలు ఒంటె మెడగోపురంలా ఎత్తుగా ఉంటాయి. అలాంటి స్త్రీలు స్వర్గంలోనికి ప్రవేశించరు. దాని సువాసన కూడా పొందరు. నిశ్చయంగా దాని సువాసనను అల్లంత దూరాన ఉండగానే పొందగలరు'' (ముస్లిం).

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయం సమీపించినప్పుడు చాలా పలచగా ఉన్న (చిన్న) దుస్తులు వస్తాయి. వాటిని స్త్రీలు ధరించినా నగ్నంగానే ఉంటారు''

(మజ్మఅజ్ జవాయిద్:7/632, 12449).

## అశ్లీలం, వ్యభిచారం సర్వత్రా వ్యాపిస్తుంది

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అమర్ؓ కథనం; ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయం సంభవించే షరతులలో ఒకటి అశ్లీలం సర్వత్రా వ్యాపిస్తుంది. అశ్లీలమును ప్రచారం చేస్తారు''[10] (అహ్మద్, హాకిమ్, సిల్సిలతు అహాదీస్ సహీహ: 2288).

---

[10] మాన మర్యాదలను వదలేసి నడుచుకుంటున్న కొందరు సిగ్గు, లజ్జా, వ్రీడ అనే పదాల అర్థాలను మార్చాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ పదాలకు అర్థం ఒకరికి ఓ విధంగాను మరొకరికి మరో విధంగాను ఉంటాదని చెబుతున్నారు. అంటే రోడ్డుపై నగ్నంగా నడిస్తే లేక బాడీలు చడ్డీలు ధరించి తిరిగితే చూసేవారికి అది అశ్లీలం, కాని ధరించేవారికి అది అశ్లీలము కాదని క్రొత్త కథలు విన్పిస్తున్నారు.

సిగ్గూ లజ్జలకు కొత్త భాష్యాలు దిద్ది నగ్న శరీరాలతో అందాల పోటీలు నిర్వహిస్తున్నారు. స్త్రీల మానాలను అమ్ముకొని సొమ్ము చేసుకునే భడవాలు, దళారీలు, ప్రొడ్యూసర్లుగా చలామణి అవుతున్నారు. కొంత మంది ప్రజలు మానసిక బలహీనతకు, ఆర్థిక బలహీనతకు గురై తొందరగా ధనం కూడ బెట్టాలనే ఉద్దేశంతో, స్త్రీలు, పురుషులు

హ్రజత్ అబూ హురైరా కథనం. ప్రవక్త ముహమ్మద్ ఇలా ప్రవచించారు: ''ప్రళయం సమీపించినప్పుడు వ్యభిచారం అధికమై పోతుంది'' (బుఖారీ, ముస్లిం).

---

ఆ పోటీలలో పాల్గొని, సిగ్గూ మానాలు విడిచి అందమైన స్త్రీలుగా, పురుషులుగా పేరు పొందినందుకు సంబరపడిపోతున్నారు. అప్సరస కన్యలే కాకుండా అప్సరస తల్లులనీ కూడా తమ సంతానం ముందే నగ్న పోటీలు నిర్వహిస్తున్నారు.

పూర్వ కాలపు మనుషులు అజ్ఞానంలో ఉండగా దుస్తులను కనుగొనలేక శరీరానికి ఆకులు కట్టుకొని తమ మానాలను కాపాడుకునే వారని మనం చదివేవారము. అలాగే అడివి మనుషులంటే ఈ రోజుకు వారి గురించి లేక వారి చిత్రాలు చిత్రీకరించనట్లయితే ఆకులతో లేక జంతువుల చర్మాలతో తమ మానాలను కాపాడుకున్నట్లుగా, శరీరాన్ని కప్పుకునేట్టుగా చిత్రీకరిస్తారు.

ఇప్పుడు మాడలింగ్ పేరున లేక క్రొత్త సంస్కృతి పేరున అడవి మనషులకంటే హీనంగా, జంతువులుగా సమాజం మారుతున్నది. ఇలాంటి వ్యక్తులు ఎంత చదువుకున్నా ఎన్ని భాషలు మాట్లాడినా ప్రయోజనమేమున్నది! పూర్వ కాలం అజ్ఞానుల కంటే హీనంగా మారిపోయి జంతువుల సంస్కృతిని అనుసరించి అభివృద్ధి పొందుతున్న సమాజం అని మురిసిపోతున్నారు. అందుకనే అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథంలో ఇలా తెలియజేసాడు:

﴿ وَلَقَدْ ذَرَأْنَا لِجَهَنَّمَ كَثِيرًا مِّنَ ٱلْجِنِّ وَٱلْإِنسِ ۖ لَهُمْ قُلُوبٌ لَّا يَفْقَهُونَ بِهَا وَلَهُمْ أَعْيُنٌ لَّا يُبْصِرُونَ بِهَا وَلَهُمْ ءَاذَانٌ لَّا يَسْمَعُونَ بِهَآ ۚ أُو۟لَٰٓئِكَ كَٱلْأَنْعَٰمِ بَلْ هُمْ أَضَلُّ ۚ أُو۟لَٰٓئِكَ هُمُ ٱلْغَٰفِلُونَ ﴿١٧٩﴾ ﴾ الأعراف: ١٧٩

''మేము అనేక మంది జిన్నాతులనూ, మానవులనూ నరకం కోసమే సృష్టించాము. వారికి హృదయాలున్నాయి కాని వారు వాటితో అర్థంచేసుకోరు. వారికి కళ్ళు ఉన్నాయి కాని వారు వాటితో చూడరు. వారికి చెవులు ఉన్నాయి కాని వారు వాటితో వినరు. వారు జంతులవంటి వారు – కాదు అంతకంటే ఎక్కువగా దిగజారిపోయారు. వీరే పరధ్యానంలో పడి ఉన్నవారు'' (సూరతుల్ఆరాఫ్:179).

إِذْ بَعَثَ اللهُ رِيْحًا طَيِّبَةً فَتَأْخُذُهُمْ تَحْتَ آبَاطِهِمْ فَتَقْبِضُ رُوْحَ كُلِّ مُؤْمِنٍ وَكُلِّ مُسْلِمٍ وَيَبْقَى شِرَارُ النَّاسِ يَتَهَارَجُوْنَ فِيْهَا تَهَارُجَ الْحُمُرِ فَعَلَيْهِمْ تَقُوْمُ السَّاعَةُ "( رواه مسلم)

హజ్రత్ నవ్వాస్ బిన్ సంఆన్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''అల్లాహ్ ఒక మంచి గాలిని పంపుతాడు. అది చంకల క్రిందకు చేరుతుంది. దాని వలన విశ్వాసులు మరియు ముస్లిములు మరణిస్తారు. తరువాత (భూమిలో) దుష్టులు మిగిలిపోతారు. అప్పుడు వారందరూ (బహిరంగంగా) స్త్రీలను గాడిదలు సంభోగించినట్లు సంభోగిస్తారు. అలాంటి వారిపై ప్రళయం నెరవేరుతుంది''[11] (ముస్లిం).

---

[11] హజ్రత్ అబూ హురైరాﷺ కథనం. ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఎవరి చేతిలోనైతే నాప్రాణం ఉందో అతని సాక్షిగా! ఈ ఉమ్మత్ అంతం కానే కాదు. ఎప్పటివరకైతే నడిచేదారిపై ఒక వ్యక్తి ఒక స్త్రీని సంభోగించడో! ఆ రోజున దాన్ని చూడలేక ఆ దారిన నడిచేవాడు ఇలా అంటాడు: ''ఆ గోడ ప్రక్కకు పోయినట్లయితే బాగుండేది కదా!'' (రవాహు అబూయాల, మజ్మఅజ్ జవాయిద్, 7/331, తబ్రాని, హదీస్ సహీహ్).

నేను యూరప్ దేశాల గురించి లేక ఇతర విభ సంస్కృతిగల దేశాల గురించి వివరించను, కాని ఒక చిన్న దేశం (దీవి) సముద్రం వడ్డున అనేక చోట్ల ''ప్లీజ్ చిన్న బట్టనైనా ధరించండి'' అని ప్రకటనలు వ్రాసినట్లు ఒక తెలుగు పేపరులో చూసాను. వారి సమాజం గురించి తెలుపుటకై ఇది చాలు. ప్రపంచము యొక్క అనేక దేశాలలో గర్వపడేలా ఉండే భారతీయ సంస్కృతి కూడా వారి అడుగుజాడల్లో నడుచుకునే రోజులు విరుచుకు పడుతున్నాయి. ప్రేమ జంటలుగా షికార్లకు వెళ్లుతున్న యువతీ యువకులు, మహా నగరాల్లో పార్కుల్లో, క్లబ్బుల్లో, ఆఫీసులలో రోజు రోజుకు పెరుగుతున్న వ్యభిచారం, పార్కుల్లో యువతి యువకుల అసభ్యమైన చేష్టలు, ఆ అసభ్యతను చూడలేక కొన్ని సంస్థలు అక్కడిక్కడే వివాహాలు చేయడం వంటి సంఘటనలు రోజూ మీడియాలో మనం చూస్తునే ఉన్నాము. ఈ సమాజం ఇదే

# సంగీతం అధికమైపోతుంది

عَنْ عِمْرَانَ ابْنِ حُصَيْنٍ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ قَالَ فِي هَذِهِ الْأُمَّةِ خَسْفٌ وَمَسْخٌ وَقَذْفٌ فَقَالَ رَجُلٌ مِنَ الْمُسْلِمِينَ يَا رَسُولَ اللَّهِ وَمَتَى ذَاكَ قَالَ إِذَا ظَهَرَتِ الْقَيْنَاتُ وَالْمَعَازِفُ وَشُرِبَتِ الْخُمُورُ (رواه ترمذي، ابن ماجه ،صحيح الجامع الصغير 3559).

హజ్రత్ ఇమ్రాన్ ఇబ్ను హుసైన్ﷺ కథనం; ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయం సమీపించినప్పుడు ఈ ఉమ్మత్ ప్రజలు భూమిలోనికి దిగద్రొక్కబడతారు, ఢీ కొట్టుకొని చనిపోతారు, రూపాలు మారిపోతాయి'' అప్పుడు ఒక వ్యక్తి: ''ఓ దైవ ప్రవక్తా! అది ఎప్పుడు సంభవిస్తుందని'' ప్రశ్నించాడు. ''సంగీతాలు భజంత్రీలు, నాట్యాలు ఎక్కువైనప్పుడు. మరియు మద్యం (అధికంగా) పెచ్చరిల్లినప్పుడు'' అని సమాధానమిచ్చారు''[12]

(తిర్మిజీ, ఇబ్ను మాజ, సహీహ్ అల్ జామే సగీర్: 3559).

---

విధంగా ముందుకు పోతే మనుషులు కూడా జంతువుల్లా ప్రవర్తించే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయనీ అన్పిస్తోంది.

12 అనేక మంది ప్రజలు పోటీలు పడి గెలవాలనే భావనతో తమ ఆలోచనలను మార్చుకుంటున్నారు. అది అలా ఉండగా మరో వైపు చిన్న చిన్న పిల్లలతో సహా వృ ద్ధులను కూడా నాట్యాలు చేయిస్తున్నారు. పోటీల పేరున ఇండ్లల్లో దాగిఉన్న స్త్రీలు సహితం బహిరంగంగా నిర్వహించే పోటీలలో పాల్గొంటున్నారు. అనేక భాషలలో, అనేక రాష్ట్రాలలో, నాట్య పోటీలు అధికమై పోయాయి. అలాగే స్టేజ్ పోటీలు, సంగీతాల పోటీలు, పాటల కచేరీలు ప్రతి ఛానలుకు అధికంగా డబ్బును సమకూర్చుకొనే సాధనాలుగా మారిపోయాయి.

# రక్త సంబంధీకులతో తెగతెంపులు చేసుకుంటారు

عَنِ النَّبِيِّ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ أَنَّ بَيْنَ يَدَيِ السَّاعَةِ تَسْلِيمَ الْخَاصَّةِ وَفُشُوَّ التِّجَارَةِ حَتَّـــى تُعِـــينَ الْمَرْأَةُ زَوْجَهَا عَلَى التِّجَارَةِ وَقَطْعَ الْأَرْحَامِ (رواه أحمد، صحيح الأدب المفرد1049 )

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను మస్‌వూద్ﷺ కథనం; ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయం సమీపించినప్పుడు ప్రత్యేకమైన వ్యక్తులకు (ధనవంతులకు) మాత్రమే సలాం చేస్తారు. వ్యాపారం అధికమైపోతుంది. అప్పుడు భార్య తన భర్తకు (వ్యాపారంలో) సహాయపడుతుంది. రక్త సంబంధాలను (దగ్గరి బంధువులు) తెగతెంపులు చేసుకుంటారు''[13] (అహ్మద్, సహీహ్ అల్ అదబుల్ ముఫ్రద్: 1049)

---

[13] అంటే తల్లిదండ్రులకు అన్నతమ్ముళ్ళకు నాన్నగారి బంధువులకు దూరమైపోతుంటారు. రక్త సంబంధాలలో అతి ముఖ్యమైన బంధం తల్లిదండ్రుల సంబంధం. ఆ బంధాన్ని ఇప్పుడు **''ఓల్డ్ కేర్ సెంటర్'' (Old care center)** లకు అప్పగించేసి చేతులు దులుపుకునే రోజులు వచ్చేసాయి. మిగిలిన రక్త సంబంధాల పట్ల ప్రజల వ్యవహారం ఎలా ఉంటుందో ఆలోచింపదగిన విషయము.

''ఒక వ్యక్తి ప్రవక్త ముహమ్మద్ﷺ వద్దకు ధర్మపోరాటంలో పాల్గొనుటకై అనుమతి కొరకు వచ్చాడు, అప్పుడు ప్రవక్తﷺ ''నీ తల్లిదండ్రి సజీవంగా ఉన్నారా?'' అని ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రశ్నించారు. 'అవును' అని అతను సమాధానమిచ్చాడు, ''అయితే నీవు వెళ్ళి వారిద్దరికీ సేవ చెయ్యి'' అని సమాధానమిచ్చారు దైవ ప్రవక్త.

(బుఖారీ, ముస్లిం).

ధర్మ పోరాటం అతి ముఖ్యమైన ఆరాధన కాని తల్లిదండ్రుల సేవ దానికంటే విలువైనదని ప్రవక్త ముహమ్మద్ﷺ తెలుపుతున్నారు. అలాంటప్పుడు మనం వారి సేవ చెయ్యకుండా వారిని వదలించు కోవటానికై ''ఓల్డ్ కేర్ సెంటర్ల''కు అప్పగించడం ధర్మసమ్మతమేనా?

# దుష్టులు ఉత్తములుగా చలామణి అవుతారు

عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ إِنَّهَا سَتَأْتِي عَلَى النَّاسِ سِنُونَ خَدَّاعَـةٌ يُصَدَّقُ فِيهَا الْكَاذِبُ وَيُكَذَّبُ فِيهَا الصَّادِقُ وَيُؤْتَمَنُ فِيهَا الْخَائِنُ وَيُخَوَّنُ فِيهَا الْأَمِينُ وَيَنْطِقُ فِيهَا الرُّوَيْبِضَةُ ...(أحمد، ابن ماجة، صحيح الجامع: 3650).

హ॥జత్ అబూ హురైరా(رضي الله عنه) కథనం; ప్రవక్త ముహమ్మద్(ﷺ) ఇలా ప్రవచించారు: ''అతి దగ్గరలో ప్రజలను మోసగించే ఏడాదులు (రోజులు) రానున్నాయి. అప్పుడు అబద్ధాలు చెప్పేవాడిని నిజాయితీపరుడనీ, నిజాయితీపరుడిని అబద్ధాలు చెప్పేవాడనీ, మోసగాడిని విశ్వసనీయుడిగా, విశ్వసనీయుడిని మోసగాడిగా ధృవీకరిస్తారు. మూర్ఖులు ప్రజలకు సంబందించిన ముఖ్యమైన విషయాల గురించి సలహాలు ఇస్తారు.''...

(సహీహ్ అల్ జామే: 3650).

హ॥జత్ హుజైఫ బిన్ యమాన్(رضي الله عنه) కథనం; ప్రవక్త ముహమ్మద్(ﷺ) ఇలా ప్రవచించారు: ''ఎప్పటి వరకైతే దుష్టుడు కొడుకు దుష్టుడు (లుకఅ బిన్ లుకఅ) ఈ లోకంలో అందరికంటే ఎక్కువ ఉత్తముడుగా అనిపించుకోడో! అప్పటివరకు ప్రళయం సంభవించదు'' (సహీహ్ తిర్మిజీ,: 1799).

హ॥జత్ అబూ హురైరా(رضي الله عنه) కథనం; ప్రవక్త ముహమ్మద్(ﷺ) ఇలా ప్రవచించారు: ''నమ్మకం (అమానత్) అంతరించిపోతే ప్రళయ గడియ కొరకు ఎదురు చూడండి, ఓ ప్రవక్తా! నమ్మకం ఎలా అంతమైపోతుందని

---

ప్రవక్త ముహమ్మద్(ﷺ) ఇలా ప్రవచించారు: ''ఇచ్చే చెయ్యి పైకి ఉంటుంది, నీవు ఇచ్చేటప్పుడు మొదట నీ తల్లినీ, తరువాత తండ్రినీ, నీ సోదరీ మణినీ, సోదరునీ, మరియు అతి దగ్గర వారికి (బంధువులకు) ఇవ్వు.''

(అహ్మద్, సహీహ్ తర్‌గీబ్ వత్ తర్‌హీబ్: 1956))

కొందరు ప్రశ్నించారు? ''ఎప్పుడైతే రాజ్యపరి పాలన అనర్హుడికి అప్పగిస్తారో అప్పుడు ప్రళయ గడియ కొరకు నిరీక్షించండి''[14] (బుఖారీ).

## కల్లోలాలను భరించలేక చావును కోరుకుంటారు

عَنْ أَبِي هُرَيْرَةَ عَنِ النَّبِيِّ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ قَالَ لَا تَقُومُ السَّاعَةُ حَتَّى يَمُرَّ الرَّجُلُ بِقَبْرِ الرَّجُلِ فَيَقُولُ يَا لَيْتَنِي مَكَانَهُ (رواه البخاري و مسلم).

హజ్రత్ అబూ హురైరా ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ఒక మనిషి మరొక మనిషి సమాధి వద్ద నుండి వెళ్ళినప్పుడు, ''అయ్యో! ఇతనికి బదులు ఆ సమాధిలో నేనుంటే ఎంత బాగుండేది!'' అనే పరిస్థితి వచ్చేవరకు ప్రళయం సంభవించదు''

(బుఖారీ, ముస్లిం).

## ఇస్లామీయ ధర్మ అనుసరణ అతికష్టమైపోతుంది

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రజలు భవిష్యత్తులో ఒక కాలాన్ని ఎదుర్కోబోతున్నారు. అప్పుడు ధర్మంలో సుస్థిరంగా నిలబడేవాడు తమ చేతిలో నిప్పుకణిక పట్టుకున్నవానితో సమానం'' (తిర్మిజీ,అహ్మద్,సహీహ్ అల్ జామే:8002).

---

[14] ప్రపంచ రాజకీయాలను మనం చూస్తే చాలా చక్కగా అర్థం చేసుకోవచ్చు. కొన్ని దేశాల పెద్దలు తమ వ్యక్తిగత స్వార్థాలకై ఇతర దేశాలను యుద్ధాలకు గురిచేసి అమాయక ప్రజల ధన, మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అలాగే ప్రతి రాష్ట్రానికి చెందిన మంత్రులను మరియు అధికారులను చూస్తే వారిలో ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో అర్థంకాని పరిస్థితి.

హ్రజత్ సౌబాన్ؓ కథనం. ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''దగ్గరలోనే మీ వద్దకు ఒక కాలం రానున్నది అప్పుడు మీపై అన్ని జాతులవారు (చంపుటకై) విరుచుకు పడుతారు. ఎల్లాగైతే అన్నం పళ్ళెంను చూసి ఆకలితో ఉన్నవారు విరుచుకుపడుతారో.! ఓ ప్రవక్తా! ఆ రోజు (అప్పుడు) మనం మరీ అంత తక్కువ సంఖ్యలో ఉంటామా? అని కొందరు ప్రశ్నించారు. దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా సమాధాన మిచ్చారు: ''కాదు, మీరు సంఖ్యాపరంగా చాలా ఎక్కువగా ఉంటారు. అయినా మీరు నీళ్ళు తోసుకెళ్ళే చత్తలా (నీటిపై ఏర్పడే నురుగులా విలువలేకుండా) ఉంటారు. మీ యొక్క భయాన్ని అల్లాహ్ శత్రువుల మనసులో నుండి తీసేస్తాడు. మీ హృదయాలలో **వహన్** అనేది చోటు చేసుకుంటుంది'' ప్రవక్తా! **వహన్** అంటే అర్థమేమిటీ? అని వారిలో ఒకరు ప్రశ్నించారు. దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ ''ప్రాపంచిక వ్యామోహం మరియు చావును (భయపడి) అసహ్యించు కోవడం.'' అని అన్నారు.[15] (అబూదావూద్, అహ్మద్, సహీహ్ అల్ జామే: 8183)

---

15 అప్పుడు ముస్లిం సమాజం ప్రాపంచిక భోగభాగ్యాలకు బానిసలవుతారు. సుఖాలను అనుభవించాలనే తపనలోపడి చావుకు భయపడుతారు. ఆ సమయం వచ్చినప్పుడు అధర్మం ఎక్కువై పోతుంది. అంతే కాదు ఇస్లాం ధర్మాన్ని మరియు ఆ ధర్మాన్ని అనుసరించేవారిని అణిచివేయాలనీ నలువైపుల నుండి కృషి చేస్తారు. అప్పుడు ముస్లిములు అనేక విధాలుగా బాధించబడుతారనే భావం వస్తుంది.

ఒక రకంగా చూస్తే ప్రస్తుతం అలాంటి పరిస్థితి వచ్చిందనిపిస్తుంది. ఎందుకంటే ప్రపంచానికి చెందిన ధర్మ విరోధులు ఇస్లాం ధర్మాన్ని కించపరుచుటకై విభిన్న సంస్థలను నిర్మించి రేయింబవళ్ళు ఘోరమైన ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. మరియు

సాధారణ ముస్లిములను టార్గెట్ చేసి ఎన్నో విధాలుగా బాధిస్తున్నారు. కొందరిని ఎలాంటి విచారణ లేకుండా జైళ్ళలో పడేస్తున్నారు. సాకు అందితే చాలు కొందరిని కాల్చి చంపేస్తున్నారు. అంతే కాకుండా తాము తలచిన దేశాన్ని ఉగ్రవాదుల దేశంగా ప్రకటించి, అగ్ని జ్వాలల వర్షాన్ని కురిపించి, వారి జీవితాలను నరక ప్రాయంగా మార్చేసారు. అనేక వర్గాల అల్లర్లకు పాల్పడేటట్టు చేసారు. శాంతి సుఖాలతో జీవించేవారిని ఎన్నడులేని అశాంతికి గురి చేసారు. ప్రపంచమంతటా ముస్లింలకు విరుద్ధంగా అనేక అపోహాలు కల్పిస్తున్నారు. కొంత మందిని ఉగ్రవాదులుగా నిలబెట్టి ప్రపంచ ముస్లింలదరినీ భయాందోళనకు గురిచేస్తున్నారు. వాస్తవానికి వారిలో కొంత మందిని అనేక కల్లోలాలు చెలరేగుటకై కారకులు మరియు భయంకరమైన సంఘటనలకు బాధ్యులు అని చెప్పుకోవచ్చు. కాని ఇస్లాం ధర్మం అవగాహన కలిగిఉన్న ఏ వ్యక్తి వాటిని సమర్ధించే ప్రసక్తేలేదు. అయినా అలాంటి సమాజ విష పురుగులు సర్వజాతులలో మరింత అధికంగా ఉన్నారనే విషయం అందరికీ తెలిసిందే. కనుక ప్రపంచమంతటా ఉన్న అనేక మంది ముస్లిములు ముస్లిం అని చెప్పుకో డానికి మరియు ఇస్లామీయ సంస్కృతిని పాటించడానికి కూడా భయపడుతున్నారు.

కాని మనం ఎలాంటి భయాందోళనకు గురికాకుండా పూర్తి ధైర్యంతో ఇస్లాం ధర్మాన్ని అనుసరించాలి. కనుక ఇదే పరిస్థితి మరియు దీని కంటే ఇంకా కఠినమైన స్థితి ఇస్లాం ప్రారంభకాలంలో ఉండింది. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు. **''వారు తమ నోటితో అల్లాహ్ జ్యోతిని (ఇస్లాం ధర్మాన్ని) ఆర్పేయాలనీ చూస్తున్నారు. అయినా అల్లాహ్ మాత్రం తన జ్యోతిని పరిపూర్ణం చేసి తీరుతాడు. అవిశ్వాసులు దాన్ని ఎంత అసహ్యించుకున్నా సరే.'' (సూరతు సఫ్:8)**

అలాగే అల్లాహ్ ఇస్లాం జ్యోతిని పరిపూర్ణం చేసాడనీ ఇలా తెలియజేసాడు: **''నేనీ రోజు మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేసాను. మీ కోసం నా అనుగ్రహాన్ని పూర్తిగా నెరవేర్చాను.''** (సూరతుల్ మాయిదా:3)

ఇస్లాం ధర్మాన్ని పిరికితనంతో వదలకుండా ముందుకు వచ్చే ఆటంకాలను మనోస్థయిర్యంతో ఎదుర్కోవాలి. ముస్లిములకు ఎన్నో విధాలుగా హేళన చేసేవారు

## వర్షం అధికమైపోతుంది కాని పంటలు పండవు

హ్జ్రత్ అనస్ బిన్ మాలిక్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయం సమీపించినప్పుడు వర్షం నలువైపుల నుండి అధికంగా కురుస్తుంది, కాని పంటలు మాత్రం పండవు''

(అహ్మద్, సిల్‌సిలతుస్ సహీహా: 2773).

## భూకంపాలు ఎక్కువైపోతాయి

హ్జ్రత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''భూకంపాలు ఎక్కువైపోనంత వరకు ప్రళయం సంభవించదు'' (బుఖారీ).

## జంతువులు, వస్తువులు మాట్లాడుతాయి

عَنْ أَبِي سَعِيد الْخُدْرِيِّ قَالَ قَالَ رَسُولُ اللَّه صَلَّى اللَّه عَلَيْه وَسَلَّمَ وَالَّذي نَفْسِي بِيَده لَا تَقُومُ السَّاعَةُ حَتَّى تُكَلِّمَ السِّبَاعُ الْإِنْسَ وَحَتَّى تُكَلِّمَ الرَّجُلَ عَذَبَةُ سَوْطِه وَشِرَاكُ نَعْلِه وَتُخْبِرَهُ فَخذُهُ بِمَا أَحْدَثَ أَهْلُهُ مِنْ بَعْدِه (ترمذي ، أحمد، سلسلة الأحاديث الصحيحة 122).

---

చేస్తూనే ఉంటారు. ఆటంకాలు సృష్టించేవారు ఎడతెగకుండా సృష్టిస్తూనే ఉంటారు. ఇస్లాం వ్యతిరేకానికి అసత్యవాదుల ఆయుధాలు కాలాన్ని బట్టి వివిధ రూపాల్లో ఉంటాయి. కాని సత్యవాదుల ఆయుధం తాము ఇస్లాం ధర్మానికి అనుగుణంగా నడుచుకుంటూ దానిని సర్వ మానవులకు అర్థమయ్యే రీతిలో బోధించడమే వారిని చిత్తు చేసే బలమైన ఆయుధం. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ وَمَنْ أَحْسَنُ قَوْلًا مِّمَّن دَعَآ إِلَى ٱللَّهِ وَعَمِلَ صَٰلِحًا وَقَالَ إِنَّنِى مِنَ ٱلْمُسْلِمِينَ ﴿٣٣﴾ ﴾ فصلت: ٣٣

''అల్లాహ్ (ధర్మం) వైపు (ప్రజలను) పిలిచి, సత్కార్యాలు చేసి, తాను అల్లాహ్ విధేయుణ్ణని పలికిన వాని మాటకంటే శ్రేష్ఠమైన మాట మరెవరిది అవుతుంది?''

(సూరతు ఫుస్సిలత్: 33)

హ|జత్ అబూ సయీద్ ఖుద్రీؓ ఉల్లేఖనం ప్రకారము, ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "ఎవరి చేతిలో నా ప్రాణముందో ఆ శక్తి స్వరూపుని సాక్షిగా! జంతువులు మనుషులతో మాట్లాడనంత వరకు ప్రళయం సంభవించదు. అప్పుడు కొరడా చివరి భాగము, బూట్లు కట్టేతాడు మనిషితో మాట్లాడుతాయి. (ఇంటి యజమాని) ఇంట్లో లేనప్పుడు కుటుంబంలో జరిగిన సంగతుల గురించి అతని తొడ కబురు చెప్పుతుంది" (అహ్మద్, సిల్సిలతుస్ సహీహ: 122).

# మక్కా మదీనా ల పరిస్థితి

عَنْ سَعِيدِ بْنِ سَمْعَانَ قَالَ سَمِعْتُ أَبَا هُرَيْرَةَ يُخْبِرُ أَبَا قَتَادَةَ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ قَالَ يُبَايَعُ لِرَجُلٍ مَا بَيْنَ الرُّكْنِ وَالْمَقَامِ وَلَنْ يَسْتَحِلَّ الْبَيْتَ إِلَّا أَهْلُهُ فَإِذَا اسْتَحَلُّوهُ فَلَا يُسْأَلُ عَنْ هَلَكَةِ الْعَرَبِ ثُمَّ تَأْتِي الْحَبَشَةُ فَيُخَرِّبُونَهُ خَرَابًا لَا يَعْمُرُ بَعْدَهُ أَبَدًا وَهُمِ الَّذِينَ يَسْتَخْرِجُونَ كَنْزَهُ ( أحمد، سلسلة الأحاديث الصحيحة 579).

హ|జత్ సయీద్ బిన్ సమ్ఆన్ؓ కథనం; అబూ హురైరాؓ అబూ ఖతాదాؓకు చెప్పుతుండగా నేను విన్నాను: ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "రుక్న్ (యమాని) మరియు మఖామ్ (ఇబ్రాహీమ్) మధ్యలో ఒక వ్యక్తికి ప్రమాణం చేస్తారు. కాబతుల్లాహ్ ఔన్నత్యాన్ని అక్కడి నివాసులే భంగపరుస్తారు. ఎప్పుడైతే అలా జరుగుతుందో! అప్పుడు అరబ్బుల నాశనం గురించి అడగొద్దు. తరువాత అబీసీనియనులు (ఇథియోపియన్లు మక్కాకు) వస్తారు. దాన్ని (బైతుల్లాహ్‌ను) పూర్తిగా ధ్వంసం చేస్తారు. ఆ తరువాత ఎన్నటికి దాని కట్టడం జరగదు. వారే అక్కడ ఉన్న ఖజానా వెలికితీస్తారు" (అహ్మద్, సిల్సిలతుస్ సహీహ: 579).

హజ్రత్ అబూ హురైరా కథనం; ప్రవక్త ముహమ్మద్ ఇలా తెలియజేసారు: ''చిన్న చిన్న కాళ్ళుగల హబషీయులు బైతుల్లాహ్‌ను పడగొడతారు.''–''దానియొక్క ఒక్కొక్క బండను తీసి పడేస్తారు''

(బుఖారీ, అహ్మద్).

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ قَالَ يَأْتِي عَلَى النَّاسِ زَمَانٌ يَدْعُو الرَّجُلُ ابْنَ عَمِّهِ وَقَرِيبَهُ هَلُمَّ إِلَى الرَّخَاءِ هَلُمَّ إِلَى الرَّخَاءِ وَالْمَدِينَةُ خَيْرٌ لَهُمْ لَوْ كَانُوا يَعْلَمُونَ وَالَّذِي نَفْسِي بِيَدِهِ لَا يَخْرُجُ مِنْهُمْ أَحَدٌ رَغْبَةً عَنْهَا إِلَّا أَخْلَفَ اللَّهُ فِيهَا خَيْرًا مِنْهُ أَلَا إِنَّ الْمَدِينَةَ كَالْكِيرِ تُخْرِجُ الْخَبِيثَ لَا تَقُومُ السَّاعَةُ حَتَّى تَنْفِيَ الْمَدِينَةُ شِرَارَهَا كَمَا يَنْفِي الْكِيرُ خَبَثَ الْحَدِيدِ *

(مسلم، أحمد).

హజ్రత్ అబూ హురైరా కథనం; ప్రవక్త ముహమ్మద్ ఇలా తెలియజేసారు: ''ప్రజల వద్దకు ఒక సమయం రానున్నది అప్పుడు (మదీనాలో ఉన్నవారు) ఒక వ్యక్తి తన బాబాయి కొడుకుని, తన చుట్టాలను సర్వ సుఖాల కొరకు మాతో రండి, సర్వ సుఖాలకై (మాతో) రండి అని అహ్వానిస్తాడు. అన్నిటికంటే మేలైనది మదీనా పట్టణమేనని వారు తెలుసుకోవాలి. నా ప్రాణము ఎవరి చేతిలో ఉందో అతని సాక్షిగా! ఎవరైనా అక్కడ (మదీనా) నివాసాన్ని ధిక్కరించి వెళ్ళిపోతే అప్పుడు వారికంటే ఉత్తములు అక్కడ నివాసులౌతారు. మదీనా పట్టణము ఒక కొలిమి వంటిది దానిలో నివసించే దుష్టులను అది బయటకు తీస్తుంది. ఎలాగైతే కొలిమిలోని అగ్ని ఇనుము యొక్క తుప్పును పోగొడ్తుందో, అలా మదీనా నుండి దుష్టులను ఊరు బయటకు వెళ్ళగొట్టినంత వరకు ప్రళయం సంభవించదు'' (ముస్లిం, అహ్మద్).

హ్జ్రత్ అనస్ బిన్ మాలిక్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ''దజ్జాల్ ప్రస్తావన తరువాత ఇలా ప్రవచించారు: ''తరువాత మదీనా నివాసులు మూడుసార్లు భూకంపానికి గురికాబడుతారు. దానివల్ల అక్కడ నుండి కాఫిర్లను, మునాఫిఖ్లను అల్లాహ్ వెళ్ళగొట్టుతాడు'' (బుఖారీ,ముస్లిం).

హ్జ్రత్ అనస్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''భూమిపైన అల్లాహ్, అల్లాహ్ అని అనేవారు ఉన్నంత (సర్వాత్రా దైవాన్ని పూర్తిగా మరిచి పోయే) వరకు ప్రళయం రాదు'' (ముస్లిం).

# చల్లటి గాలుల ఆధారంగా విశ్వాసులకు మరణం ప్రసాదించబడుతుంది.

హ్జ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అమర్ﷺ కథనం; ముహమ్మద్ﷺ ఇలా తెలియజేసారు: ''అల్లాహ్ ఈసాعليه السلامను పంపుతాడు, ఆయన హ్జ్రత్ ఉర్వా బిన్ మస్ఊద్ﷺ (ముహమ్మద్ﷺ గారి అనుచరుడు) లా ఉంటారు. దజ్జాల్ ఎక్కడున్నాసరే ఈసాعليه السلام పిలిపించి చంపుతారు. తరువాత ఏడు సంవత్సరాలు ప్రజలు జీవిస్తారు. వారి మధ్య ఎలాంటి శత్రుత్వం ఉండదు. తరువాత అల్లాహ్ సిరియా వైపు నుండి ఒక చల్లటి గాలిని పంపుతాడు, ఈ భూలోకంలో ఎవరి మనస్సులో రవ్వంత మేలు లేక విశ్వాసమున్నదో వారి ప్రాణాన్ని ఆ గాలి తీసుకుంటుంది. మీలో ఎవరైనా కొండ మనసు (మధ్య)లో దాగిఉన్నా అక్కడికి ఆ గాలి చేరుకొని వారి ప్రాణాన్ని తీసుకుంటుంది'' (ముస్లిం).

عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ إِنَّ اللَّهَ يَبْعَثُ رِيحًا مِنَ الْيَمَنِ أَلْيَنَ مِنَ الْحَرِيرِ فَلَا تَدَعُ أَحَدًا فِي قَلْبِهِ قَالَ أَبُو عَلْقَمَةَ مِثْقَالُ حَبَّةٍ و قَالَ عَبْدُ الْعَزِيزِ مِثْقَالُ ذَرَّةٍ مِنْ إِيمَانٍ إِلَّا قَبَضَتْهُ. (مسلم)

హజ్రత్ అబూ హురైరా కథనం; ప్రవక్త ముహమ్మద్ ఇలా తెలియజేసారు: ''అల్లాహ్ యమన్ వైపునుండి గాలిని పంపుతాడు. అది పట్టు (రేషమ్) కంటే ఎంతో మృదువుగా ఉంటుంది. ఎవరి మనస్సులోనైతే రవ్వంత విశ్వాసమున్నదో వారందరి ప్రాణాల్ని ఆ గాలి తీసుకుంటుంది''

(ముస్లిం).

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఉమర్ కథనం; ముహమ్మద్ ఇలా ప్రవచించారు: ''ఓ అల్లాహ్ మా సిరియాలో శుభాలను ప్రసాదించు, మా యమన్‌లో శుభాలను ప్రసాదించు'' (బుఖారీ).

# 3. ప్రళయం సమీపమున సంభవించే పెద్ద సూచనలు

1) మహ్‌దీ عليه السلام.

2) మసీహ్ దజ్జాల్.

3) ప్రవక్త ఈసా. عليه السلام

4) యాజూజ్ మాజూజ్.

5) మూడు ఖుసూఫాతులు.

6) పడమటి దిక్కున సూర్యుడు ఉదయిస్తాడు.

7) దుఖాన్ (పొగ).

8) దాబ్బ (జంతువు).

9) అగ్ని.

అల్లాహ్‌ను ఆయన ప్రవక్త ﷺ ను విశ్వసించే భయభక్తి గలవారైన ప్రజలు, ముహద్దిసీన్‌లు, ఫుఖహాలు, ఇబ్నె జరీర్ తబ్రీ, హాఫిజ్ ఇమామ్ ఇబ్నె కసీర్, ఇబ్నె తైమియ, హాఫిజ్ ఇబ్నె హజర్, ముహమ్మద్ నాసిరుద్దీన్ అల్బానీ, అహ్మద్ షాకిర్, నవాబ్ సిద్దీఖ్ హసన్ ఖాన్, మరియు అనేక ధర్మ పండితులు (రహిమహుముల్లాహు అజ్‌మయీన్) దజ్జాల్ రాకను, ఈసా عليه السلام రాకను గురించి వచ్చిన నిజమైన హదీసులన్నిటినీ యదాతథంగా విశ్వసించాలనీ, నమ్మాలనీ అభిప్రాయపడ్డారు.

ఎవరైతే ప్రళయ సూచనలను గురించి, నిజమైన హదీసులలో వచ్చిన విషయాలను నమ్మరో, లేక తిరస్కరించారో, వారందరూ **''అహ్‌లుస్ సున్నత్ వల్ జమాఅత్ ''** పరిధిలోకి రారనీ అభిప్రాయపడ్డారు.

# 1. మహ్‌దీ عليه السلام

ఆయన పేరు ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ మహ్‌దీ. ఆయన తూర్పు దిక్కున (సిరియ దేశములో) జన్మిస్తారు, ఆయన హ.జ్రత్ హసన్ బిన్ అలీ رضي الله عنه వంశీయులై ఉంటారు, ఆయన పేరు ప్రవక్త ముహమ్మద్ ﷺ పేరులా ''ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్'' అని ఉంటాది.

హ.జ్రత్ అలీ رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''మహ్‌దీ عليه السلام మా వంశం నుండే వస్తారు, ఆయనను అల్లాహ్ ఒక్క రాత్రిలోనే పుణ్యాత్ముడిగా చేస్తాడు''

(అహ్మద్, ఇబ్ను మాజ, సహీహ్అల్ జామే సగీర్: 611).

عَنْ أَبِيْ سَعِيْد الْخُدْرِيِّ رَضِيَ اللهُ تَعَالَى عَنْهُ أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: قَالَ يَخْرُجُ فِيْ آخرِ أُمَّتِيْ الْمَهْدِي يَسْقِيْهِ اللهُ الْغَيْثَ وَتُخرِجُ الْأَرْضُ نَبَاتَهَا وَيُعْطِى الْمَالَ صِحَاحًا وَتَكْثُرُ الْمَاشِيَةُ وَتَعْظُمُ الْأُمَّةُ يَعِيْشُ سَبْعًا أَوْ ثَمَانِيًا يَعْنِي حِجَجًا. (أحمد سلسلة الأحاديث الصحيحة : 711)

హ.జ్రత్ అబూ సయీద్ ఖుద్రీ رضي الله عنه కథనం, ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''నా ఉమ్మత్‌లో చివరి సమయంలో మహ్‌దీ అనే వ్యక్తి వస్తాడు. అప్పుడు అల్లాహ్ వర్షాన్ని (అధికంగా) కురిపిస్తాడు, భూమిలో పంటలు (అధికంగా) పండుతాయి, అందరికీ ధనం సమానంగా ప్రసాదించబడుతుంది, జంతువులు అధికమైపోతాయి, ప్రజలు గౌరవించ బడుతారు. ఏడు లేక ఎనిమిది సంవత్సరాలు ఆయన పరిపాలన చేస్తారు''

(అహ్మద్, సిల్‌సిలతుస్ సహీహ: 711).

عَنْ أَبِي سَعِيد الْخُدْرِيِّ قَالَ قَالَ رَسُولُ اللَّه صَلَّى اللَّه عَلَيْه وَسَلَّمَ : لاَتَقُوْمُ السَّاعَةُ حَتّى تَمْتَلِـئَ الأَرْضُ جَوْرًا وَظُلْمًا فَإِذَا مُلِئَتْ جَوْرًا وَظُلْمًا بَعَثَ الله رَجُلاً مِنِّي اِسْمُهُ اِسْمِي فَيَمْلَؤُهَا قِسْطًا وَعَدْلاً كَمَا مُلِئَتْ جَوْرًا وَظُلْمًا (صحيح ابن حبان، سلسلة الصحيحة 1529)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు:"అన్యాయాలతో, దౌర్జన్యాలతో నిండిపోనంతవరకు ప్రళయం సంభవించదు. తరువాత నా సంతతికి చెందిన వ్యక్తి (మహ్దీ(అ)) వస్తారు. అప్పుడు ఈ భూమంతా సమానమైన న్యాయంతో నిండిపోతుంది. ఎలాగైతే అన్యాయాలతో, దౌర్జన్యా లతో నిండిపోయి ఉండిందో"

(సిల్ సిలతుస్ సహీహ: 1529).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జాబిర్(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు:...."ప్రవక్త ఈసా(అ) (ఆకాశము నుండి) దిగి వస్తారు. ప్రజలకు నాయకుడుగా ఉన్న మహ్దీ(అ)(ఈసా వారిని) "రండి నమాజు చదివించండి" అని పిలుస్తారు. తరువాత ఈసా(అ) అంటారు: "కాదు మీరే ఒకరికొకరు నాయకులు, ఇది ఈ ఉమ్మత్‌కు అల్లాహ్ ప్రసాదించిన గొప్ప గౌరవము" (ముస్లిం).

# 2 - మసీహుద్ దజ్జాల్

దజ్జాల్ మసీహ్ అని అంటారు. మసీహ్ అంటే తాకడము, రుద్దడము, ఒంటి కన్నుగల వాడు. దజ్జాల్ అంటే దోషం, మోసం అని అర్థాలున్నాయి. దజ్జాల్ ప్రళయ కాలం సమీపంలో వచ్చి తానే దేవుడునని ప్రకటించుకుంటాడు. అతనికి అనేక విధాల అసాధారణ శక్తులు కూడా ఉంటాయి. అతను విశ్వాసులకు మరియు అవిశ్వాసులకు మధ్య పెద్ద పరీక్షగా నిలబడుతాడు.

## దజ్జాల్ బయల్పడే ప్రదేశం

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ يَخْرُجُ الدَّجَّالُ مِنْ يَهُودِيَّةِ أَصْبَهَانَ مَعَهُ سَبْعُونَ أَلْفًا مِنَ الْيَهُودِ عَلَيْهِمُ التِّيجَانُ (أحمد،مسلم، فتح الباري 328/3).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''దజ్జాల్ యహూదియ అస్‌బహాన్ (ఈరాన్) నుండి బయలుదేరి వస్తాడు. అతని వెంట డెబ్బైవేల మంది యూదులు కిరీటాలు ధరించి ఉంటారు'' (అహ్మద్, ఫత్హుల్ బారీ: 3/328).

## దజ్జాల్ మక్కా మదీనాలో ప్రవేశించలేడు

أَنَسُ بْنُ مَالك رَضِي اللَّه عَنْهم عَنِ النَّبِيِّ صَلَّى اللَّه عَلَيْه وَسَلَّمَ قَالَ لَيْسَ مِنْ بَلَـــد إِلَّـــا سَـــيَطَؤُهُ الدَّجَّالُ إِلَّا مَكَّةَ وَالْمَدِينَةَ لَيْسَ لَهُ مِنْ نقَابها نَقْبٌ إِلَّا عَلَيْه الْمَلَائكَةُ صَافِّينَ يَحْرُسُونَهَا ثُمَّ تَرْجُفُ الْمَدِينَةُ بِأَهْلِهَا ثَلَاثَ رَجَفَات فَيُخْرِجُ اللَّهُ كُلَّ كَافِرٍ وَمُنَافِقٍ (رواه البخاري ومسلم).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''మక్కా మదీనా(పట్టణాలు)తప్ప దజ్జాల్ ప్రతి పట్టణములో ప్రవేశిస్తాడు. మక్కా మదీనాలో ప్రవేశించే అన్ని దారులలో దైవదూతలు బారులు తీరి అతని ప్రవేశాన్ని అడ్డుకుంటారు. ఆ తరువాత మదీనా పట్టణం అక్కడ నివసించేవారిని మూడు ఊపులు ఊపివేస్తుంది. (భూకంప మునకు లోనౌతారు) తద్వారా అల్లాహ్ మదీనా నుండి ప్రతి అవిశ్వాసిని, కపట విశ్వాసిని తీసి బయటికి విసిరేస్తాడు'' (బుఖారీ, ముస్లిం).

హజ్రత్ అబూహురైరాرضي الله عنه కథనం, ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:''మదీనాలో దజ్జాల్ యొక్క భయాందోళన చేరదు. అప్పుడు మదీనా పట్టనానికి ఏడు ద్వారాలు ఉంటాయి. ప్రతి ద్వారం ఎదుట ఇద్దరు అల్లాహ్ దూతలు పహారా కాస్తూ ఉంటారు'' (బుఖారీ:1879).

## దజ్జాల్ రూపు రేఖలు

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్رضي الله عنه కథనం; ముహమ్మద్ﷺ ఒక రోజు ప్రజల ముందు దజ్జాల్ గురించి ఇలా ప్రవచించారు: ''గుర్తుంచుకోండి!

అల్లాహ్ ఒంటి కన్నుగలవాడు కాడు. మసీహుద్ దజ్జాల్ కుడికన్ను గుడ్డిదై ఉంటుంది. ఆ కన్ను పైకి ఉబికివచ్చిన ద్రాక్షపండులా కనిపిస్తుంది''

(బుఖారీ,ముస్లిం).

عَنْ عُبَادَةَ بْنِ الصَّامِتِ أَنَّهُ حَدَّثَهُمْ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ قَالَ ....إِنَّ مَسِيحَ الدَّجَّالِ رَجُلٌ قَصِيرٌ أَفْحَجُ جَعْدٌ أَعْوَرُ مَطْمُوسُ الْعَيْنِ لَيْسَ بِنَاتِئَةٍ وَلَا حَجْرَاءَ فَإِنْ أُلْبِسَ عَلَيْكُمْ فَاعْلَمُوا أَنَّ رَبَّكُمْ لَيْسَ بِأَعْوَرَ (رواه أبوداود، أحمد، صحيح الجامع الصغير:2455)

హ(జత్ ఉబాదతు బిన్ సామిత్ﷺ కథనం; ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నిస్సందేహంగా మసీహుద్ దజ్జాల్ అనే వ్యక్తి పొట్టివాడు. అతని పిక్కల మధ్యన దూరము ఉంటాది. (అతను అడుగులు చాలా దూరానికి వేసి నడుస్తాడు). మొరటుగా ఉంటాడు. అతను ఒంటి కన్ను గలవాడై ఉంటాడు, గుడ్డికన్ను గలవాడు, ఆ కన్ను అంతగా పైకి ఉబికీ ఉండదు లోనికీ ఉండదు. మీకు తమ (దేవుడా కాదా అనే) అనుమానం వచ్చిందంటే, మీ ప్రభువు ఒంటికన్ను గలవాడు కాడనీ మీరు గుర్తుంచుకోండి'' (అబూదావూద్, అహ్మద్, సహీహ్ అల్ జామే సగీర్: 2455).

హ(జత్ అనస్ బిన్ మాలిక్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''అతని రెండుకళ్ళ మధ్యన కాఫిర్ (తిరస్కారి) అనే పదం వ్రాసి ఉంటుంది'' (బుఖారీ, ముస్లిం).

మరోక ఉల్లేఖనం ప్రకారం ''అతని నుదుటిపై **క. ఫ. ర. (కాఫిర్)** అనే అక్షరాలు వ్రాసి ఉంటాయి, దాన్ని చదువుకున్న వారు మరియు చదువులేని వారు ప్రతి ఒక్కరు చదవగలరు'' (ముస్లిం).

# దజ్జాల్ మంత్రజాలం

عَنْ حُذَيْفَةَ قَالَ قَالَ رَسُولُ اللَّه صَلَّى اللَّه عَلَيْه وَسَلَّمَ لَأَنَا أَعْلَمُ بِمَا مَعَ الدَّجَّالِ مِنْهُ مَعَــهُ نَهْــرَانِ يَجْرِيَانِ أَحَدُهُمَا رَأْيَ الْعَيْنِ مَاءٌ أَبْيَضُ وَالْآخَرُ رَأْيَ الْعَيْنِ نَارٌ تَأَجَّجُ فَإِمَّا أَدْرَكَنَّ أَحَدٌ فَلْيَأْتِ النَّهْرَ الَّذِي يَرَاهُ نَارًا وَلْيُغَمِّضْ ثُمَّ لْيُطَأْطِئْ رَأْسَهُ فَيَشْرَبَ مِنْهُ فَإِنَّهُ مَاءٌ بَارِدٌ (رواه مسلم وأحمد).

హ్రజత్ హుజైఫా బిన్ యమాన్ﷺ కథనం; ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''దజ్జాల్ తీసుకువచ్చే విషయాలు నాకు బాగా తెలుసు. అతని దగ్గర నీరు ప్రవహించే రెండు నదులు ఉంటాయి. ఒక నదియేమో చూసేదానికి తెల్లటి నీరులా ఉంటుంది, మరొక నదియేమో చూడటానికి భగభగ మండే అగ్నిలా ఉంటుంది. మీలో ఎవరితోనైనా దజ్జాల్ కలిసినప్పుడు మీరు అగ్నిలా చూసే నదినే కోరుకోండి. మరియు దానిలో మునిగిపోండి, తరువాత మీ తలను పైకెత్తండి, ఆ నీరు త్రాగండి, ఎందుకంటే ఆనీరే చల్లగా ఉంటుంది'' (ముస్లిం ).

హ్రజత్ నవాస్ బిన్ సమ్ఆన్ﷺ ఉల్లేఖనం ప్రకారం, కొందరు ప్రవక్త ముహమ్మద్ﷺను: దజ్జాల్ భూలోకంలో ఎంతకాలం ఉంటాడనీ ప్రశ్నించారు? దానికి ప్రవక్త ముహమ్మద్ﷺ ''నలభై రోజులు, అతని మొదటి రోజు ఒక ఏడాదిగా, మరొక రోజు ఒక నెలగా, మూడవరోజు ఒక వారముగా ఉంటాయి, మిగతా రోజులన్నీ మామూలుగానే ఉంటాయి'' అని తెలిపారు. భూమిలో అతను ఎంత వేగంగా (ప్రయాణం) చేస్తాడనీ ప్రశ్నించారు? అతని వేగం ఒక తుఫానులా ఉంటుంది. అతను (కొంత మంది) ప్రజల వద్దకు వస్తాడు, తన వైపు (తనని విశ్వసించమని) పిలుపునిస్తాడు, అతనిని ప్రజలు నమ్ముతారు, విశ్వసిస్తారు. తరువాత అతను ఆకాశాన్ని ఆజ్ఞాపిస్తే వర్షం కురుస్తుంది. భూమి పంటను

పండిస్తుంది. వారి జంతువులు ముందుకంటే ఎక్కువ లావుగా వాటి పొదుగు నిండా పాలుతో సాయంత్రం (ఇండ్లకు) తిరిగి వస్తాయి. తరువాత మరొక జాతి ప్రజల వద్దకు అతను వస్తాడు. వారిని తనవైపు (తనని విశ్వసించమని) పిలుస్తాడు. కాని వారు అతడిని నమ్మరు, తిరస్కరిస్తారు. అక్కడ నుండి అతను తిరిగి వెళ్ళిపోతాడు. తరువాత వారికి కరువు చుట్టు కుంటుంది. వారి దగ్గర ధనంకూడా మిగలదు. తరువాత అతను విశాలమైన మైదానానికి పోయి దానిలో ఉన్న ఖజాన బయటికి రావాలని ఆజ్ఞాపిస్తాడు. దానిలో ఉన్న ఖజాన అతని వెంట వస్తుంది. ఎలాగైతే తేనెటీగలు రాణిఈగ వెంట వస్తాయో అలా. తరువాత ఒక యుక్త వయస్సులో ఉన్న యువకుడిని అతడు పిలుస్తాడు. అతనిని ఖడ్గముతో రెండుగా చీల్చిచంపి విసరేస్తాడు. తరువాత ఆ చంపిన వ్యక్తిని పిలుస్తాడు. అతని ముందు ఆ వ్యక్తి మెరుస్తున్న ముఖముతో నవ్వుకుంటూ బ్రతికి వస్తాడు'' (ముస్లిం).

హజ్రత్ అబూ హురైరా ؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''దజ్జాల్ గురించి ఏదైవ ప్రవక్తా తన జాతి ప్రజలకు తెలపని సంగతిని నేను మీకు తెలుపమంటారా! దజ్జాల్ ఒంటి కన్నుగలవాడై ఉంటాడు. అతని దగ్గర స్వకల్పిత స్వర్గ నరకాలు ఉంటాయి. అయితే అతను స్వర్గమని చేప్పేది నరకం. హజ్రత్ నూహ్ ؑ తన జాతి ప్రజలకు దజ్జాల్‌ని గురించి ఎలా భయపెట్టారో అలా నేను కూడా మిమ్మల్ని అతని గురించి భయపెడుతున్నాను'' (బుఖారీ).

మరోక హదీసులో ఈ విధంగా వుంది. ఒక పల్లెవాసిని దజ్జాల్ ఇలా పరీక్షిస్తాడు: ''నీ తల్లి తండ్రులను బ్రతికించినట్లయితే నీవు నన్ను ప్రభువని

అంగీకరిస్తావా? అని ప్రశ్నిస్తాడు. అతను అలాగే 'అంగీకరిస్తాను' అని అంటాడు. ఆ వ్యక్తి దగ్గరకు ఇద్దరు షైతానులు తల్లితండ్రుల రూపంలో వస్తారు. తరువాత వారు ''ఓ నా కుమారుడా! నీవు ఇతడిని అనుసరించు, ఇతడే నీ ప్రభువు'' అని అంటారు.

(ఇబ్ను మాజ, సహీహ్ అల్ జామే సగీర్: 7752)

عَنْ أَبِيْ سَعِيْدِ الْخُدْرِيِّ قَالَ : قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ : " يَأْتِيْ الدَّجَّالُ وَهُوَ مُحَرَّمٌ عَلَيْهِ أَنْ يَدْخُلَ نِقَابَ الْمَدِيْنَةِ فَيَنْزِلُ بَعْضَ السِّبَاخِ الَّتِيْ تَلِيْ الْمَدِيْنَةَ فَيَخْرُجُ إِلَيْهِ رَجُلٌ وَهُوَ خَيْرُ النَّاسِ أَوْ مِنْ خِيَارِ النَّاسِ فَيَقُوْلُ : أَشْهَدُ أَنَّكَ الدَّجَّالُ الَّذِي حَدَّثَنَا رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ حَدِيْثَهُ فَيَقُوْلُ الدَّجَّالُ: أَرَأَيْتُمْ إِنْ قَتَلْتُ هَذَا ثُمَّ أَحْيَيْتُهُ هَلْ تَشُكُّوْنَ فِي الْأَمْرِ ؟ فَيَقُوْلُوْنَ : لاَ فَيَقْتُلُهُ ثُمَّ يُحْيِيْهِ فَيَقُوْلُ: وَاللهِ مَاكُنْتُ فِيْكَ أَشَدَّ بَصِيْرَةً مِنِّي الْيَوْمَ فَيُرِيْدُ الدَّجَّالُ أَنْ يَّقْتُلَهُ فَلاَ يُسَلَّطُ عَلَيْهِ " .( متفق عليه)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(స) ఇలా ప్రవచించారు: ''మదీనా హద్దుల్లోకి దజ్జాల్ ప్రవేశం నిషేధించబడింది. కాని మదీనా చట్టుప్రక్కల చౌడుభూమిలో దజ్జాల్ వస్తాడు. అతని వద్దకు అందరి కంటే ఒక మంచి వ్యక్తి లేక మంచి ప్రజలలో నుండి ఒక వ్యక్తి వస్తాడు. తరువాత అతను ఇలా అంటాడు: 'ప్రవక్త ముహమ్మద్(స) చెప్పినట్టుగా నీవు దజ్జాల్ అని నేను సాక్ష్యమిస్తున్నాను'. అప్పుడు దజ్జాల్(తన విధేయులతో) ఇలా అంటాడు. ''చూడండీ! ఒక వేళ నేను ఇతన్ని చంపి తిరిగి బ్రతికించినప్పటికీ మీరు నా (నేనే దేవుడన్న) విషయంలో అనుమానిస్తారా?'' అని ప్రశ్నిస్తాడు. వారు కాదని అంటారు. తరువాత ఆ వ్యక్తిని చంపి తిరిగి బ్రతికివస్తాడు. అప్పుడు అతను 'అల్లాహ్ సాక్ష్యం! ఇంతకు ముందుకంటే ఎక్కువగా ఈరోజే నేను నీ గురించి (నీవు దజ్జాల్ అని) స్పష్టంగా తెలుసుకున్నాననీ' అంటాడు. తరువాత దజ్జాల్ అతన్ని

చంపుటకై ప్రయత్నిస్తాడు కాని అతనిని చంపలేకపోతాడు''[16] (బుఖారీ, ముస్లిం).

---

16 ప్రపంచములోని మంత్రాలు, తంత్రాలు చేసేవారిలో అతి ఎక్కువ శక్తి దజ్జాల్ వద్ద ఉంటుంది. అయినను సత్యమైన ముస్లిం అతనిని ఎన్నడూ నమ్మడు. విశ్వసించడు, అతని వలలో చిక్కడు. మనలో ఎంతో మంది బాబాలను, ఫీర్లను, ముర్షిద్‌లను, స్వాములను వారి మంత్రాలను, వారి కరామాత్లను (అద్భుతాలను) చూసి వారు విసిరే అనేక వలల్లో చిక్కుకుంటున్నారు. అల్లాహ్‌పై ధృఢమైన నమ్మకం లేక మంత్రాలను, తంత్రాలను నమ్మి తమ ఇహపరాల సౌఖ్యాలను చేజేతులారా నాశనం చేసుకుంటున్నారు. ఎవరి విశ్వాసమైతే అలాంటి వ్యక్తులపై (బాబాలు, ఫకీర్లు, కరామాత్లపై) ఉండదో, వారిని దజ్జాల్ లేక ఇతరులు పెద్దపెద్ద మహిమలు లేక మంత్రాలు చూపెట్టినా నమ్మరు, విశ్వసించరు. షైతాన్ ఆటంకాలు లేక షైతాన్ వంటి మనుషులు చేసే మంత్రాలు నిజమైన ముస్లిములను అల్లాహ్‌పై ఉన్న విశ్వాసాన్ని రవ్వంత కూడా కదలించ లేవు. కాని ఎవరైతే మంత్రగాళ్ళను (బాబాలను, ఫకీర్లను, వారి మంత్రాలను నమ్మి వారి విధేయులుగా ఉన్నారో) నమ్ముతారో, దజ్జాల్ వచ్చిన తరువాత అలాంటి వారే మూఢ విశ్వాసాలను, మసీహుద్ దజ్జాల్‌ను, అతని మంత్రాలను విశ్వసిస్తారు. అలాంటి అవిశ్వాసులే నరకానికి పోతారు.

عَن ابْنِ عُمَرَ قَالَ قَالَ رَسُولُ اللَّه صَلَّى اللَّه عَلَيْه وَسَلَّمَ يَنْزِلُ الدَّجَّالُ في هَذه السَّبَخَة بمَرِّقَنَاةَ فَيَكُونُ أَكْثَرَ مَنْ يَخْرُجُ إِلَيْه النِّسَاءُ حَتَّى إِنَّ الرَّجُلَ لَيَرْجِعُ إِلَى حَمِيمِه وَإِلَى أُمِّهِ وَابْنَتِهِ وَأُخْتِهِ وَعَمَّتِهِ فَيُوثِقُهَا رِبَاطًا مَخَافَةَ أَنْ تَخْرُجَ إِلَيْهِ

(رواه أحمد، مجمع الزائد محمد بن اسحاق وهو مدلس، ضعيف).

హ॥జ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్‌ﷺ కథనం; ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:''దజ్జాల్ చౌడుభూమి లోయలో దిగివస్తాడు. అధికంగా స్త్రీలే అతని వెంట (విధేయు లుగా) పోతారు. అప్పుడు ఒక మనిషి (తన ఇంటికి) చేరుకొని ఆప్తమిత్రుడిని (భార్యను), తన అమ్మను, తన

## దజ్జాల్ కీడు నుండి అల్లాహ్ శరణు కోరడం

أَنّ عَائِشَةَ زَوْجَ النّبِيّ صلى الله عليه وسلم أَخْبَرَتْهُ، أَنّ النّبِيّ صلى الله عليه وسلم كَانَ يَدْعُو فِي الصّلاَةِ "اللّهُمّ إِنّي أَعُوذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ. وَأَعُوذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَسِيحِ الدّجّالِ. وَأَعُوذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ. اللّهُمّ إِنّي أَعُوذُ بِكَ مِنَ الْمَأْثَمِ وَالْمَغْرَمِ" (رواه البخاري ومسلم).

''ఓ అల్లాహ్ నేను సమాధి శిక్ష నుండి నీ శరణు కోరుతున్నాను. మసీహుద్ దజ్జాల్ కీడు నుండి నీ శరణు కోరుతున్నాను. జీవన మరణాల పరీక్ష నుండి నీ శరణు కోరుతున్నాను. మరియు పాపముల నుండి, అప్పుల బారి నుండి నీ శరణు కోరుతున్నాను'' (బుఖారీ, ముస్లిం).

ఖుర్ఆన్ నుండి కొన్ని సూరాలు పారాయణం చేస్తుంటే అతని కీడునుండి రక్షణ పొందవచ్చును. అవి ఇలా ఉన్నాయి.

- ✓ సూరతుల్ కహఫ్ మొదటి పది ఆయతులను పారాయణం చేయడం వలన దజ్జాల్ కీడు నుండి రక్షించబడతారు (ముస్లిం).
- ✓ అలాగే సూరతుల్ కహఫ్ శుక్రవారము చదవడం వలన అతని కీడు నుండి రక్షణ పొందుతారు. (ముస్లిం)

## ఈసా عليه السلام చేతిలో దజ్జాల్ చావు

قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ: فَيَبْعَثُ اللَّهُ عِيسَى ابْنَ مَرْيَمَ كَأَنَّهُ عُرْوَةُ بْنُ مَسْعُودٍ فَيَطْلُبُهُ فَيُهْلِكُهُ (مسلم).

హ్రజత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అమర్ رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా తెలియజేసారు:....''అల్లాహ్ ఈసా عليه السلامను పంపుతాడు. ఆయన హ్రజత్

---

కూతురిని, తన చెల్లిని, తన అత్తను వాడి (దజ్జాల్) వెంట వెళ్ళిపోతారనే భయంతో (ఇండ్లల్లో) తాళ్ళతో కట్టి ఉంచుతారు.''

(అహ్మద్, ఈ హదీసు బలహీనమైనది)

ఉర్వాబిన్ మస్‌వూద్ﷺ (సహాబీ)లా ఉంటారు. దజ్జాల్ ఎక్కడు న్నాసరే ఈసాعليه السلام పిలిపించి చంపుతారు.'' (ముస్లిం)

ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు:''మర్యమ్ కుమారుడు ఈసాعليه السلامకు[17] బాబులుద్ (సిరియా దేశంలో ఒక ప్రదేశం) వద్ద దజ్జాల్ చిక్కుతాడు. తరువాత ఈసాعليه السلام చేతిలో అతను చంపబడుతాడు''

## 3- మర్యమ్ కుమారుడగు ప్రవక్త ఈసా అలైహిస్సలామ్ (عليه السلام)

యేసు వారిని అరబీ భాషలో ''ఈసా'' عليه السلام అని అంటారు.

---

1) [17] **ముహమ్మద్ ఫహీమ్ అబూ ఉబైయ్య గారు** మహ్‌దీ గురించి. దజ్జాల్ గురించి, ఈసాعليه السلام గురించి, దాబ్బ (జంతువు) గురించి మరియు వాస్తవమైన అనేక ప్రళయ సూచనల గురించి తిరస్కరించడమే కాకుండా వాటిని కట్టుకథలుగా భావించారు.

2) **మౌలానా అబుల్ ఆలా మౌదూది** (رحمة الله عليه) దజ్జాల్ వాస్తవం, లేక అలాంటి విషయాలన్నీ కట్టుకథలే తప్ప ఇస్లాం ధర్మంలో దజ్జాల్ వంటి విషయాలకు ఎలాంటి చోటు లేదని భావించారు.

(జవాబె అలా వజ్‌హిస్ సున్న ఖదీమన్ వ హదీసన్, పేజి నెం,208). ((అర్‌రసాయిల్)) (1/46). (తర్‌జుమానుల్ ఖుర్‌ఆన్, రమజాన్ –షవ్వాల్ 1364హి, సెప్టంబరు –అక్టోబరు 1945).

3) **మౌలానా రషీద్ రిజా గారు (رحمة الله عليه)** దజ్జాల్ గురించి హదీసులలో వచ్చిన మంత్రాల వాస్తవాలను తిరస్కరించారు.

ఇలా కొంత మంది ధర్మ గురువులు నిజమైన హదీసులను తిరస్కరించారు. వాటిలో ప్రళయానికి చెందిన కొన్ని హదీసులను విశ్వసించ లేదు. కనుక ఇది ''అహ్‌లుస్ సున్న వల్ జమాఅత్ '' విశ్వాసానికి విరుద్ధమైనది.

**ఆయన జననం!** అల్లాహ్ ప్రతి విషయాన్ని తన ఇష్టానుసారం సృష్టిస్తాడు, అలా మర్యమ్عَلَيْهَا السَّلَام వద్దకు అల్లాహ్ దైవదూతను పంపాడు, ఏ పురుషుడు తాకకుండానే ఆమెకు ఒక బాలుణ్ణి ప్రసాదిస్తాననే శుభవార్తను తెలియ జేసాడు. ఆ బాలుడిని తండ్రి లేకుండానే అల్లాహ్ పుట్టించాడు. ఇదంతా అల్లాహ్ మహిమ. ప్రవక్త ఈసాعَلَيْهِ السَّلَام ఉదాహరణ ఆదం లాంటిది, అంటే ఆదామునుعَلَيْهِ السَّلَام తల్లి తండ్రి లేకుండానే అల్లాహ్ పుట్టించాడు. ప్రవక్త ఈసాعَلَيْهِ السَّلَامను తండ్రి లేకుండానే పుట్టించాడు, ఎందుకంటే అల్లాహ్ ఎంతో వివేకవంతుడు ఆయనే మహాజ్ఞాని.

**ఇంకా వివరాలకు ఖురాన్‌లో (సూరతుల్ మర్యమ్‌లో 16 నుండి 40 ఆయతుల వరకు) చదవండి ఆయన జన్మము గురించి స్పష్టంగా తెలుస్తుంది.**

عَنْ أَبِي هُرَيْرَةَ رضي الله عنه أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ قَالَ مَا مِنْ مَوْلُودٍ يُولَدُ إِلَّا نَخَسَهُ الشَّيْطَانُ فَيَسْتَهِلُّ صَارِخًا مِنْ نَخْسَةِ الشَّيْطَانِ إِلَّا ابْنَ مَرْيَمَ وَأُمَّهُ (رواه البخاري ومسلم).

హజ్రత్ అబూ హురైరాرَضِيَ اللهُ عَنْهُ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రతి పిల్లవాడినీ పుట్టుక సమయంలో షైతాన్ తాకుతాడు. షైతాన్ తాకని పిల్లలెవరూ ఆదంعَلَيْهِ السَّلَام సంతానంలో లేరు. షైతాన్ తాకడం వల్లనే పిల్లవాడు పుట్టగానే ఏడుస్తాడు. అయితే హజ్రత్ మర్యమ్عَلَيْهَا السَّلَام మరియు ఆమె కుమారుడగు హజ్రత్ మసీహ్ ఈసాعَلَيْهِ السَّلَام విషయంలో మాత్రం అలా జరగలేదు.'' (బుఖారీ, ముస్లిం)

హజ్రత్ అబూ హురైరాرَضِيَ اللهُ عَنْهُ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నేను హజ్రత్ మసీహ్عَلَيْهِ السَّلَام బిన్ మర్యమ్‌కు అందరికంటే అతి సమీపంగా ఉన్నాను. దైవ ప్రవక్తలంతా ఒకే తండ్రి సంతానంలాంటి వారు. నాకు మరియు హజ్రత్ ఈసా عَلَيْهِ السَّلَامకు మధ్య మరే ప్రవక్తా లేడు''

## ఈసా عليه السلام రూపము

ఆయన పొట్టిగా కాకుండా మరీ పొడుగ్గా కాకుండా ఓ మోస్తరు ఎత్తుగల వ్యక్తి. ఆయన రంగు ఎర్రగాను, ఆయన ఛాతి విశాలంగాను, ఆయన శిరోజాలు రింగులుగాను, చెవుల క్రింద వరకు పొడుగ్గాను ఉంటాయి. వాటిని దువ్వు కుంటే భుజాలపైకి నిండుగా కనబడుతాయి. అయన ఇప్పుడే స్నానం చేసినట్లుగా ఉంటారు. ఆయన ఉర్వా ఇబ్ను మస్‌వూద్ అస్సఖ్‌ఫీ رضي الله عنه (ముహమ్మద్ ﷺ అనుచరుడు) లా ఉంటారు.

(బుఖారీ, ముస్లిం).

## ఈసా عليه السلام మరణించలేదు, ఆకాశముపైకి లేపుకోబడ్డారు

ఈసా عليه السلام శిలువపై మరణించారు అనే క్రైస్తవుల వాదన, ఈసాను శిలువపై ఎక్కించి చంపాము అనే యూదుల వాదన, ఇవన్నీ ఊహా గానాలే తప్ప వాస్తవం ఎంత మాత్రం కావు. సత్యం ఏమంటే ప్రవక్త ఈసా عليه السلام శిలువపై నిలబెట్టక ముందే ఆకాశాలపైకి లేపుకోబడ్డారు.

﴿ وَقَوْلِهِمْ إِنَّا قَتَلْنَا ٱلْمَسِيحَ عِيسَى ٱبْنَ مَرْيَمَ رَسُولَ ٱللَّهِ وَمَا قَتَلُوهُ وَمَا صَلَبُوهُ وَلَٰكِن شُبِّهَ لَهُمْ ۚ وَإِنَّ ٱلَّذِينَ ٱخْتَلَفُوا۟ فِيهِ لَفِى شَكٍّ مِّنْهُ ۚ مَا لَهُم بِهِۦ مِنْ عِلْمٍ إِلَّا ٱتِّبَاعَ ٱلظَّنِّ ۚ وَمَا قَتَلُوهُ يَقِينًۢا ﴿١٥٧﴾ بَل رَّفَعَهُ ٱللَّهُ إِلَيْهِ ۚ وَكَانَ ٱللَّهُ عَزِيزًا حَكِيمًا ﴿١٥٨﴾ ﴾ النساء: ١٥٧ - ١٥٨

ఎందుకంటే అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథంలో ఆ సత్యాన్ని ఇలా బట్టబయలు చేసాడు: ''మేము మర్యం కుమారుడైన ఈసా మసీహ్ దైవ ప్రవక్తను చంపాము అని అన్నారు. వాస్తవానికి వారు ఆయనను చంపనూలేదు, శిలువపైకి ఎక్కించనూ లేదు. అయితే ఈ విషయంలో వారు భ్రమకు గురిచెయ్యబడ్డారు. ఈ విషయం గురించి అభిప్రాయభేదం వ్యక్తం చేసినవారు కూడా సందేహానికి లోనయ్యారు. దీనిని గురించి వారికి అసలు

ఏమి తెలియదు. వారు కేవలం ఊహనే అనుసరిస్తున్నారు. వారు అతనిని నిశ్చయంగా చంపలేదు. కాని అల్లాహ్ ఆయనను తన వైపునకు లేపుకున్నాడు. అల్లాహ్ సర్వ శక్తిసంపన్నుడు, అత్యంత వివేకవంతుడు''

(సూరతున్ నిసా: 157,158)

**ఈసా عليه السلام రక్షణ గురించి బైబిల్ గ్రంథం ఇలా తెలుపుతున్నది:**

''యహోవాయే (అల్లాహ్) నీతిమంతులకు రక్షణాధారము. బాధ కలుగు నప్పుడు ఆయనే వారికి ఆశ్రయ దుర్గము. యెహోవా వారికి సహాయుడై వారిని రక్షించును. వారు యెహోవాను శరణుజొచ్చి యున్నారు. గనుక ఆయన (అల్లాహ్) భక్తిహీనుల చేతిలో నుండి వారిని విడిపించి రక్షించును''(కీర్తనలు 37: 39-40).

''యెహోవా యందు భయభక్తులు గలవారి చుట్టు ఆయన దూతలు కావలి యుండి వారిని రక్షించును.'' (కీర్తనలు34:7)

ఖుర్ఆన్ గ్రంథంలో యేసు గురించి అనేక చోట్ల అల్లాహ్ తెలియజేసాడు. ప్రవక్త ముహమ్మద్ ﷺ యేసును గూర్చి అనేక వాస్తవాలను భవిష్యత్ విషయాలను తెలియజేసారు. వాటన్నిటిని కూడా యదార్థమని నమ్మాలి. ఆయన్ని ముస్లిములందరూ మర్యమ్ عليها السلام కుమారుడని, అల్లాహ్ పంపిన ఒక ప్రవక్తయనీ విశ్వసించినంత వరకూ నిజమైన ముసస్లిములు కాజాలరు. అలాగే ఎవరైతే వారిని దేవుని కొడుకనీ విశ్వసిస్తున్నారో, ఆయనను పూజిస్తున్నారో, వారిని అల్లాహ్ క్షమించడు. ప్రళయ దినాన వారికి ఎలాంటి రక్షణా ఉండదు.

## ఈసా عليه السلام తిరిగి భూలోకానికి వస్తారు

﴿ وَإِنَّهُۥ لَعِلْمٌ لِّلسَّاعَةِ فَلَا تَمْتَرُنَّ بِهَا وَٱتَّبِعُونِ ۚ هَٰذَا صِرَٰطٌ مُّسْتَقِيمٌ ﴿٦١﴾ ﴾ الزخرف: ٦١

అల్లాహ్ ఇలా ప్రకటించాడు: ''నిజానికి అతను (మర్యం కుమారుడు ఈసా) ప్రళయానికి (ముందు వస్తారనే) ఒక సూచన. కనుక మీరు దానిని సందేహించకండి, నా మాట నమ్మండి. ఇదే రుజు మార్గం''

(సూరతు జుఖ్రుఫ్: 61).

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''అల్లాహ్ మర్యం కుమారుడు ఈసాعليه السلامను అవతరింపజేస్తాడు. ఆయన తూర్పు డెమాస్కస్ (సిరియాకు చెందిన ఒక పట్టణము డెమాస్కస్) చెందిన ఓ మసీదు తెల్లటి మీనారుపై దిగుతారు. ఆయన కుంకుమ పువ్వు రంగులో గల రెండు వస్త్రాలు ధరించి ఉంటారు. ఆయన ఇద్దరు దైవదూతల రెక్కలను తమ చేతులతో పట్టుకొని దిగుతారు'' (ముస్లిం, తిర్మిజీ) .

عن أبِي هُرَيْرَةَ رَضِي اللَّه عَنْه قَالَ قَالَ رَسُولُ اللَّه صَلَّى اللَّه عَلَيْه وَسَلَّمَ وَالَّذِي نَفْسِي بِيَدِه لَيُوشِكَنَّ أَنْ يَنْزِلَ فِيكُمُ ابْنُ مَرْيَمَ حَكَمًا عَدْلًا فَيَكْسِرَ الصَّلِيبَ وَيَقْتُلَ الْخِنْزِيرَ وَيَضَعَ الْجِزْيَةَ وَيَفِيضَ الْمَالُ حَتَّى لَا يَقْبَلَهُ أَحَدٌ حَتَّى تَكُونَ السَّجْدَةُ الْوَاحِدَةُ خَيْرًا مِنَ الدُّنْيَا وَمَا فِيهَا

(رواه البخاري ومسلم).

హజ్రత్ అబూ హురైరాرضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో అతని సాక్షిగా! అతి దగ్గరలోనే మీ వద్దకు మర్యం కుమారుడు (ఆకాశం నుండి) అవతరిస్తారు, సంపూర్ణమైన న్యాయాన్ని స్థాపిస్తారు, శిలువను విరిచేస్తారు, పందిని చంపుతారు, పన్నులను తొలగిస్తారు, ధనం అధికమైపోతుంది. అప్పుడు దానం చేస్తే ఎవ్వరూ పుచ్చుకోరు. అప్పుడు ఒక (అల్లాహ్‌కు చేసే) సజ్దా విలువ, భూమిలోని సిరిసంపదలకంటే ఎక్కువ విలువ గలదై ఉంటుంది''

(బుఖారీ, ముస్లిం).

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ النَّبِيَّ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ قَالَ الْأَنْبِيَاءُ إِخْوَةٌ لِعَلَّاتٍ أُمَّهَاتُهُمْ شَتَّى وَدِينُهُمْ وَاحِدٌ وَأَنَا أَوْلَى النَّاسِ بِعِيسَى ابْنِ مَرْيَمَ لِأَنَّهُ لَمْ يَكُنْ بَيْنِي وَبَيْنَهُ نَبِيٌّ وَإِنَّهُ نَازِلٌ فَإِذَا رَأَيْتُمُوهُ فَاعْرِفُوهُ .(رواه البخاري و أحمد).

హజ్రత్ అబూ హురైరా ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రవక్తలందరూ (అల్లాతి) అన్నా తమ్ముళ్ళు. వారి తల్లులు వేరువేరు కాని ధర్మము ఒక్కటే. నేను మర్యం కుమారుడైన ఈసా عليه السلام కు అతి దగ్గరివాణ్ణి. ఎందుకంటే అయనకు – నాకు మధ్యన ఏ ప్రవకక్తా లేడు, ఆయన (ఆకాశం నుండి) దిగి వస్తారు. మీరు ఆయనను చూసినట్లయితే తెలుసుకుంటారు.'' (బుఖారీ, అహ్మద్)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జాబిర్ ﷺ కథనం; ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రవక్త ఈసా عليه السلام అవతరిస్తారు. అప్పుడు ప్రజలకు నాయకుడుగా ఉన్న మహ్‌దీ عليه السلام ఈసా عليه السلام ను ''రండి, నమాజు చదవించండి'' అని పిలుస్తారు. తరువాత ఈసా عليه السلام అంటారు: ''కాదు మీరే ఒకరికొకరు నాయకులు, ఇది ఈ ఉమ్మత్‌కు అల్లాహ్ ప్రసాదించిన గొప్ప గౌరవం''

(అల్ మనారుల్ మునీఫ్: 147-148, సిల్‌సిలతుస్ సహీహ: 2236).

## ఈసా عليه السلام ఖురాన్, హదీస్‌లకు అనుగుణంగా పరిపాలన చేస్తారు

ప్రవక్త ముహమ్మద్ ﷺ షరీయత్ ప్రకారము ప్రవక్త ఈసా عليه السلام పరిపాలన చేస్తారు. ఆయన కూడా ముహమ్మద్ ﷺ కు విధేయత చూపుతారు. క్రొత్త ధర్మాన్ని స్థాపించరు. ఎందుకంటే చిట్టచివరి ధర్మం ఇస్లాం ధర్మమే. ఇదే ప్రళయం వరకు ఉంటుంది. ప్రవక్త ఈసా عليه السلام ముహమ్మద్ ﷺ గారి సము

దాయానికి చెందిన ఒక ఖలీఫా (ప్రతినిధి)గా మాత్రమే వస్తారు.ఎందుకంటే ముహమ్మద్ﷺ చిట్టచివరి ప్రవక్త. ఆయన తరువాత ఏ ప్రవక్తా రారు.

أَنَّ أَبَا هُرَيْرَةَ قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ **قَالَ كَيْفَ أَنْتُمْ إِذَا نَزَلَ فِيكُمُ ابْنُ مَرْيَمَ فَأَمَّكُمْ مِنْكُمْ** (رواه البخاري ومسلم)

హజ్రత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "మీ దగ్గరకు మర్యం కుమారుడు (ఈసాؑ) అవతరించినప్పుడు. మీ పరిస్థితి ఎలా ఉంటుంది! ఆయన మీకొరకై ఖలీఫాగా నియుక్తులవుతారు" (బుఖారీ, ముస్లిం).

قَالَ ابْنُ أَبِي ذِئْبٍ: ( **لوَلِيدُ بْنُ مُسْلِمٍ**) تَدْرِي مَا أَمَّكُمْ مِنْكُمْ ؟ قُلْتُ تُخْبِرُنِي قَالَ فَأَمَّكُمْ بِكِتَابِ رَبِّكُمْ تَبَارَكَ وَتَعَالَى وَسُنَّةِ نَبِيِّكُمْ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ

(رواه مسلم، في كتاب الإيمان، الشرح النووي:193/2).

ఇబ్ను అబూ జీబ్[18] (**رحمة الله عليه**) గారు మీ కొరకై ఖలీఫాగా నియుక్తులవుతారు అంటే అర్థం తెలుసా? అని వలీద్ బిన్ ముస్లిం[19] (**رحمة الله عليه**) గారిని ప్రశ్నించారు: అందుకు ఆయన 'నాకు తెలియ జేయండి' అని అన్నారు. తరువాత ఇబ్ను అబూ జీబ్ (**رحمة الله عليه**)

---

[18] ముహమ్మద్ బిన్ అబ్దుర్ రహ్మాన్ బిన్ అల్ ముగైరతు బిన్ అల్ హారిస్ బిన్ అబీజీబ్ అల్ ఖర్షీ అల్ ఆమిరీ, నమ్మకమైన (సిఖా) ఇమామ్, మరణం,(159, హిజరీ) (**رحمة الله عليه**)

[19]వలీద్ బిన్ ముస్లిం అల్ ఖర్షీ, మౌలా బనీ ఉమ్మైయ్యా, సిరియా దేశానికి పేరు పొందిన ధర్మపండితులు, మరణం (195, హిజరీ) (**رحمة الله عليه**)

(అష్రాతుస్ సాఅ పేజి:358).

ఆయనకు ఇలా వివరించారు: ''ఖుర్ఆన్ గ్రంథం ద్వారా మరియు ప్రవక్త ముహమ్మద్ﷺ సున్నతులకు (ఆచారములకు, ఆదేశములకు) అనుగుణంగా పరిపాలన చేయడం'' అని అన్నారు.

(ముస్లిం, కితాబుల్ ఈమాన్, షర్హున్ నవవీ: 2/193).

హ్జ్రత్ జాబిర్ؓ కథనం ప్రకారం;ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ముహమ్మద్ﷺ ప్రాణం ఎవరిచేతిలో ఉందో అతని సాక్షిగా! ఒక వేళ ''మూసాعليه السلام గనక మీ ముందు ప్రత్యక్షమై, అప్పుడు మీరు నన్ను వదిలి ఆయన్ని అనుసరిస్తే మీరు కచ్చితంగా రుజు మార్గం నుండి తప్పిపోయినట్లే, ఒక వేళ మూసాعليه السلام బ్రతికి ఉండి, నా దైవదౌత్యకాలం ఆయనకు ప్రాప్తమయి ఉన్నట్లయితే ఆయన నన్ను ఆనుసరించేవారు. మరోక హదీసులో ''ఆయన కూడా నన్ను అనుసరించడం తప్ప వేరే మార్గం లేక పోయేది'' అని ఉంది. (దారిమీ,అహ్మద్, సహీహుల్ జా మే: 5308)

హ్జ్రత్ ముఆవియాؓ కథనం; ప్రకారం ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నా ఆనుచర సమాజం (ఉమ్మత్)లో ఒక వర్గం ఎల్లప్పుడూ దైవాజ్ఞలను పాటిస్తూ వాటిపై స్థిరంగా ఉంటుంది. ఎవరైనా వారిని అవమాన పరచదలచినా లేదా వ్యతిరేకించదలచినా వారు ఆ వర్గానికి ఎలాంటి హాని కలగించలేరు. ఆ విధంగా చివరికి ప్రళయం వచ్చినా అప్పుడు కూడా ఆ వర్గంవారు దైవాజ్ఞలను పాటిస్తూ వాటిపై స్థిరంగానే ఉంటారు''[20] (బుఖారీ).

---

20 మూసా మరియు ఈసాعليه السلام ప్రవక్తలై ఉన్నాకూడా ముహమ్మద్ﷺ చిట్టచివరి ప్రవక్త అయినందున ఆయనకు అనుగుణంగానే విధేయతను పాటించాలని స్పష్టమైనది. అలాగే దైవాజ్ఞలను (ఖుర్ఆన్, హదీసులను) పాటిస్తూ వాటిపై స్థిరంగా

## ఈసా عليه السلام కాలంలో సర్వత్రా శాంతి సుఖాలు మరియు అనుగ్రహాలు పరిఢవిల్లుతాయి

عَنِ النَّوَّاسِ بْنِ سَمْعَانَ قَالَ ذَكَرَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ ...ثُمَّ يُرْسِلُ اللَّهُ مَطَرًا لَا يَكُنُّ مِنْهُ بَيْتُ مَدَرٍ وَلَا وَبَرٍ فَيَغْسِلُ الْأَرْضَ حَتَّى يَتْرُكَهَا كَالزَّلَفَةِ ثُمَّ يُقَالُ لِلْأَرْضِ أَنْبِتِي ثَمَرَتَكِ وَرُدِّي بَرَكَتَكِ فَيَوْمَئِذٍ تَأْكُلُ الْعِصَابَةُ مِنَ الرُّمَّانَةِ وَيَسْتَظِلُّونَ بِقِحْفِهَا وَيُبَارَكُ فِي الرِّسْلِ حَتَّى أَنَّ اللِّقْحَةَ مِنَ الْإِبِلِ لَتَكْفِي الْفِئَامَ مِنَ النَّاسِ وَاللِّقْحَةَ مِنَ الْبَقَرِ لَتَكْفِي الْقَبِيلَةَ مِنَ النَّاسِ.

(رواه مسلم والترمذي)

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం; పవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ‘‘...తరువాత అల్లాహ్ వర్షాన్ని కురిపిస్తాడు, అది ప్రతి పూరింట్లో(గుడిసెలలో) గట్టిఇంట్లో (మేడలలో సర్వత్రా) వర్షం కురుస్తుంది. భూమంతా నీరుపారి పూర్తిగా తడిసి పోతుంది. తరువాత భూమిని నీలో ఉండే పండ్లు పలాలను పండించమని ఆదేశించటం జరుగుతుంది. నీలో ఉండే నిధులను బయటకి తీయమని చెప్పబడుతుంది. ఆ రోజున ఒక దానిమ్మ పండునీ అనేకమంది

---

ఉండేవారు ప్రళయం వరకూ ఉంటారు. వారిలోనే ప్రవక్త ఈసా عليه السلام వస్తారు. ఆయన కూడా ఖుర్ఆన్ హదీసులకు అనుగుణంగానే ఆచరిస్తారు అనే విషయాలు కూడా పై హదీసుల ద్వారా స్పష్టమవుతాయి.

పెద్ద పెద్ద ప్రవక్తలు వచ్చినా కూడా ప్రవక్త ముహమ్మద్ ﷺ ఆజ్ఞలను పాటించడం అనేది తప్పనప్పుడు, పెద్ద ఇమాములు, మతగురువులు, మరియు వారి సలహాలకు, ఫత్వాలకు విలువ ఏపాటిది? నేను ఫలానా వర్గం వాడిని, నా వర్గం పేరు నీ వర్గం పేరు అని చెప్పుకుంటూ, ప్రవక్త ముహమ్మద్ ﷺకు విధేయత చూపకుండా వర్గాలకే అంకితమై పోతున్నారు. ప్రవక్త ముహమ్మద్ ﷺ విధేయతను లెక్క చెయ్యడం లేదు, ఇది శోచనీయం.

(తినగలిగినంత పెద్దగా ఉంటుంది) తింటారు. ఆ దానిమ్మపండు చిప్ప క్రింద నీడను పొందవచ్చు. (అంత పెద్దగా ఉంటుంది) పాలలో శుభాలను ప్రసాదిస్తాడు. అప్పుడు ఒక ఒంటె పాలు ఒక పెద్ద జన సముదాయానికి సరిపోతుంది. ఒక ఆవుపాలు ఒకతెగ ప్రజలకు సరిపోతుంది.అలాగే ఒకమేక పాలు తమ దగ్గరి బంధువులందరికీ సరిపోతుంది'' (ముస్లిం).

عَنْ أَبِي هُرَيْرَةَ أَنَّ النَّبِيَّ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ : وَيُهْلِكُ اللَّهُ فِي زَمَانِه الْمَسِيحَ الدَّجَّالَ وَتَقَعُ الْأَمَنَةُ عَلَى الْأَرْضِ حَتَّى تَرْتَعَ الْأُسُودُ مَعَ الْإِبِلِ وَالنِّمَارُ مَعَ الْبَقَرِ وَالذِّئَابُ مَعَ الْغَنَمِ وَيَلْعَبَ الصِّبْيَانُ بِالْحَيَّاتِ لَا تَضُرُّهُمْ (رواه أحمد، سلسلة الأحاديث الصحيحة : 2182).

హ|జత్ అబూ హురైరా ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ఈసా عليه السلام (వచ్చిన తరువాత) కాలంలో అల్లాహ్ దజ్జాల్‌ను చంపుతాడు. శాంతి సర్వత్రా వ్యాపిస్తుంది. అప్పుడు సింహాలు ఒంటెలతో కలిసి, పులులు ఆవులతో కలిసి, తోడేళ్లు పొట్టేళ్లతో కలిసి మేస్తాయి. చిన్న పిల్లలు పాములతో ఆడుకుంటారు, అయినా వారికి అవి ఎలాంటి హానికలిగించవు'' (అహ్మద్, సిల్‌సిలతుస్ సహీహ: 2182).

హ|జత్ అబూ హురైరా ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ఈసా عليه السلام వచ్చిన తరువాత..... ఒక ఒంటెను వదిలేస్తే దానిపై ఎవ్వరూ సవారీ చెయ్యరు. కల్లా కపటం ఉండదు. ద్వేషం అసూయ ఉండదు. డబ్బును దానం చేయాలంటే దాన్ని ఎవ్వరు తీసుకోరు''[21]

(ముస్లిం).

---

[21] సిరి సంపదలు అధికమవ్వటం వలన, ఒంటే ఎంతో విలువగల జంతువు ఆయినా దాన్ని లెక్క చెయ్యరు. ఆశలు తగ్గిపోతాయి. ప్రతి వ్యక్తి దగ్గర ధనం పొంగి పొర్లుతుంది. అందుకని ప్రతి వ్యక్తి దానం చేయాలనుకుంటే తీసుకొనుటకై బీదవారు ఉండరు.

## ఈసా عليه السلام యూదులతో మరియు క్రైస్తవులతో యుద్ధం చేస్తారు

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం. ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''మర్యం కుమారుడు మీ వద్దకు (ఆకాశం నుండి) వస్తారు,.ఇస్లాం కొరకై యుద్ధం చేస్తారు. శిలువను విరగ్గొడతారు. పందిని చంపుతారు. పన్నులను రద్దు చేస్తారు. ఆయన కాలంలో ఇస్లాం ధర్మం తప్ప మిగిలిన మతాలను (మిథ్యా వాదాలను) అల్లాహ్ నాశనము చేస్తాడు. ఆయన మసీహుద్ దజ్జాల్‌ను చంపేస్తారు''

(అబూదావూద్, సహీహుల్ జామే: 5389) .

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''యూదులతో యుద్ధం జరిగే వరకు ప్రళయం సంభవించదు. ముస్లిములు వారిని చంపుతారు. చివరకు యూదులు బండ చాటున, చెట్టు చాటున, దాగి ఉంటారు. అప్పుడు చెట్లు, బండలు ''ఓ ముస్లిం! లేక ఓ అబ్దుల్లాహ్! ఇదిగో నా చాటున యూదుడు ఉన్నాడు రా! ఇతనిని చంపు''అని అంటాయి.గర్ఖద్ అనే ముళ్ళ చెట్టు మాత్రం అనదు. అది యూదుల చెట్టు'' (బుఖారీ, ముస్లిం).

## ప్రవక్త ఈసా عليه السلام మరణం

హజ్రత్ అబూ హురైరా رضي الله عنه కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''ఈసా عليه السلام ఈ భూమిమీద నలభై సంవత్సరాలు బ్రతుకుతారు. తరువాత చనిపోతారు. ముస్లిములందరు ఆయన జనాజ నమాజా చదువుతారు'' (అబూదావూద్,అహ్మద్,సహీహుల్ జామే:5389)

قَالَ رَسُولُ اللَّه صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ :....... فَيَبْعَثُ اللَّهُ عِيسَى ابْنَ مَرْيَمَ كَأَنَّــهُ عُــرْوَةُ بْــنُ مَسْعُودٍ فَيَطْلُبُهُ فَيُهْلِكُهُ ثُمَّ يَمْكُثُ النَّاسُ سَبْعَ سِنِينَ (رواه مسلم).

హ[జత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఉమర్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: "అల్లాహ్ ఈసాعليه السلامను పంపిన తరువాత.......ఏడు సంవత్సరాల వరకు ఉంటారు (బ్రతుకుతారు)" [22](ముస్లిం).

## 4- యాజూజ్ మాజూజ్

యాజూజ్ మాజూజ్ అనే ఒక జాతి ప్రజలు కూడా ఆదంعليه السلام సంతానానికి చెందినవారు. మరియు నూహ్عليه السلام కుమారుడు యాఫత్ అబూ తుర్క్ అనే వంశానికి చెందినవారు" (అష్రాతుస్ సాఅ, పేజి:366).

﴿ قَالُواْ يَٰذَا ٱلۡقَرۡنَيۡنِ إِنَّ يَأۡجُوجَ وَمَأۡجُوجَ مُفۡسِدُونَ فِي ٱلۡأَرۡضِ فَهَلۡ نَجۡعَلُ لَكَ خَرۡجًا عَلَىٰٓ أَن تَجۡعَلَ بَيۡنَنَا وَبَيۡنَهُمۡ سَدّٗا ﴿٩٤﴾ قَالَ مَا مَكَّنِّي فِيهِ رَبِّي خَيۡرٞ فَأَعِينُونِي بِقُوَّةٍ أَجۡعَلۡ بَيۡنَكُمۡ وَبَيۡنَهُمۡ رَدۡمًا ﴿٩٥﴾ ءَاتُونِي زُبَرَ ٱلۡحَدِيدِۖ حَتَّىٰٓ إِذَا سَاوَىٰ بَيۡنَ ٱلصَّدَفَيۡنِ قَالَ ٱنفُخُواْۖ حَتَّىٰٓ إِذَا جَعَلَهُۥ نَارٗا قَالَ ءَاتُونِيٓ أُفۡرِغۡ عَلَيۡهِ قِطۡرٗا ﴿٩٦﴾ فَمَا ٱسۡطَٰعُوٓاْ أَن يَظۡهَرُوهُ وَمَا ٱسۡتَطَٰعُواْ لَهُۥ نَقۡبٗا ﴿٩٧﴾ قَالَ هَٰذَا رَحۡمَةٞ مِّن رَّبِّيۖ فَإِذَا جَآءَ وَعۡدُ رَبِّي جَعَلَهُۥ دَكَّآءَۖ وَكَانَ وَعۡدُ رَبِّي حَقّٗا ﴿٩٨﴾ ﴾ الكهف: ٩٤ - ٩٨

వారి గురించి అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథంలో ఇలా తెలియజేసాడు: "వారు (ప్రజలు) ఇలా అన్నారు: "ఓ జుల్ఖర్నైన్! యాజూజ్ మాజూజ్‌లు ఈ భూభాగంలో కల్లోలాన్ని వ్యాపింపజేస్తున్నారు. కనుక నీవు మాకూ– వారికి మధ్య అడ్డంగా ఒక గోడను నిర్మించు." అందుకు మేము నీకు ఏదైన

[22] పైన చెప్పబడిన రెండు ఉల్లేఖ నాల ప్రకారం, ఆయన భూలోకంలో 33 సం వయస్సులో వస్తారు, ఏడు సంవత్సరాలు జీవించి చనిపోతారు, ఆ విధంగా ఆయన భూలోక జీవితంలలో నలభై సంవత్సరాలు పూర్తి అవుతాయి.

(అష్రాతుస్ సాఅ,పేజి364).

సుంకం చెల్లించాలా? అప్పుడు అతను ఇలా అన్నాడు. ''నా ప్రభువు నాకు ఇచ్చిందే చాలు. మీరు మట్టుకు శ్రమద్వారా నాకు సహాయ పడండి, నేను మీకు వారికి మధ్య అడ్డంగా గోడ కడతాను. నాకు ఇనుప రేకులను తెచ్చి ఇవ్వండి'' చివరకు ఆ రెండు పర్వతాల మధ్య ఉన్న ఖాళీ స్థలాన్ని అతను పూడ్చివేసి, (ఆ ఇనుప గోడను) పూర్తిగా నిప్పు మాదిరిగా ఎర్రగా చేసి అతను, ''ఇక కరిగిన రాగిని తీసుకురండి దీనిపై కుమ్మరిస్తాను'' అని అన్నాడు. (ఈ గోడ ఎటువంటి దంటే) యాజూజ్ మాజూజ్‌లు దానిపైకి ఎక్కనూలేరు; దానికి కన్నం వేయను లేరు, అది వారికి ఎంతో కష్టతరం.జుల్ ఖర్‌నైన్ ఇలా అన్నారు: ''ఇది నా ప్రభువు కరుణ. కాని నా ప్రభువు యొక్క వాగ్దాన సమయం ఆసన్నమైనప్పుడు, ఆయన దానిని నేలమట్టం చేస్తాడు. నా ప్రభువు వాగ్దానం నిజమైనది''

(సూరతుల్ కహఫ్: 94-98).

హజ్రత్ జైనబ్ బిన్తె జహష్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఒక రోజు నా ఇంటికి ఆందోళన చెందుతూ వచ్చారు. రాగానే ఆయన తన చూపుడు వ్రేలుని బొటన వ్రేలిని వృత్తాకారంలో కలిపి చూపుతూ. ''లా ఇలాహ ఇల్లల్లాహ్''! సమీపానికి వచ్చిన ఉపద్రవంవల్ల అరబ్బులకు కీడు మూడింది. ఈ రోజు యాజూజ్ మాజూజ్‌ల ఆనకట్టకు ఇంత రంధ్రం పడింది'' అని అన్నారు. నేనీ మాట విని ''దైవప్రవక్తా! మాలో సజ్జనులు ఉన్నప్పటికీ మేము నాశనమవుతామా?'' అని అడిగాను. దానికి ఆయన ''అవుతారు. దుర్మార్గం దుష్కార్యాలు మితిమీరినప్పుడు (సజ్జనులు ఉన్నాసరే జనం నాశనమవు తారు)'' అని సమాధానమిచ్చారు. (బుఖారీ, ముస్లిం).

## యాజూజ్ మాజూజ్‌ల రూపము

యాజూజ్ మాజూజ్‌ల ముఖాలు వెడల్పుగా, చిన్న కండ్లు గలవారుగా, తల వెంట్రుకలు తెల్లవిగా, ఎత్తు ప్రదేశాల నుండి బయల్పడుతారు, వాళ్ళ ముఖాలు చూసేదానికి డాలులాగా ఉంటాయి.

(అహ్మద్, సహీహ్ మజ్మఅజ్ జవాయిద్: 12570).

## యాజూజ్ మాజూజ్‌ల బీభత్సం

హజ్రత్ అబూ హురైరా ﵁ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ‘‘యాజూజ్ మాజూజ్‌లు అడ్డంగా కట్టిన ఆనకట్టకు ప్రతి రోజు రంధ్రం చేస్తుంటారు, రంధ్రం పడేలోపు ‘రేపు పూర్తి చేసుకుందాం’ అనేసి వలేదిస్తారు. తరువాత అల్లాహ్ ఆ గోడని ముందుకంటే ఇంకా గట్టిగా చేస్తాడు. ఇలా వారి గడువు పూర్తి అయ్యేవరకు జరుగుతూనే ఉంటుంది, ఎప్పుడైతే అల్లాహ్ వారిని ప్రజల వైపు పంపాలనుకుంటాడో ఆరోజు వారిలో ఒకడు ‘‘ఇన్‌షా అల్లాహ్’’ రేపు రంధ్రాన్ని పూర్తిగా త్రవ్వుదాం పదండి అని అంటాడు. మరుసటి రోజున వారు వచ్చి చూస్తే వారు త్రవ్విన స్థితిలోనే ఆ రంధ్రం ఉంటుంది. తరువాత ఆ గోడను రంధ్రం పూర్తిగా చేస్తారు. వారు ప్రజల్లోకి వచ్చేస్తారు. నీటిని త్రాగుతారు. వారిని (చూసి భయపడి) ప్రజలు పారిపోతారు. వారు బాణాలను ఆకాశంపైకి (అల్లాహ్‌ను చంపుటకై) వదులుతారు. ఆ బాణాలు నెత్తుటిలో నిండి (వారి భ్రమకు తగ్గట్టుగా అల్లాహ్ అలా చేస్తాడు) వారి వైపు తిరిగి వస్తాయి. తరువాత వారు ఇలా అంటారు: ‘‘భూమిలో ఉండే వారిని మేము ధ్వంసం చేసాము, ఆకాశంలో ఉండే మహా శక్తిమంతుడిని జయించాము.’’

తరువాత అల్లాహ్ వారి మెడలలో (జంతువుల ముక్కులలో, లేక చెవులలో ఉండేటటువంటి) పురుగులను పంపి చంపేస్తాడు. ఎవరి చేతిలో నా ప్రాణముందో అతని సాక్షిగా! భూమిలో ఉన్న జంతువులన్నీ (వారిని తిని) లావుగా అయ్యి ఆనందిస్తాయి. కృతజ్ఞతలు చెప్పుకుంటాయి. వారి మాంసాలను తిని కడుపులు నింపుకుంటాయి''

(తిర్మిజీ, ఇబ్ను మాజ, సహీహ్ అల్ జామే అస్సగీర్: 2272).

إِذْ أَوْحَى اللَّهُ إِلَى عِيسَى إِنِّي قَدْ أَخْرَجْتُ عِبَادًا لِي لَا يَدَانِ لِأَحَدٍ بِقِتَالِهِمْ فَحَرِّزْ عِبَادِي إِلَى الطُّورِ وَيَبْعَثُ اللَّهُ يَأْجُوجَ وَمَأْجُوجَ وَهُمْ مِنْ كُلِّ حَدَبٍ يَنْسِلُونَ فَيَمُرُّ أَوَائِلُهُمْ عَلَى بُحَيْرَةِ طَبَرِيَّةَ فَيَشْرَبُونَ مَا فِيهَا وَيَمُرُّ آخِرُهُمْ فَيَقُولُونَ لَقَدْ كَانَ بِهَذِهِ مَرَّةً مَاءٌ وَيُحْصَرُ نَبِيُّ اللَّهِ عِيسَى وَأَصْحَابُهُ حَتَّى يَكُونَ رَأْسُ الثَّوْرِ لِأَحَدِهِمْ خَيْرًا مِنْ مِائَةِ دِينَارٍ لِأَحَدِكُمُ الْيَوْمَ فَيَرْغَبُ نَبِيُّ اللَّهِ عِيسَى وَأَصْحَابُهُ فَيُرْسِلُ اللَّهُ عَلَيْهِمُ النَّغَفَ فِي رِقَابِهِمْ فَيُصْبِحُونَ فَرْسَى كَمَوْتِ نَفْسٍ وَاحِدَةٍ ثُمَّ يَهْبِطُ نَبِيُّ اللَّهِ عِيسَى وَأَصْحَابُهُ إِلَى الْأَرْضِ فَلَا يَجِدُونَ فِي الْأَرْضِ مَوْضِعَ شِبْرٍ إِلَّا مَلَأَهُ زَهَمُهُمْ وَنَتْنُهُمْ فَيَرْغَبُ نَبِيُّ اللَّهِ عِيسَى وَأَصْحَابُهُ إِلَى اللَّهِ فَيُرْسِلُ اللَّهُ طَيْرًا كَأَعْنَاقِ الْبُخْتِ فَتَحْمِلُهُمْ فَتَطْرَحُهُمْ حَيْثُ شَاءَ اللَّهُ (رواه مسلم)

హ్జ్రత్ నవ్వాస్ బిన్ సమ్ఆన్ﷺ కథనం; పవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''యాజూజ్ మాజూజ్‌ల గురించి ''ప్రవక్త ఈసాعليه السلامను అల్లాహ్ ఇలా తెలియజేస్తాడు: ''నేను నా దాసులను (యాజూజ్, మాజూజ్‌లను) వెలికి తీసేసాను. మీరెవ్వరు వారితో యుద్ధం చేయలేరు. (ఓ ప్రవక్త ఈసాعليه السلام) నా దాసులను (ప్రజలను) **తూర్ కొండపైకి** వెళ్ళిపోవాలనీ ఆదేశించండి.'' తరువాత అల్లాహ్ యాజూజ్ మాజూజ్‌లను పంపుతాడు. వారు ప్రతి ఎత్తైన ప్రదేశం నుండి బయల్పడుతారు. వారందరూ ఒక చిన్న సముద్రం వద్దకు వెళ్లి దానిలో ఉన్న నీరన్నీ త్రాగేస్తారు. వారి చివరిలో వచ్చేవారు (దాన్ని చూసి) ఇలా అంటారు: ''ఈ సముద్రంలో

ఒకప్పుడు నీరు ఉండేది కదా''! తరువాత వారందరూ ప్రవక్త ఈసా عليه السلام ను, ప్రజలను (ఎక్కడికి కదలకుండా) చుట్టుముట్టేస్తారు. అప్పుడు (ప్రజలకు తినుటకై ఏమి లేక) ఒక ఆవు తల కొనాలంటే కూడా వంద దినార్లకుపైగా వెల పలుకుతుంది. తరువాత ఈసా عليه السلام మరియు ప్రజలు అల్లాహ్ వైపు (దుఆలు చేస్తూ) మరలుతారు. అల్లాహ్ వారి (యాజూజ్ మాజూజ్‌ల) మెడలలో (జంతువుల ముక్కులలో లేక చెవులలో ఉండే వంటి) పురుగులను పంపుతాడు. దాని వలన ఒకేప్రాణికి మృత్యువు చెందినట్లు వారందరూ చనిపోయి (జంతువుల్లా) పడిపోతారు. ఆ తరువాత ప్రవక్త ఈసా عليه السلام మరియు ప్రజలు (కొండలపై నుండి) భూమిపైకి దిగి వచ్చేస్తారు. అప్పుడు భూలోకమంతా ఒక జానెడు ఖాళీ స్థలం కూడా మిగలదు. ఆ శవాలతో భూమి నిండిపోయి దుర్వాసన వ్యాపిస్తుంది. తరువాత ఈసా عليه السلام మరియు ప్రజలు అల్లాహ్ వైపు (దుఆలు చేస్తు) మరులుతారు. ఒంటె మెడలా ఉండే (పెద్దపెద్ద) పక్షుల్ని (రాబందులు) అల్లాహ్ పంపుతాడు. అవి వాటిని (శవాలను) ఎత్తుకొని ఆల్లాహ్ తోచిన చోటికి తీసుకుపోయి పారేస్తాయి.'' (ముస్లిం)

## నరకంలో యాజూజ్ మాజూజ్

హ॥జత్ అబూ సయీదుల్ ఖుద్రీ رضي الله عنه కథనం– ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: (ప్రళయ దినాన)

అల్లాహ్: ''ఓ ఆదం'' అని పిలుస్తాడు.

ఆదం عليه السلام: ''నేను హాజరున్నాను ప్రభూ! మేళ్లన్నీ నీ చేతుల్లోనే ఉన్నాయి'' అని అంటారు.

అల్లాహ్: ''నరకానికి పంపవలసిన వారిని వేరు చెయ్యి'' అని అంటాడు.

ఆదం عليه السلام: ‘‘ఎంత మందిని వేరు చెయ్యాలి ప్రభూ!’’ అని అడుగుతారు.
అల్లాహ్: ‘‘ప్రతి వెయ్యి మందిలో తొమ్మిది వందల తొంబై తొమ్మిది మందిని’’ అని అంటాడు.
తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా అన్నారు:
‘‘ఆ సమయమేకదా! చంటివాడు వృద్ధుడైపోయేది, ప్రతి గర్భిణీ గర్భం పడిపోయేది, ప్రజలు మైకంలో లేకపోయినప్పటికీ మైకంలో ఉన్నట్లుగా ఉంటారు. కాని అల్లాహ్ శిక్ష అనేది చాలా కఠినంగా ఉంటుంది.’’
ప్రవక్త ముహమ్మద్ﷺ అనుచరులు ఆ (ఒక్క మనిషి) విషయాన్ని విని దుఃఖంలో పడిపోయారు. ‘‘ఓ ప్రవక్తా! మాలో ఆ ఒక్కరు ఎవరై ఉంటారు?’’ అని అడిగారు.
అప్పుడు ప్రవక్తﷺ: ‘‘(మీరు భయపడకండి) సంతోషించండి. (నరకంలో) మొత్తం వెయ్యి మంది ప్రజలలో తొమ్మిది వందల తొంబై తొమ్మిది మంది యాజూజ్ మాజూజ్ జాతులకు చెందినవారు ఉంటారు.’’ (వారు నరకంలో వెయ్యి మంది ఉంటే ఒక్కడు మాత్రమే మీ నుండి నరకంలో ఉంటాడు). తరువాత ప్రవక్త ముహమ్మద్ﷺ ‘‘ఎవరి ఆధీనంలో నా ప్రాణం ఉందో ఆ శక్తిమంతుని సాక్ష్యం! స్వర్గంలో ఉండే మొత్తం ప్రజలలో మూడింట వంతు మీరే ఉంటారనీ ఆశిస్తున్నాను’’అని తెలిపారు.
హదీసు ఉల్లేఖించినవారు ఇలా అంటున్నారు: ‘‘ఈ మాట వినిన తరువాత మేమంతా అల్లాహ్ ఔన్నత్యాన్ని స్తుతిస్తూ ‘‘అల్లాహు అక్బర్’’ అని (సంతోషంతో) కేకలు పెట్టాము. మరలా ముహమ్మద్ﷺ ‘‘ఎవరి ఆధీనంలో నా ప్రాణం ఉందో ఆ శక్తిమంతుని సాక్ష్యం! స్వర్గంలో ఉండే మొత్తం ప్రజలలో సగభాగం మీరే ఉంటారనీ ఆశిస్తున్నాను’’ అని అన్నారు. నిశ్చయంగా ఇతర

సమాజాలతో (మీ ఔన్నత్యాన్ని) పోల్చితే మీరు నల్లటి ఆవు చర్మములో ఒక తెల్లటి (మెరుస్తున్న) వెంట్రుక ఉన్నట్లు. లేదా గాడిద తొడలో (బాగా కనపడే) ఒక మచ్చ ఉన్నట్లు (ప్రళయ దినాన మీ ఘనత) ఉంటుంది''

(బుఖారీ).

## 5- మూడు కుసూఫాతులు. (మూడుసార్లు అణగద్రొక్కబడతారు)

وَعَنْ أُمِّ سَلَمَةَ رَضِيَ اللهُ عَنْهَا: قَالَتْ سَمِعْتُ رَسُوْلَ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ يَقُوْلُ: سَـيَكُوْنُ بَعْدِيْ خَسْفٌ بِالْمَشْرِقِ، وَخَسْفٌ بِالْمَغْرِبِ، وَخَسْفٌ فِيْ جَزِيْرَةِ الْعَرَبِ. قُلْتُ يَا رَسُـوْلَ اللهِ ! أَيَخْسَفُ بِالْأَرْضِ وَفِيْنَا الصَّالِحُوْنَ؟ قَالَ لَهَا رَسُولُ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ: إِذَا أَكْثَـرَ أَهْلُهَـا الْخَبَثَ. (رواه مسلم، والطبراني)

హజ్రత్ ఉమ్మె సలమా ﵂ కథనం. నేను ముహమ్మద్ ﷺ చెప్పుతుండగా విన్నాను: ''నా(మరణం)తరువాత సూర్యోదయం దిక్కున అణగద్రొక్క బడతారు. పడమటి దిక్కున అణగద్రొక్క బడతారు. మరియు అరబ్ దీవులలో అణగద్రొక్క బడతారు. అప్పుడు నేను ఇలా ప్రశ్నించాను. ''ఓ ప్రవక్తా! దానిలో పుణ్యాత్ములు ఉన్నప్పటికి భూమి అణగద్రొక్క బడతుందా?'' దానికి ప్రవక్త ﷺ ఇలా బదులిచ్చారు: ''ఒక వేళ వారిలో పాపాలు అధికమైతే వారు అణగద్రొక్క బడతారు.'' (ముస్లిం, తబ్రాని)

## 6- దుఖాన్ (పొగ)

﴿ فَٱرْتَقِبْ يَوْمَ تَأْتِى ٱلسَّمَآءُ بِدُخَانٍ مُّبِينٍ ﴿١٠﴾ يَغْشَى ٱلنَّاسَ ۖ هَـٰذَا عَذَابٌ أَلِيمٌ ﴿١١﴾ ﴾
الدخان: ١٠ - ١١

అల్లాహ్ ఇలా ప్రకటించాడు: ''సరే, మీరు స్పష్టమైన పొగను ఆకాశం నుండి తీసుకుని వచ్చే దినం కొరకు నిరీక్షించండి. అది ప్రజలను కమ్ముకుంటుంది. ఇదే, వ్యధాభరితమైన శిక్ష'' (సూరతుదుఖ్ఖాన్:10-11).

హ్రజత్ అబూ హురైరాؓ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఆరు (విషయాలు రాకముందు) పుణ్యకార్యాలు చేయుటకు తొందర పడండి. వాటిలో, **దజ్జాల్, పొగ**'' (కూడా ఉన్నాయి). (ముస్లిం).

# 7- పడమటి నుండి సూర్యుడు ఉదయిస్తాడు

﴿ هَلْ يَنظُرُونَ إِلَّآ أَن تَأْتِيَهُمُ ٱلْمَلَـٰٓئِكَةُ أَوْ يَأْتِىَ رَبُّكَ أَوْ يَأْتِىَ بَعْضُ ءَايَـٰتِ رَبِّكَ ۗ يَوْمَ يَأْتِى بَعْضُ ءَايَـٰتِ رَبِّكَ لَا يَنفَعُ نَفْسًا إِيمَـٰنُهَا لَمْ تَكُنْ ءَامَنَتْ مِن قَبْلُ أَوْ كَسَبَتْ فِىٓ إِيمَـٰنِهَا خَيْرًا ۗ قُلِ ٱنتَظِرُوٓا۟ إِنَّا مُنتَظِرُونَ ﴿١٥٨﴾ ﴾ الأنعام: ١٥٨

అల్లాహ్ ఇలా ప్రకటించాడు: ''నీ ప్రభువు యొక్క ప్రత్యక్షమైన సూచనలు కొన్ని ప్రత్యక్షమయ్యే రోజున పూర్వం విశ్వసించకుండా ఆ రోజున విశ్వసించిన వ్యక్తికీ, లేదా విశ్వసించకుండా ఏ మంచి పని సంపాదించుకోని వ్యక్తికీ తమ విశ్వాసంవల్ల ఏ ప్రయోజనము చేకూరదు. ప్రవక్తా! వారితో ఇలా అను: ''సరే, మంచిది మీరూ నిరీక్షించండి. మేమూ నిరీక్షిస్తున్నాము''

(సూరతుల్ ఆన్ఆమ్:158)

أَبِي هُرَيْرَةَ رَضِي اللَّه عَنْه قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ لَا تَقُومُ السَّاعَةُ حَتَّى تَطْلُعَ الشَّمْسُ مِنْ مَغْرِبِهَا فَإِذَا طَلَعَتْ وَرَآهَا النَّاسُ آمَنُوا أَجْمَعُونَ وَذَلِكَ حِينَ لَا يَنْفَعُ نَفْسًا إِيمَانُهَا ،( لَمْ تَكُنْ آمَنَتْ مِنْ قَبْلُ أَوْ كَسَبَتْ فِي إِيمَانِهَا خَيْراً ) (رواه البخاري،أحمد)

హజ్రత్ అబూ హురైరా(రజి) కథనం; ప్రవక్త ముహమ్మద్(సల్లం) ఇలా ప్రవచించారు: ‘‘పడమటి నుండి సూర్యుడు ఉదయించే వరకూ ప్రళయం నెరవేరదు. ఉదయించిన తరువాత ప్రజలందరూ దాన్ని చూసి విశ్వాసులౌతారు. ఆ సమయాన(పడమటి నుండి సూర్యుడు ఉదయించిన తరువాత) వారి విశ్వాసము వలన వారికి ఎలాంటి ప్రయోజనము కలుగదు. ఎందుకంటే పూర్వం విశ్వసించకుండా, లేదా ఏ మంచిపని చేయకుండానే విశ్వసించి నందున వారికి ప్రయోజనము ఉండదు’’

(బుఖారీ).

హజ్రత్ అబూజర్(రజి) కథనం; పవక్త ముహమ్మద్(సల్లం) ఒక రోజు ‘‘ఈ సూర్యుడు ఎక్కడ పోతున్నాడో మీకు తెలుసా? ఆని ప్రశ్నించారు: దానికి అనుచరులు ‘అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకే బాగా తెలుసు’ అని సమాధానమిచ్చారు. అందుకు ప్రవక్త ముహమ్మద్(సల్లం) ‘‘ఈ సూర్యుడు దాని చివరి గమ్యమైన అల్లాహ్ సింహాసనము క్రిందకు పోతాడు. తరువాత (అల్లాహ్‌కు) సజ్దా (సాష్టాంగము) చేస్తాడు. ఇలాగే (ప్రతిరోజు) జరుగుతూ ఉంటుంది. తరువాత సూర్యుడ్ని నీవు పైకిలేచి ఎక్కనుండి వచ్చావో అక్కడికే తిరిగి వెళ్ళిపొమ్మని ఆదేశించబడుతుంది. ఆలాగే ఆ సూర్యుడు తిరిగి వెళ్ళిపోతాడు. తాను ఉదయించే స్థానం నుండి మళ్ళి ఉదయిస్తాడు.

తరువాత సూర్యుడు దాని చివరి గమ్యమైన అల్లాహ్ సింహాసనము క్రిందకు పోతాడు. (అల్లాహ్‌కు) సజ్దా (సాష్టాంగము) చేస్తాడు. ఇలాగే (ప్రతిరోజు) జరుగుతూ ఉంటుంది. తరువాత సూర్యుడ్ని నీవు పైకిలేచి ఎక్కడ నుండి వచ్చావో అక్కడికే తిరిగి వెళ్ళిపొమ్మని ఆదేశించబడుతుంది. ఆలాగే ఆ

సూర్యుడు తిరిగి వెళ్ళిపోతాడు. తాను ఉదయించే స్థానం నుండి మళ్ళీ ఉదయిస్తాడు.

తరువాత ప్రజలు సూర్యుడు నడిచే విధానాన్ని బట్టి ఎటువంటి విషయాన్నీ తిరస్కరించరు. దాని చివరి నివాసమైన అల్లాహ్ సింహాసనం క్రిందకు పోతాడు. తరువాత సూర్యుడ్ని నీవు పైకిలేచి సూర్యాస్తమయం (పడమటి దిక్కు) నుండి ఉదయించమని ఆదేశించ బడుతుంది. అప్పుడు ఆ సూర్యుడు పడమర నుండి ఉదయిస్తాడు.'' అలా ఎప్పుడు జరుగుతుందో మీకు తెలుసా? అని ప్రవక్త ముహమ్మద్ﷺ ప్రజలను ఉద్దేశించి అడిగి, ఇలా అన్నారు: అప్పుడు ''వారి విశ్వాసము వలన వారికి ఎలాంటి ప్రయోజనము కలుగదు, ఎందుకంటే పూర్వం విశ్వసించకుండా, లేదా ఏ మంచి పని చేయకుండానే విశ్వసించినందున వారికి ప్రయోజనము ఉండదు'' (బుఖారీ,ముస్లిం).

## పడమటి దిక్కు నుండి సూర్యుడు ఉదయించిన తరువాత క్షమాపణలు స్వీకరించబడవు

عَنِ ابْنِ السَّعْدِيِّ أَنَّ النَّبِيَّ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ قَالَ :...... لَاتَنْقَطِعُ الْهِجْرَةُ مَا تُقُبِّلَتِ التَّوْبَــةُ وَلَا تَزَالُ التَّوْبَةُ مَقْبُولَةً حَتَّى تَطْلُعَ الشَّمْسُ مِنَ الْمَغْرِبِ فَإِذَا طَلَعَتْ طُبِعَ عَلَى كُلِّ قَلْبٍ بِمَا فِيــهِ وَكُفِيَ النَّاسُ الْعَمَلَ (رواه أحمد، إرواء الغليل:34/5).

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ సఅదీؓ కథనం; పవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: తౌబా (క్షమాపణలు) స్వీకరించబడే వరకు హిజ్రత్ (వలసపోవడము) నిలవదు. మరియు పడమటి నుండి సూర్యుడు ఉదయించే వరకు క్షమాపణలు స్వీకరించబడుతూనే ఉంటాయి. అలా ఉదయించిన తరువాత ప్రతి వ్యక్తి మనస్సులో (విశ్వాసం లేక అవిశ్వాసం)

ఉన్నదాన్నిబట్టి మనస్సుపై ముద్ర వేయబడును. అప్పుడు ప్రజల ఆచారాలు కూడా నిలిపివేయ బడుతాయి''

(అహ్మద్, సహీహ్ ఇర్వావుల్ గలీల్: 5/34).

హజ్రత్ అబూమూసాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''నిశ్చయంగా అల్లాహ్ తన చేతిని రాత్రివేళ చాచి ఉంచుతాడు, పగలు చేసిన పాపాలకు క్షమాపణలు కోరేవారికై. అలాగే పగటి వేళ తన చేతిని చాచి ఉంచుతాడు, రాత్రి చేసిన పాపాలకు క్షమాపణలు కోరేవారికై. అలా పడమటి దిక్కు నుండి సూర్యుడు ఉదయించే వరకు (మాత్రమే) జరుగుతుంది'' ( ముస్లిం).

## 8- దాబ్బ (జంతువు)

﴿ وَإِذَا وَقَعَ ٱلْقَوْلُ عَلَيْهِمْ أَخْرَجْنَا لَهُمْ دَآبَّةً مِّنَ ٱلْأَرْضِ تُكَلِّمُهُمْ أَنَّ ٱلنَّاسَ كَانُوا۟ بِـَٔايَٰتِنَا لَا يُوقِنُونَ ﴿٨٢﴾ ﴾ النمل: ٨٢

అల్లాహ్ ఇలా ప్రకటించాడు: ''మా మాట నెరవేరే సమయం వారిని సమీపించినప్పుడు మేము వారి కొరకు భూమి నుండి ఒక (వింత జంతువును) బయటికి తీస్తాము. అది వారితో ఇలా మాట్లాడుతుంది. ''ప్రజలు మా వాక్యాలను విశ్వసించలేదు'' (సూరతున్ నమ్ల్: 82).

హజ్రత్ అబూ హురైరాﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: మూడు విషయాలు బయల్పడునప్పుడు, వారి విశ్వాసము వలన వారికి ఎలాంటి ప్రయోజనము కలుగదు, ఎందుకంటే పూర్వం విశ్వసించకుండా, లేదా ఏ మంచిపని చేయ కుండానే విశ్వసించినందున వారికి ప్రయోజనము ఉండదు. పడమటి నుండి సూర్యుడు

ఉదయించినప్పుడు, దజ్జాల్ మరియు దాబ్బతుల్ అర్జ్ (భూమి జంతువు) వచ్చినప్పుడు'' (ముస్లిం).

عَنْ أَبِي أُمَامَةَ يَرْفَعُهُ إِلَى النَّبِيِّ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ قَالَ تَخْرُجُ الدَّابَّةُ فَتَسِمُ النَّاسَ عَلَى خَرَاطِيمِهِمْ ثُمَّ يَغْمُرُونَ فِيكُمْ حَتَّى يَشْتَرِيَ الرَّجُلُ الْبَعِيرَ فَيَقُولُ مِمَّنِ اشْتَرَيْتَهُ فَيَقُولُ اشْتَرَيْتُهُ مِنْ أَحَدِ الْمُخَطَّمِينَ (رواه أحمد، سلسلة الصحيحة: 322).

హజ్రత్ అబీ ఉమామత ﷛ కథనం; పవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''జంతువు వస్తుంది. అది ప్రజల ముక్కులపై ముద్ర వేస్తుంది. తరువాత ప్రజలు అధికమైపోతారు. అప్పుడు (ముక్కులపై ముద్ర పడిన) వారి నుండి ఒంటెలను (ముక్కులపై ముద్ర లేని వారు) కొంటారు. దీన్ని (ఒంటెను) నీవు ఎవరి వద్ద కొన్నావనీ (ఇతరులు) అడిగితే. నేను ముక్కుపై ముద్ర ఉన్న వ్యక్తి నుండి కొన్నాననీ అంటారు''

(అహ్మద్, సిల్‌సిలతుస్ సహీహ:322).

హజ్రత్ అబూ హురైరా ﷛ కథనం; ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: (ప్రళయం సమీపించగా) ఒక జంతువు బయల్పడుతుంది. దాని వద్ద ప్రవక్త మూసా عليه السلام కర్ర మరియు ప్రవక్త సులైమాన్ عليه السلام ఉంగరం ఉంటుంది. ఆ (జంతువు) విశ్వాసులను కర్రతో తాకితే వారి ముఖాలు ప్రకాశిస్తాయి. మరియు అవిశ్వాసులకు ఉంగరంతో ముక్కుపై ముద్ర వేస్తుంది. తరువాత వారు భోజనాలకై విస్తర్ల (దస్‌తర్‌ఖాన్) వద్ద సమీకరించ బడతారు. అప్పుడు ఒకొర్నొకరు చూసుకుని ''అరే! ఇతను (మూమిన్) విశ్వాసి! అరే ఇతను అవిశ్వాసి! (కాఫిర్)'' అని అంటారు. [23] (తిర్మిజి, హదీసు బలహీనమైనది).

---

[23] ఈ హదీసు నిరాధారమైనదని మౌలాన నాసిరుద్దీన్ అల్బానీ (رحمة الله عليه) (జయీఫ్ అల్ జామే అస్సగీర్: 3/26 గ్రంథంలో) తెలియజేసారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అమ్ర్ﷺ కథనం; ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయ సూచనలలో అన్నిటికంటే ముందు బహిర్గతమయ్యేది పడమటి నుండి సూర్యుడు ఉదయించడం. మరియు జంతువు ప్రజల ముందుకు సూర్యోదయం తరువాత బయల్పడుతుంది. ఆ రెండింటిలో (ఆ సూచనలలో నుండి) ఏదైనా ముందుగా బయల్పడవచ్చు. కాని ఒక సూచన వచ్చిందంటే చాలు మరొకటి అతి తొందరగానే వచ్చేస్తుంది.''[24] (ముస్లిం)

## 9 - అగ్ని

عَبْدِ اللَّهِ بْنِ عُمَرَ عَنْ أَبِيهِ قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ سَتَخْرُجُ نَارٌ مِنْ حَضْرَمَوْتَ أَوْ مِنْ نَحْوِ بَحْرِ حَضْرَمَوْتَ قَبْلَ يَوْمِ الْقِيَامَةِ تَحْشُرُ النَّاسَ قَالُوا يَا رَسُولَ اللَّهِ فَمَا تَأْمُرُنَا قَالَ عَلَيْكُمْ بِالشَّامِ (ابن ماجه،أحمد، صحيح الجامع الصغير-3603).

---

ప్రవక్త మూసాعليه السلام కర్ర మరియు ప్రవక్త సులైమాన్عليه السلام ఉంగరం ఆ జంతువు దగ్గర ఉంటుందన్న హదీసులన్నీ నిజమైనవి కావు.

[24] ఆ జంతువు ప్రజలతో ఇలా మాట్లాడుతుంది ''ప్రళయ దినం గురించిన అల్లాహ్ సూక్తులు మీరు నమ్మేవారు కాదుగా! ఇప్పుడు చూడండి, అది అతి వేగంగా ముంచుకొస్తుంది'' అని అంటుంది.

షాహ్ అబ్దుల్ ఖాదిర్ ముహద్దిస్ (رحمة الله عليه) గారి వ్యాఖ్యానం ప్రకారం, ప్రళయానికి ముందు **మక్కాలోని సఫా కొండ పగిలి ఒక వింత జంతువు వెలువడుతుంది.** అది ప్రజలతో మాట్లాడుతూ, ప్రళయం దగ్గరకు వచ్చిందని చెబుతుంది. అది ప్రజలలో నిజమైన విశ్వాసులెవరో, అవిశ్వాసాన్ని దాచిన పగటి వేషధారులెవరో సూచిస్తుంది. (ఖుర్ఆన్ భావామృతం: పేజి 427)

కొన్ని హదీసులలో ఆ జంతువు బయల్పడే అనేక ప్రదేశాలను గురించి చెప్పడం జరిగింది. కాని ఆ హదీసులు నిరాధారమైనవి. నిజమైన హదీసు లేని కారణంగా ఫలానా ప్రదేశం నుండే ఆ జంతువు వెలువడవచ్చని కచ్చితంగా చెప్పలేము.

హ్జ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను ఉమర్ﷺ కథనం; పవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ప్రళయం సంభవించక ముందు హ్జ్రమౌత్ నుండి, లేక హ్జ్రమౌత్ సముద్రం నుండి ఒక అగ్ని బయల్పడుతుంది. అది ప్రజలందరినీ ఒక చోటకు సమీకరిస్తుంది. ఓ ప్రవక్తాﷺ అలా జరిగినప్పుడు మాకై మీ ఆదేశం ఏమిటనీ కొందరు ప్రశ్నించారు? అప్పుడు మీరు షామ్‌ను (సిరియా దేశాన్ని) వదలి పోకండి'' అని ఆదేశించారు.

(ఇబ్ను మాజ,అహ్మద్, సహీహ్ అల్ జామి అస్సగీర్: 3603)

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِي اللَّه عَنْه عَنِ النَّبِيِّ صَلَّى اللَّه عَلَيْهِ وَسَلَّمَ قَالَ يُحْشَرُ النَّاسُ عَلَى ثَلَاثِ طَرَائِقَ رَاغِبِينَ رَاهِبِينَ وَاثْنَانِ عَلَى بَعِيرٍ وَثَلَاثَةٌ عَلَى بَعِيرٍ وَأَرْبَعَةٌ عَلَى بَعِيرٍ وَعَشَرَةٌ عَلَى بَعِيرٍ وَيَحْشُرُ بَقِيَّتَهُمُ النَّارُ تَقِيلُ مَعَهُمْ حَيْثُ قَالُوا وَتَبِيتُ مَعَهُمْ حَيْثُ بَاتُوا وَتُصْبِحُ مَعَهُمْ حَيْثُ أَصْبَحُوا وَتُمْسِي مَعَهُمْ حَيْثُ أَمْسَوْا (رواه البخاري، مسلم).

హ్జ్రత్ అబ హురైరాﷺ కథనం; పవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''మూడు విధాలుగా ప్రజలు సమీకరించ బడుతారు. కొందరు ఉత్సాహంతో, మరి కొందరు భయంతో, ఇద్దరు ఒక ఒంటెపై, ముగ్గురు ఒక ఒంటెపై, నలుగురు ఒక ఒంటెపై, పదిమంది ఒక ఒంటెపై ఉంటారు. మిగిలిన వారిని అగ్ని సమీకరిస్తుంది. వారు ఎక్కడ విశ్రాంతి (మధ్యాహ్నము విశ్రాంతికై కొద్దిసేపు నిద్రపోవడము) తీసుకుంటారో (ఆ అగ్ని కూడా)అక్కడే ఉంటుంది. వారు ఎక్కడ నిద్రపోతారో (ఆ అగ్ని కూడా) వారితోనే ఉంటుంది. వారు ఎక్కడ మేలుకుంటారో (ఆ అగ్ని కూడా) వారితోనే పగలంతా ఉంటుంది. వారు రాత్రి ఎక్కడ గడిపితే (ఆ అగ్ని కూడా) వారితోనే రాత్రంతా ఉంటుంది'' (బుఖారీ, ముస్లిం) .

హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్ను అమ్ర్ﷺ కథనం; నేను ప్రవక్త ముహమ్మద్ﷺ చెప్పుతుండగా విన్నాను: ''హిజ్రత్ తరువాత హిజ్రత్ ఉంటుంది. భూమిలో నివసించే ఉత్తములందరూ ఇబ్రాహీమ్عليه السلام వలసపోయిన చోటుకు (సిరియా ప్రదేశానికి) చేరుకుంటారు, తరువాత భూమంతటా దుష్టులు నివసిస్తారు. ఎవరినైతే అల్లాహ్ ఇష్టపడడో వారందరినీ ఆ భూమి బయట పడేస్తుంది. ఆ అగ్ని వారితో (ప్రజలతో) సహా కోతులను, పందులను కూడా సమీకరిస్తుంది. వారు ఎక్కడ నిద్రపోతారో (ఆ అగ్ని కూడా) వారితోనే ఉంటుంది. వారు ఎక్కడ విశ్రాంతి (మధ్యాహ్నము విశ్రాంతికై కొద్దిగసేపు నిద్రపోవడము) తీసుకుంటారో (ఆ అగ్ని కూడా) అక్కడే ఉంటుంది. వెనుక బడిపోయిన వారిని ఆ అగ్ని తినేస్తుంది (బూడిదచేస్తుంది)''(అహ్మద్,అబూదావూద్,సిల్సిలతుస్సహీహ: 3203)

عَنْ مُعَاوِيَةَ بْنِ قُرَّةَ عَنْ أَبِيْهِ قَالَ: – قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: إِذَا فَسَدَ أَهْلُ الشَّامِ، فَلاَ خَيْرَ فِيْكُمْ، لاَ تَزَالُ طَائِفَةٌ مِّنْ أُمَّتِيْ مَنْصُوْرِيْنَ، لاَ يَضُرُّهُمْ مَنْ خَذَلَهُمْ حَتَّى تَقُوْمَ السَّاعَةُ.(ترمذي، ابن حبان، ابن ماجه وغيرهم، سلسلة الصحيحة: 403).

హజ్రత్ ముఆవియాﷺ కథనం ప్రకారం, పవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''ఎప్పుడైతే సిరియా వాసులకు చెడు మూడుతుందో అప్పుడు మీలో మంచికి తావు ఉండదు. నా సమాజం (ఉమ్మత్)లో ఒక వర్గానికి ఎల్లప్పుడూ విజయం ప్రాప్తమై ఉంటుంది. ఎవరైనా వారిని అవమాన పరచ దలచినా (వ్యతిరేకించదలచినా) వారు (ఆ వర్గానికి) ఎలాంటి హాని కలిగించలేరు. చివరికి ప్రళయం వచ్చేస్తుంది''

(తిర్మిజి, సిల్సిలతుస్ సహీహ్:403).

عَنْ حَكِيْمِ بْنِ مُعَاوِيَةَ الْبَهْزِيِّ عَنْ أَبِيْهِ أَنَّهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ : هَـــا هُنَـــا تُحْشَرُوْنَ، هَا هُنَا تُحْشَرُوْنَ، هَا هُنَا تُحْشَرُوْنَ (ثلاثا) رُكْبَانًا، وَمُشَاةً، وَعَلَى وُجُوْهِكُمْ. فَأَشَارَ بِيَدِهِ إِلَى الشَّامِ فَقَالَ إِلَى هَا هُنَا تُحْشَرُوْنَ. (رواه أحمد، إسناده حسن رجاله ثقات: 20025)

హజ్రత్ హకీమ్ బిన్ ముఆవియా అల్ బహ్‌జి ﷺ తన తండ్రి నుండి సేకరించి చేసిన కథనం ప్రకారం, ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా ప్రవచించారు: ''అదిగో అక్కడే సమీకరించ బడుతారు. అదిగో అక్కడే సమీకరించబడుతారు. అదిగో అక్కడే సమీకరించ బడుతారు. కొందరు వాహనంపై పోతారు, కొందరు కాని నడకన పోతారు, మరి కొందరు ముఖాల ఆధారంగా నడిచిపోయి ప్రోగవుతారు. తరువాత ప్రవక్త ముహమ్మద్ ﷺ తమ చేతితో షామ్ (సిరియా) వైపున సైగ చేసి ఇలా అన్నారు: ''అదిగో అక్కడే సమీకరించబడుతారు''

(అహ్మద్, హదీస్ హసన్:20025).

# అశుద్ధుల ఆధిక్యత గొప్పేమీకాదు

ప్రళయం ఎప్పుడు ఎలా నెరవేర్చాలనేది అల్లాహ్ మాత్రమే నిర్ణయిస్తాడు. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ يَسْـَٔلُونَكَ عَنِ ٱلسَّاعَةِ أَيَّانَ مُرْسَىٰهَا ﴿٤٢﴾ فِيمَ أَنتَ مِن ذِكْرَىٰهَآ ﴿٤٣﴾ إِلَىٰ رَبِّكَ مُنتَهَىٰهَآ ﴿٤٤﴾ إِنَّمَآ أَنتَ مُنذِرُ مَن يَخْشَىٰهَا ﴿٤٥﴾ كَأَنَّهُمْ يَوْمَ يَرَوْنَهَا لَمْ يَلْبَثُوٓا۟ إِلَّا عَشِيَّةً أَوْ ضُحَىٰهَا ﴿٤٦﴾ ﴾ النازعات: ٤٢ - ٤٦

“వారు నిన్ను ప్రళయం ఎప్పుడు నెరవేరుతుందని ప్రశ్నిస్తున్నారు. దాని సమయం ఎప్పుడన్నది (ప్రవక్తా) మీకు సంబంధం లేనిది. ఆ విషయం అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. (ప్రళయం గురించి) భయపడేవారికి కేవలం మీరు హెచ్చరించేవారు మాత్రమే. ఎప్పుడైతే వారు ఆ రోజును చూసుకుం టారో (అప్పుడు) వారు ప్రపంచంలో ఒక రాత్రి ఉన్న ట్లు లేక ఒక ఉదయం ఉన్నట్లు (వారికి) అనిపిస్తుంది.” (సూరతున్ నాజిఆత్: 42-46)

ప్రపంచంలో కల్లోలాలు రోజు రోజుకి ఎక్కువై పోతున్నాయేతప్ప తగ్గే ప్రసక్తేలేదు. ప్రతి రోజు ఎవడో ఒకడు బాబా, ఫకీర్ అని చెప్పుకుంటూ భగవంతులుగా చెలామణీ అవుతున్నారు. దేవుళ్ళని చెప్పుకొని ప్రజలను మోసాలు చేస్తూ తిరుగుతున్నారు. మరి కొంత మంది పుణ్యాత్ములను దేవుళ్ళుగా భావించి ఆరాధిస్తున్నారు. అల్లాహ్ ప్రసాదించిన గ్రంథాలను విడిచి మూడ నమ్మకాలకు బానిసలై సర్వసృష్టికర్తను మరిచిపోతున్నారు. మరోవైపు సమాజ మర్యాదలకు విలువనివ్వటం లేదు. పెద్దల గౌరవాన్ని మట్టిలో కలిపేస్తున్నారు. చిన్నారుల పట్ల జాలి, దయ చచ్చిపోయింది. పుట్టిన బిడ్డలను పుట్టినట్టుగానే చంపేస్తున్నారు. వ్యభిచారానికి హద్దు లేదు.

మంచి గుణాలకు చోటులేదు. నిజమైన ధర్మ పట్టింపులు లేవు. విద్యను మరియు చట్టాలను తమ మనోవాంఛల ప్రకారం మార్చుకుంటున్నారు.

మనం ఇరవై ముప్పై సంవత్సరాల క్రితం ప్రభుత్వ పాఠశాలల్లో చదివేటప్పుడు మూడు కోతుల శిల్పాలు లేక చిత్రాలుండేవి. వాటిలో ఒకటి చెడు కనకు, మరొకటి చెడు అనకు, మూడవది చెడు వినకు అని తెలియజేసేవి. ఇప్పుడు అలాంటి శిల్పాలున్న పాఠశాలలు లేవు. అలాంటి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులూ లేరు. వ్యభిచారం చేయకూడదని ప్రచారం చేయుటకు బదులు 'నిరోధులు' (Condoms) కొనుగోలు చేయండనీ ప్రచారం చేస్తున్నారు. ఇది 'కో ఎడ్యుకేషన్' (Co Education) ప్రతి ఫలం అనుకుంటే దానికి మించి బాల బాలికలకు 'ఎయిడ్స్' (Aids) రోగాన్ని నివారించుటకై 'సెక్స్ ఎడ్యుకేషన్' (Sex Education) పేరుతో చిన్నా పెద్ద, ఆడ మగా అనే తేడా లేకుండా శృంగారం గురించి సిగ్గు మానాలు వదిలి శిక్షణ ఇస్తున్నారు. అంతే కాదు పెద్ద పెద్ద నగరాలలో 'సెక్స్ మ్యూజియం' (Sex Museum) కూడా నిర్మించారు. అక్కడికి బడి పిల్లలను తీసుకుపోయి బూతు బొమ్మలను చూపిస్తున్నారు. వాటికి తోడు అశ్లీలమైన సినిమాలు తక్కువేమి లేవు. వాటన్నిటి వలన పిల్లలు తమ కోరికలను అదుపులో పెట్టుకోలేక పోతున్నారు. దాని కారణంగా 'ఎయిడ్స్' (Aids) రోగం మరింత పెరుగుతున్నదే తప్ప ఆగే ప్రసక్తేలేదు. క్రమశిక్షణ మరియు ఉత్తమ గుణాలు ఎక్కడైతే నేర్చుకోవాలో అక్కడే నైతికపు రుగ్మతలు ప్రబలుతున్నాయి.

మద్యం అతి చెడ్డ పానీయం. ఎన్నో కుటుంబాలను నాశనం చేసే తియ్యటి విషం. కాని అది ప్రభుత్వాలను బడా బాబులను ధనం కూడబెట్టుకొనే ప్రియమైన వ్యాపారం. అప్పు ఇచ్చుకోవడము పుచ్చుకోవడం మానవత్వానికి నిదర్శనం, అదే బీదవారికి ఇస్తే రుణం అవుతుంది. కాని వడ్డీలుకు వడ్డీలు పెంచి బీదవారి రక్తాన్ని పీల్చుతున్నారు. ప్రజలను ఆకట్టుకునే విధంగా వడ్డీల ఆశలు చూపించి అనేక పేర్లతో (Banks) బ్యాంకులు నిర్మించి ప్రజల ధనాన్ని దోచుకొని దివాలా తీసి పారిపోయేవారు తక్కువ ఏమిలేరు. దాని కారణంగా ప్రతి రోజూ ఎన్నో కుటుంబాలు కూలుతున్నాయి. వారిలో అనేక మంది ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. ఈ విధంగా రాను రాను చెడు, మోసం, దగా, అధర్మం, హత్యలు, కుట్రలు, కల్లోలాలు మరింత ఎక్కువగా పెరుగుతూనే ఉంటాయి. కనుక ప్రవక్త ముహమ్మద్ ﷺ ఇలా తెలియజేసారు. لاَ يَأْتِيْ عَلَيْكُمْ زَمَانٌ إِلاَّ اَلَّذِيْ بَعْدَهُ أَشَرُّمِنْهُ حَتَّى تَلْقَوْا رَبَّكُمْ "

''మీ వద్దకు వచ్చే ప్రస్తుత సమయం కంటే దాని తరువాత వచ్చే సమయం మరింత చెడ్డదై ఉంటాది. చివరకు మీకు మృత్యువు ప్రాప్తమవుతుంది''

(బుఖారీ, ముస్లిం).

అల్లాహ్ ఇలా తెలియజేసాడు.: ﴿ قُل لَّا يَسْتَوِى ٱلْخَبِيثُ وَٱلطَّيِّبُ وَلَوْ أَعْجَبَكَ كَثْرَةُ ٱلْخَبِيثِ ۚ فَٱتَّقُوا۟ ٱللَّهَ يَـٰٓأُو۟لِى ٱلْأَلْبَـٰبِ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿١٠٠﴾ ﴾ المائدة: ١٠٠

''ప్రవక్తా! వారితో ఇలా చెప్పండి! పరిశుద్ధులు అపరిశుద్ధులు (ధర్మ విరుద్ధులు) ఎన్నటికి సమానులు కాలేరు. అపరిశుద్ధుల ఆధిక్యత ఎంతగా మీకు ఆకట్టుకున్నా గొప్పవారు కాజాలరు. కనుక బుద్ధిమంతులారా! అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి సాఫల్యం పొందే అవకాశం ఉంది.''

(సూరతుల్ మాయిదః 100)

﴿ إِنَّ ٱلَّذِينَ ٱشْتَرَوُا۟ ٱلْكُفْرَ بِٱلْإِيمَٰنِ لَن يَضُرُّوا۟ ٱللَّهَ شَيْـًٔا وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١٧٧﴾ وَلَا يَحْسَبَنَّ ٱلَّذِينَ كَفَرُوٓا۟ أَنَّمَا نُمْلِى لَهُمْ خَيْرٌ لِّأَنفُسِهِمْ ۚ إِنَّمَا نُمْلِى لَهُمْ لِيَزْدَادُوٓا۟ إِثْمًا ۚ وَلَهُمْ عَذَابٌ مُّهِينٌ ﴿١٧٨﴾ مَّا كَانَ ٱللَّهُ لِيَذَرَ ٱلْمُؤْمِنِينَ عَلَىٰ مَآ أَنتُمْ عَلَيْهِ حَتَّىٰ يَمِيزَ ٱلْخَبِيثَ مِنَ ٱلطَّيِّبِ ۗ وَمَا كَانَ ٱللَّهُ لِيُطْلِعَكُمْ عَلَى ٱلْغَيْبِ وَلَٰكِنَّ ٱللَّهَ يَجْتَبِى مِن رُّسُلِهِۦ مَن يَشَآءُ ۖ فَـَٔامِنُوا۟ بِٱللَّهِ وَرُسُلِهِۦ ۚ وَإِن تُؤْمِنُوا۟ وَتَتَّقُوا۟ فَلَكُمْ أَجْرٌ عَظِيمٌ ﴿١٧٩﴾ ﴾ آل عمران: ١٧٧ - ١٧٩

''విశ్వాసానికి బదులు అవిశ్వాసం కొని తెచ్చుకున్నవారు అల్లాహ్‌కు ఎలాంటి నష్టం కలిగించలేరు. వారికోసం అతి కఠినమ్మైన శిక్ష ఉంది. కనుక మేము అవిశ్వాసుల్ని చూసీ చూడనట్లు వదిలేస్తున్నామనీ, ఇది తమకెంతో మంచిదనీ వారు భావించకూడదు. వారు మరిన్ని పాపాలు కూడబెట్టు కోవడానికి మేమిలా ఆవకాశాన్ని ప్రసాదిస్తున్నాము. ఎందుకంటే వారికి అత్యంత ఘోరమ్మైన శిక్ష ఉంది.  అల్లాహ్ విశ్వాసుల్ని ప్రస్తుతం వారున్న (అవిశ్వాసులు ఉన్న) స్థితిలో ఏ మాత్రం ఉంచడు. ఆయన పవిత్రులను అపవిత్రుల నుండి ఖచ్చితంగా వేరు చేస్తాడు. అయితే అగోచర (ముందు జరగబోయే) విషయాల రహస్యాలను మీకు తెలుపటం అల్లాహ్ విధానం కాదు. కాని  తన ప్రవక్తలలో నుండి తాను కోరిన వారిని (ఆ అగోచర విషయాలు తెలుపుటకై) ఎన్నుకుంటాడు. కనుక మీరందరూ అల్లాహ్‌ను ఆయన ప్రవక్తను విశ్వసించండి. మీరు గనక విశ్వసించి, భయభక్తులను పాటించారంటే మీరు గొప్ప ప్రతిఫలాన్ని పొందుతారు.''

(సూరతు ఆలి ఇమ్రాన్: 177-179)

మన మనసులో రవ్వంత విశ్వాసం ఉన్నా అల్లాహ్‌ను మరియు తీర్పుదినాన్ని చిత్తశుద్ధితో విశ్వసించి మన శక్తికి అనుగుణంగా ఇస్లాం ధర్మాన్ని ఆచరించే ప్రయత్నం చేయాలి. ''మీకు వీలైనంత వరకు (ప్రతి వ్యవహారంలో ధర్మ విధానంగా) అల్లాహ్‌ను భయపడుతూ జీవితం గడపండి'' (సూరతుల్ తగాబున్:16).

ఇస్లామీయ ఆరాధనలను, సంస్కృతిని, సంస్కారాలను, ప్రతి ఒక్కరు అల్లాహ్ భీతితో ఆచరించాలి. జరిగే తప్పులను క్షమించమని అల్లాహ్‌ను వేడుకుంటూ జీవితాన్ని సరిదిద్దుకోవాలి.

కనుక అల్లాహ్ ఇలా ప్రకటించాడు:

﴿ قُلْ يَٰعِبَادِىَ ٱلَّذِينَ أَسْرَفُوا۟ عَلَىٰٓ أَنفُسِهِمْ لَا تَقْنَطُوا۟ مِن رَّحْمَةِ ٱللَّهِ ۚ إِنَّ ٱللَّهَ يَغْفِرُ ٱلذُّنُوبَ جَمِيعًا ۚ إِنَّهُۥ هُوَ ٱلْغَفُورُ ٱلرَّحِيمُ ﴿٥٣﴾ ﴾ الزمر: ٥٣

''ప్రవక్తా వారికి ఇలా చెప్పు: తమ ఆత్మలకు అన్యాయం చేసుకున్న నా దాసులారా! అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా అల్లాహ్ అన్ని పాపాలనూ క్షమిస్తాడు. ఆయన క్షమించేవాడు, కరుణించేడునూ'' (సూరతు జుమర్: 53).

عَنْ ابْنِ سَعَد قَالَ سَمعْتُ أَبِيْ يَقُوْلُ: سَمعْتُ رَسُوْلُ الله صَلى الله عَلَيْه وَسَلم يَقُوْلُ: إِنَّ اْلإِيْمَانَ بَدَأَ غَرِيْبًا وَسَيَعُوْدُ كَمَا بَدَأَ فَطُوْبَى لِلْغُرَبَاءِ يَوْمَئذ إِذَا فَسَدَ الناسُ وَالذيْ نَفْسِ أَبِي اْلقَاسِمِ بِيَـــدِه لَيَأْرِزَنَّ اْلإِسْلاَمُ بَيْنَ هَذَيْنِ الْمَسْجِدَيْنِ كَمَا تَأْرِزُ اْلَحيةُ فِيْ جُحْرِهَا.( مـــسند أحمـــد، مـــسند أبي يعلى756رقم الحديث ج-2/99صفحه)

ప్రవక్త ముహమ్మద్ﷺ ఇలా ప్రవచించారు: ''విశ్వాసం (ధర్మం) అపరిచిత పరిస్థితుల్లో ప్రారంభమయింది. తిరిగి ఆ అపరిచిత పరిస్థితికే పునరావృత మవుతాది. ఆనాటి అపరిచితులకు శుభవార్త! ఒక వేళ ప్రజలందరూ చెడి పోయారంటే ఎవరి చేతిలో అబుల్ ఖాసిమ్ﷺ ప్రాణం ఉందో, అతని సాక్షిగా! ఇస్లాం (ధర్మం) ఈ రెండు మసీదులలోకి తిరిగి వచ్చేస్తుంది. ఎలాగైతే పాము తన కన్నంలోకి తిరిగి వచ్చేస్తుందో''

(అహ్మద్, ముస్నద్ అబీయాలా: 756).

**ఈ రెండు మసీదులలో అంటే:** మక్కా మసీదులో మరియు మస్జిదే నబవీలో (మదీనా తయ్యిబాలో ప్రవక్త ముహమ్మద్ﷺ నిర్మించిన మసీదు).

మక్కా నుండి మదీనా మధ్య హిజాజ్ ప్రాంతంలోనికి ఇస్లాం ధర్మం చేరుకుంటుంది. ఆ తరువాత ప్రపంచంలో ఇస్లాం ధర్మం ఎక్కడ ఉండదు.

ప్రవక్త ముహమ్మద్ﷺ జీవితం గురించి మరియు ఆయన చేసిన అతి చిన్న కార్యం మరియు వాక్యాలు ఆయన చెప్పిన పదాలతో సహా 1400 యేండ్లు గడిచినప్పటికీ ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండా యథాతథంగా నిజమైన హదీసుల రూపంలో నేటికి సురక్షితంగా ఉన్నాయి. ప్రపంచ అద్భుతాలంతటిలోకి ఇదే ఒక మహా అద్భుతం అని కూడా విశ్వసించవచ్చు.

﴿ رَبَّنَا لَا تُزِغْ قُلُوبَنَا بَعْدَ إِذْ هَدَيْتَنَا وَهَبْ لَنَا مِن لَّدُنكَ رَحْمَةً ۚ إِنَّكَ أَنتَ الْوَهَّابُ ﴿٨﴾ رَبَّنَا إِنَّكَ جَامِعُ النَّاسِ لِيَوْمٍ لَّا رَيْبَ فِيهِ ۚ إِنَّ اللَّهَ لَا يُخْلِفُ الْمِيعَادَ ﴿٩﴾ ﴾

آل عمران: ٨ - ٩ ٨

**''ప్రభూ! నీవు మాకు (ఒక సారి) సన్మార్గం చూపిన తరువాత తిరిగి మా హృదయాల్ని వక్ర మార్గం వైపు పోనివ్వకు. నీ సన్నిధి నుండి మాకు కారుణ్యం ప్రసాదించు. నీవే గొప్ప (కారుణ్య) ప్రదాతవు. ప్రభూ! నిశ్చయంగా ఒక రోజు నీవు మానవులం దర్నీ సమావేశ పరచనున్నావు. ఆ రోజు తప్పకుండా వస్తుంది. నిశ్చయంగా అల్లాహ్ తన వాగ్దానాన్ని ఎన్నటికీ మీరడు''**

**(ఆలి ఇమ్రాన్: 8–9)**

*ఓ అల్లాహ్! మనందరికీ సద్బుద్ధిని ప్రసాదించు. నీ కరుణ కటాక్షాలతో మా పాపాలను క్షమించు. ఇహపరాల కీడునుండి రక్షించి వాటి మేళ్ళను ప్రసాదించు! ఆమీన్.*